సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 13 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 23

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం నవమి తె.3.31 వరకు, మక రా.12.22, వర్జ్యం మ.12.22 నుంచి 1.56 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- 595 పాయింట్ల లాభంతో 84,466 వద్ద స్థిరపడ్డ సెన్సెక్స్
- 180 పాయింట్లు పెరిగి 25,875 వద్ద ముగిసిన నిఫ్టీ
- ఐటీ, ఆటో, ఫార్మా రంగాల్లో వెల్లువెత్తిన కొనుగోళ్లు

## 26/11 తరహా కుట్రకు ప్లాన్


6 లో

- ఎర్రకోట పేలుడుకు 200 ఐఈడీల వినియోగం
- దేశ రాజధానిపై పెద్ద కుట్ర భగ్నం
- తవ్వే కొద్దీ వెలుగులోకి సంచలన విషయాలు
- పాక్ ఆధారిత ఉగ్ర ముఠా జైషే మహ్మద్ సంబంధాలు
- ఫోరెన్సిక్ పరీక్షల్లో కొత్త ఆధారాలు లభ్యం

# పేలుళ్ల బాధితులకు ప్రధాని పరామర్శ

- ఢిల్లీ పేలుడు కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం
- ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ఆస్పత్రికి ప్రధాని
- పేలుడు వెనుక జైషే మహమ్మద్ ఉన్నట్టు అనుమానాలు
- ఎఫ్ఎస్ఎల్ పేలుడుకు కారణంగా నిర్ధారణ
- ఎన్‌డిఏ ఆధారంగా మృతుల పోస్టుమార్టం పూర్తి


6 లో

ఢిల్లీ పేలుడు వెనుకున్న కుట్రదారులకు ప్రధాని నరేంద్ర మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కుట్రదారులను వదిలిపెట్టే సమస్యే లేదని, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే 'లోక్నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ (ఎల్ఎన్జేపీ) ఆసుపత్రి'కి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ తరువాత ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సీనియర్ అధికారులు, వైద్యులు బాధితుల పరిస్థితిని, అందిస్తున్న చికిత్స వివరాలను ప్రధానికి వివరించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉండగా ఈ పేలుడు జరిగింది. దీనితో ఆయన ఈ పేలుడుకు కారణమైన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ రోజు నేను చాలా బరువైన హృదయంతో ఇక్కడికి వచ్చాను.

## మావాళ్లు ప్రతిభావంతులు కారు

- అందుకే విదేశీ ఉద్యోగుల అవసరం ఉంది
- హెచ్1బీ వీసా సంస్కరణలపై మాట మార్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



6 లో

# ఢిల్లీకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- నేడు యూఎస్ ఇండియా పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు హాజరు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తర్వాత తొలిసారి హస్తినకు..!
- ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్‌కే ఛాన్స్ అని కాంగ్రెస్ అగ్రనేతలకు వెల్లడించే ఛాన్స్


3 లో

## 16న హైదరాబాద్‌కు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి



పర్యటనకు విస్తృత ఏర్పాట్లుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్ష

16వ తేదీన ఉప రాష్ట్రపతి, 21 తేదీన రాష్ట్రపతి, హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు.

# బకాయిలకు 163 కోట్లు విడుదల


2 లో

- గురుకులాల, మధ్యాహ్న భోజన బకాయిలపై స్పందించిన డిప్యూటీ సీఎం
- ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలిచ్చిన భట్టి విక్రమార్క

ఎస్సీ, మైనారిటీ గురుకులాల డైట్, అద్దె బకాయిలు, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన బకాయిలు మొత్తం సుమారు 163 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో, ఆర్థిక శాఖ అధికారులు, గురుకులాల అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ గురుకులాలు, హాస్టల్లు, ఇతర సంస్థలకు సంబంధించిన డైట్, అద్దె, కాస్మోటిక్స్ బకాయిలకు సంబంధించిన 51.36 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

## డిసెంబర్ 12 నుండి ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు

- పాల్గొననున్న వందకుపైగా దేశాలు
- కౌంట్‌డౌన్ పోస్టర్ ఆవిష్కరించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



2 లో

డిసెంబర్ 12-14, 2025 తేదీలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో అంతర్జాతీయ ఐటీ మహాసభలు జరుగనున్నాయి. 100 కంటే ఎక్కువ దేశాల తెలుగు సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, ఇన్నోవేటర్లు ఇందులో పాల్గొననున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



మీరు గెలిచింది ఎగ్జిట్ పోల్స్‌లోనే అసలు ఫలితాలు రేపు...

## నిఘా వైఫల్యమే పేలుడుకు కారణమా?

- ఢిల్లీలో బ్లాస్ట్ వెనుక ఏం జరిగిందని చర్చోపచర్చలు
- ఉగ్రవాదులకు ఈ దేశం ఇంకా ఓ వేదికగా మారుతున్న తీరు


6 లో

ఒక్క బ్లాస్ట్.. ఒకే ఒక్క బ్లాస్ట్.. అమాయక జనం ప్రాణాలు తీసింది. ఉగ్రదాడులకు ఈ దేశం ఇంకా ఓ వేదికేనని చూపింది. మన నిఘా వ్యవస్థలు, భద్రతా దళాల వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఢిల్లీ పేలుడు.. ఇప్పుడో ఎగ్జాంపుల్ కాదు. మున్ముందు మనం పసిగట్టేలోపే జరగబోయే ఘోరాలకు ఓ హెచ్చరిక.

# రవాణా శాఖలో నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్

- ఉండేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ కఠినతరం
- జిల్లా స్థాయిలో 33 బృందాలు , రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా వాహన నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినచర్యలు
- రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- రవాణా శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాల పై కఠినచర్యలు తీసుకొనేందుకు రవాణా శాఖ లో నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను రూపొందించింది. ఎన్ఫోర్స్మెంట్ కఠినతరం చేయడానికి సచివాలయంలో రవాణా శాఖ ముఖ్య అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 బృందాలు ,రాష్ట్ర స్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.


2 లో

## నిర్మలా సీతారామన్ సంతకం ఫోర్జరీ


6 లో

- రూ.99 లక్షలు బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు
- సైబర్ దోపిడీ వెనక విదేశీ లింకులున్నట్టు అనుమానాలు

డిజిటల్ అరెస్ట్ ఈ మధ్య సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పంథా. కేసుల్లో ఇరుక్కున్నారంటూ నమ్మించి వారిని భయపెట్టి, ఒత్తిడికి గురిచేస్తారు. దాన్ని ఆసరాగా తీసుకొని ఆ తర్వాత డబ్బులు దండుకుంటారు.



# బకాయిలకు 163 కోట్లు విడుదల

● గురుకులాల, మధ్యాహ్న భోజన బకాయిలపై స్పందించిన డిప్యూటీ సీఎం ● ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలిచ్చిన భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎస్సీ, మైనారిటీ గురుకులాల డైట్, అద్దె బకాయిలు, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన బకాయిలు మొత్తం సుమారు 163 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో, ఆర్థిక శాఖ అధికారులు, గురుకులాల అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ గురుకులాలు, హాస్టల్లు, ఇతర సంస్థలకు సంబంధించిన డైట్, అద్దె, కాస్మోటిక్స్ బకాయిలకు సంబంధించిన 51.36 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. వీటితోపాటు రాష్ట్రంలోని అన్ని మైనారిటీ గురుకులాలు మైనార్టీ విద్యాసంస్థలకు సంబంధించిన డైట్, అద్దె బకాయిలు 47.61 కోట్లు విడుదల చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న 63.92 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో , వైవిధ్యంతో కూడిన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గురుకులాలు, వసతి గృహ విద్యార్థుల డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ ఛార్జీలు 200 పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. నిర్వాహకులు నాణ్యతలో ఎక్కడ రాజీ పడవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పూర్తిస్థాయిలో పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించేందుకు అధికారులు నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం సందర్శించాలని సూచించారు. అధికారుల సందర్శనకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు నిర్వాహకులు నివేదించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ఇంటర్వ్యూకు 43 మంది ఎంపిక అభినందనీయం

సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ద్వారా లబ్ధి పొందిన 43 మంది మెయిన్స్ కు ఎంపిక కావడం అభినందనీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది ఈ పథకాన్ని ప్రారంభించగా ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 342 మంది తెలంగాణ యువత 3.62 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సింగరేణి సంస్థ ద్వారా పొందారని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేయడంలో భాగంగా సివిల్స్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించి ప్రతి దశలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోంది అన్నారు. ఈ పథకం కింద ఈ సంవత్సరం మెయిన్స్ కు ఎంపికైన 202 మంది సివిల్స్ విద్యార్థులకు ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సహాన్ని అందించాం అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని అందులో 43 మంది విద్యార్థులు సివిల్స్ లక్ష్యానికి చేరువ కావడం అభినందనీయం అన్నారు. ఆ 43 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కావడం ఆనందాన్ని కలిగిస్తోంది, ఇంటర్వ్యూ కు ఎంపికైన 43 మంది విద్యార్థులకు మరో లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తాము. ఆర్థిక సహాయంతో పాటు ఢిల్లీలో వారికి వసతి సౌకర్యాలు కల్పిస్తాం అన్నారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని సివిల్స్ మెయిన్స్ ఫలితాల సందర్భంగా మరోమారు నిరూపితమైంది అన్నారు. ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికైన విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నాం. ఇంటర్వ్యూలలోనూ సత్తా చాటి తెలంగాణ ప్రతిష్టను దేశవ్యాప్తం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గొప్ప సంకల్పంతో 20 24 లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయాసం పథకాన్ని ప్రారంభించగా మొదటి సంవత్సరం 140 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారు, 20 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కాగా అందులో ఏడుగురు సివిల్ సర్వీసెస్ సాధించి వివిధ హోదాల్లో స్థిరపడడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఆర్థిక సహకారం అందించిన సింగరేణి, గర్వకారణం గా భావిస్తున్నాయి అన్నారు. రెండవ సంవత్సరంలో భాగంగా మెయిన్స్ కు ఎంపికైన 202 మందికి ఆర్థిక సహకారం అందించగా అందులో 43 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని వివరించారు. ఇప్పటివరకు ఈ పథకం కింద 3.62 కోట్ల రూపాయల ఆర్థిక సాయం తెలంగాణ యువతకు అందించామని తెలిపారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

**సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల పురోగతి పరిశీలన**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగు జిల్లా సమ్మక్క-సారలమ్మ తాడ్వాయి మండలంలోని మేడారం లో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అట్లూరి లక్ష్మణ్ పర్యటించారు. సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రులు పరిశీలించారు. తదనంతరం మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ “సమ్మక్క, సారలమ్మ, పగిడిద రాజు, గోవిందరాజులు అంటే మా సీఎం, మంత్రులకు ఉన్నది బంధం, బాధ్యత, భక్తి, భావోద్వేగం. అందుకే చిత్తశుద్ధితో, నిష్టతో మేడారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మహా మేడారం జాతరకు ముందు అన్ని పనులు పూర్తి చేస్తాం,” అని తెలిపారు.

“సమ్మక్క సారలమ్మల విశ్వాసం ఆదివాసుల అస్తిత్వానికి ప్రతీక. భక్తుల కోరికలు కొంగుబంగారంలా తీర్చే తల్లుల ఘనతను ప్రపంచానికి తెలియజేస్తున్నాం. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి,” అన్నారు. “90 రోజుల లక్ష్యంతో మిషన్ మోడ్‌లో పనులు సాగిస్తున్నాం. ప్రతిపక్షాలు, కొన్ని రాజకీయ పత్రికలు దేవుళ్ల మీద రాజకీయాలు చేయడం, తప్పుడు వార్తలు రాయడం సరికాదు. గత ప్రభుత్వాలు చెక్‌డ్యాములు కట్టి వాటిని కూల్చడానికి కోట్లు ఖర్చు చేశాయి. కానీ మా ప్రభుత్వం ప్రతీ రూపాయి శాశ్వతంగా నిలిచేలా వినియోగిస్తోంది,” అని తెలిపారు.



“మా అస్తిత్వం, ఆత్మగౌరవం, భక్తుల విశ్వాసం కాపాడేందుకు పది తరాలపాటు గుర్తుండిపోయేలా మేడారం అభివృద్ధి జరుగుతోంది. మరొక వారం రోజుల్లో పనుల పురోగతి అందరికీ కనిపిస్తుంది. దేవుళ్ల మీద తప్పుడు ప్రచారాలు వద్దు, రాజకీయాలు వద్దు. సమ్మక్క సారలమ్మల పవిత్రతను, భక్తుల నమ్మకాన్ని ఎత్తిపట్టే విధంగానే పనులు కొనసాగుతున్నాయి,” అని తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జాతర సమయానికి ముందే అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు సమాచారం.

# మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ పునరుద్ధరణకు చర్యలు

**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు లోని అంతర్భాగాలు అయిన మెడిగడ్డ,సుందిళ్ళ,అన్నారం బ్యారేజ్ ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర జలవనరుల సంఘంతో సమన్వయం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో పునరుద్ధరించేందుకు సన్నాహాలు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజాధనంతో నిర్మించిన ఈ బ్యారేజ్ లను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం శాస్త్రీయ పద్దతిలో పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఇదే విషయమై రాష్ట్ర నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,సలహాదారు ఆదిత్యా నాథ్ దాస్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మెడిగడ్డ కూలిపోవడానికి ,సుందిళ్ళ,అన్నారం బ్యారేజ్ లలో లీకేజ్ లకు తప్పుడు నిర్ణయాలు,సాంకేతిక లోపాలే ప్రధాన కారణమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ,న్యాయ కమిషన్ లు స్పష్టంగా పేర్కొన్నాయని ఆయన తెలిపారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ పై కుడా ఆరోపణలు వచ్చిన నేపద్యంలో అర్హత కలిగిన స్వతంత్ర సాంకేతిక సంస్థలను నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర జలవనరుల సంఘం సూచనలను పరిగణనలోకి తీసుకుని కొత్త డిజైన్లను రూపొందించాలని నిపుణులను అదేశించామన్నారు.

ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఐ ఐ టి అనుబంధ కంపెనీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పూణే లోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ద్వారా జియో ఫిజికల్ ,హైడ్రాలిక్ టెస్ట్ లు నిర్వహించి నష్టం విలువ అంచనా వేసి పనుల పునరుద్ధరణకు అంకురార్పణ చుట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా కురిసిన భారీ వర్షాలతో నీరు చేరుకుందని,15 నుండి 20 రోజులలో నీరు తగ్గిన వెంటనే పరీక్షలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అందులో భాగంగా మొదట ఐదు సంస్థలను ఎంపిక చేసి అందులో మూడింటిని ఫైనల్ చేస్తామని ఆయన తెలిపారు. డ్యామ్ సేఫ్టీ రంగంలో అనుభవం కలిగి ఉండడంతో పాటు సాంకేతిక సంస్థలతో అనుభందం కలిగి ఉన్న సంస్థలనే ఫైనల్ చేస్తామన్నారు. పునరుద్ధరణ వ్యయం మొత్తం ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఆయా సంస్థలే భరించాల్సి ఉంటుందని ఆయాన స్పష్టం చేశారు. గడిచిన అనుభవాల దృష్ట్యా ప్రజా ఆస్తుల పరిరక్షణ నిమిత్తం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పునరుద్ధరణ పనులు చేపట్ట బోతున్నట్లు ఆయన తెలిపారు.




డిజైన్ లోపాలు, పనుల నిర్లక్ష్యం ,ఆర్థికంగా జరిగిన అవకతవకలను జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలో స్పష్టం చేసిందని ఆయన గుర్తుచేశారు.

ఇదే విషయంలో విచారణ నిర్వహించిన విజిలెన్స్ శాఖా సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసిందన్నారు.

అదే విదంగా ఇదే సమీక్ష సమావేశంలో సమ్మక్క-సారక్క, సీతమ్మ సాగర్,సీతారామ సాగర్,చనకా-కోరాట,దేవాదుల,చిన్న కాళేశ్వరం, ఎస్.ఎల్.బి.సి హెలిబోర్న్ సర్వే,డిండి లతో పాటు జూరాల వద్ద నిర్మించ తల పెట్టిన ప్రత్యమ్యాయ బ్రిడ్జి సింగూర్ కాలువ లైనింగ్ పనులను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు.



# రవాణా శాఖలో నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్

● ఉండేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ కఠినతరం ● జిల్లా స్థాయిలో 33 బృందాలు, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ ఏర్పాటు ● రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా వాహన నిబంధలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినచర్యలు ● రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి ● మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేందుకు సానుకూలత ● రవాణా శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాల పై కఠినచర్యలు తీసుకొనేందుకు రవాణా శాఖ లో నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను రూపొందించింది. ఎన్ఫోర్స్మెంట్ కఠినతరం చేయడానికి సచివాలయంలో రవాణా శాఖ ముఖ్య అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 బృందాలు ,రాష్ట్ర స్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రతి రోజు విధిగా ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా ఆ రోజు చేయాల్సిన ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతాలపై ఆయా బృందాలకు ఉదయం ఆరు గంటలకు రవాణా శాఖ ఉన్నతాధికారుల నుండి సమాచారం తెలపనున్నారు. ముఖ్యంగా ఓవర్ లోడింగ్ లారీలు , బస్సులు మినరల్ ట్రాన్స్పోర్ట్ లో సాండ్ ,ఫ్లైయాష్ , స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ ,వాహనాల ఫిట్నెస్ , పొల్యూషన్ , చలానాలు పై ఈ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తనిఖీలు చేయనున్నాయి. వాటికి అదనపు పెనాల్టీ తో పాటు వాహనాల సీజ్ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఒక్కో బృందంలో డిటిసి ఎంవీఐ , ఏఎంవీఐ ఇతర సిబ్బంది ఉండనున్నారు. గత నెలల్లో రద్దు చెస్ పోస్ట్ లో పని చేసిన సిబ్బందిని కూడా ఎన్ఫోర్స్మెంట్ లో చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు , వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ లపై వేధింపులకు గురి చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ మార్గదర్శకాల్లో ప్రధానంగా జెటిసి (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి జిల్లాల నుండి ఎంవీ ఐ /ఏయేంవి ఐ నెలవారీ రొటేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీ చేయడానికి ఈ స్క్వాడ్‌ను ఉపయోగిస్తారు.జెటిసి-హైదరాబాద్ మరియు డిటిసిలు ప్రభుత్వ సెలవు దినాలతో సహా అన్ని సమయాల్లో కనీసం ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రోడ్డుపై ఉండే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించేలా చూసుకోవాలి.హైదరాబాద్‌లోని జెటిసి ,రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ , సంగారెడ్డి %ఋజ%లు ప్రతి వారం కనీసం రెండుసార్లు అంతర్-రాష్ట్ర కాంట్రాక్ట్ క్యారేజ్ (%జజ%) బస్సులపై తనిఖీలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలి.ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ముఖ్యంగా భారీ వస్తువుల వాహనాలు, బస్సులు ఎల్లప్పుడూ సీజ్ చేయబడతాయి.ఓవర్ స్పీడ్ వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి..ఓవర్‌లోడ్ గూడ్స్ వాహనాలను ఎల్లప్పుడూ సీజ్ చేయాలి.ముఖ్యంగా సిసి బస్సులు, బహుళ ఈ-చలాన్లు/విసిఆర్‌లు ఉన్న భారీ వస్తువుల వాహనాలను స్వాధీనం చేసుకుంటారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా తిరిగే వాహనాలు, ముఖ్యంగా భారీ, మధ్య తరహా వస్తువుల వాహనాలు ప్రయాణీకుల వాహనాలు మరియు విద్యా సంస్థ బస్సులు సీజ్ చేయబడతాయి. వస్తువుల వాహనాలలో ఓవర్‌లోడింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోవాలి .అదనపు లోడ్‌ను ఆఫ్‌లోడ్ చేయకుండా అనుమతించకూడదు.

సంబంధిత అధికారులు ప్రారంభ పాయింట్ల వద్దనే ఓవర్‌లోడింగ్ ముప్పును అరికట్టడానికి అమలు ప్రణాళిక వేయాలి. మైనింగ్ విభాగానికి ఓవర్‌లోడ్ వాహనాల వివరాలను కూడా తెలియజేస్తుంది. టిప్పర్ లు ,ఓపెన్ ట్రాలీ వాహనాలు వస్తువులు వాహనాలు దుమ్ము దులిపకుండా టార్పాలిన్‌తో సరిగ్గా కప్పబడనీ వాహనాలపై చర్యలు సీసీ బస్సులలో సీట్ల మార్పు, అత్యవసర నిష్క్రమణను నిరోధించడం వంటి అనధికార మార్పులు చేస్తే చర్యలు తీసుకోవాలి.ఫిట్‌నెస్ గడువు ముగిసిన జాబితాను సేకరించి, రోడ్లపై తిరుగుతున్నట్లు కనిపిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలి.

గత వారం చేవెళ్ల బస్సు ప్రమాదం అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల పై తీసుకున్న చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. వారం రోజుల వ్యవధిలో 2576 వాహనాల పై కేసులు నమోదు చేశారు. ఇందులో ఓవర్ లోడ్ తో వెళ్తున్న 352 లారీలు , 43 బస్సుల పై కేసులు నమోదు చేశారు.. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ లు వేగవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ సిబ్బందికి ప్రతి 30 మందికి ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇవ్వాలి. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేలా కార్యాచరణ తీసుకోవాలి. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలనీ ఆదేశించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇన్నోవేటివ్ కార్యక్రమాలు రూపొందించాలని పేర్కొన్నారు. చిల్డ్రన్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్డు ప్రమాద బాధితులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి , జెటిసి లు రమేష్ , చంద్రశేఖర్ , శివలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కార్యాలయాలలో మంత్రి తుమ్మల ఆకస్మిక తనిఖీ

**సమయపాలన పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, సహకారాలు, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం తన పరిధిలోని శాఖల ప్రధాన కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ఏసీఏ , సీడ్ సర్టిఫికేషన్ కార్పొరేషన్, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రధాన కార్యాలయాలను సందర్శించారు. తనిఖీల సందర్భంగా సమయానికి హాజరుకాని కొంతమంది అధికారులపై మంత్రి గారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పొరుగుసేవల సిబ్బంది సమయపాలన పాటిస్తుండగా, రెగ్యులర్ ఉద్యోగులలో ముఖ్యంగా జనరల్ మేనేజర్, మేనేజర్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మంత్రి గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలనను కఠినంగా అమలు చేయాలని, విధులపట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని మంత్రి గారు హెచ్చరించారు. సమయానికి విధులకు హాజరుకాని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల కమిషనర్లు, ఎండీలకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు . ఉన్నతస్థాయి అధికారులు నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రజాసేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ఆస్పత్రి టాప్

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు ధ్రువపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని , ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్మ్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని,ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని,అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి



చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాలను దత్తత తీసుకోండి

**సీఎస్ఆర్ సమ్మిట్‌లో కార్పొరేట్ సంస్థలకు మంత్రి జూపల్లి పిలుపు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యాటకం కేవలం ఆదాయ వనరు మాత్రమే కాదని.. వారసత్వం, ప్రాచీన సంస్కృతిని మన ముందు ఆవిష్కరిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శిల్పకళావేదికలో సోమవారం నిర్వహించిన దక్షిణ భారత అతి పెద్ద సీఎస్ఆర్ సమ్మిట్ రెండో ఎడిషన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఎంపవరింగ్ ఛేయింజ్, బిల్లింగ్ టుమారో అనే అంశం ఈ సమ్మిట్‌కు సరైన ఆత్మగా నిలిచిందని పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు మన రాష్ట్రానికి వస్తున్నారు. మన సంప్రదాయాలు, పండుగలు, హస్తకళలు, వంటకాలు ప్రపంచవ్యాప్తంగా పేరుపొందాయి. పర్యాటకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది. స్థానిక కళాకారులు, నేయకారులు, చిన్న వ్యాపారులు ఉపాధి పొందుతున్నారు అని చెప్పారు. కార్పొరేట్ విజయాన్ని సామాజిక ప్రగతితో కలిపే వారధి సీఎస్ఆర్. వారసత్వ కట్టడాల సంరక్షణ, యువత నైపుణ్యాభివృద్ధి, సంప్రదాయ కళల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఇది కీలకంగా నిలుస్తుంది అని వివరించారు. అన్ని సంస్థలు ఒక్కో పర్యాటక ప్రదేశాన్ని దత్తత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇది కేవలం ఆర్థిక సహకారం కాదు. బాధ్యతతో కూడిన భాగస్వామ్యం. ప్రభుత్వం కూడా దత్తత తీసుకున్న సంస్థలకు తగిన గుర్తింపు ఇస్తుంది అని చెప్పారు.

ఈ సమ్మిట్‌లో 300కు పైగా కార్పొరేట్ సంస్థలు, 100 ఎన్‌జీఓలు పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీ వినిల్ రెడ్డి నాయకత్వాన్ని ఆయన అభినందించారు. అలాగే ‘బచ్పన్ బచావో’ సంస్థను కమ్యూనిటీ పార్ట్‌నర్‌గా ఎంపిక చేసినందుకు ప్రశంసించారు.




# డిసెంబర్ 12 నుండి ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు

● పాల్గొననున్న వందకు పైగా దేశాలు ● కౌంట్‌డౌన్ పోస్టర్ ఆవిష్కరించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిసెంబర్ 12-14, 2025 తేదీలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో అంతర్జాతీయ ఐటీ మహాసభలు జరుగనున్నాయి. 100 కంటే ఎక్కువ దేశాల తెలుగు సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, ఇన్నోవేటర్లు ఇందులో పాల్గొననున్నారు. ఈ క్రమంలో ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు 2025 కౌంట్‌డౌన్ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంఈఐఎల్ డైరెక్టర్ సేవా కార్యక్రమాల ప్రముఖురాలు సుధా రెడ్డి, ప్రపంచ తెలుగు ఐటీ సదస్సు (డబ్ల్యూటిఐటిసి ) ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా కలిసి బుధవారం నాడు హైదరాబాద్‌లోని టి-హబ్ లో కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ “తెలంగాణ ఆవిష్కరణలలో భారతదేశానికి దారి దీపంలా నిలిచింది. మన తెలుగు టెక్నాలజీ నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఆధునిక మార్పులకు దారితీస్తున్నారు. డబ్ల్యూటిఐటిసి 2025 దుబాయ్ కాన్ఫరెన్స్ మన గ్లోబల్ ప్రతిభ, ఇన్నోవేషన్ మరియు కలబోరేషన్‌కు వేదికగా నిలుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ తెలుగు ఐటీ మిషన్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తుంది,” అని తెలిపారు. డబ్ల్యూటిఐటిసి ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ “టి-హబ్‌లో ఈ కౌంట్‌డౌన్ ప్రారంభంతో, చారిత్రాత్మక గ్లోబల్ ఈవెంట్ కోసం మా పనులు తుది దశకు చేరాయి. డబ్ల్యూటిఐటిసి 2025లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు టెక్నాలజీ నిపుణులు, ఇన్నోవేటర్లు, ఇన్వెస్టర్లు ఒక్క జెండా కింద ఏకం అవుతారు. ఇది గ్లోబల్ టెక్ కథనాన్ని కొత్త దిశలో మలుస్తుంది,” అని అన్నారు. దుబాయ్ ఎడిషన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బ్లాక్‌చెయిన్, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడతాయి. అలాగే డబ్ల్యూటిఐటిసి గ్లోబల్ ఇన్వెస్టర్ పిచ్, స్టార్టప్ %ద% ఇన్నోవేషన్ ఎక్స్‌పో, విమెన్ ఇన్ టెక్ సమ్మిట్, అలాగే 2026%-%2028 గ్లోబల్ లీడర్‌షిప్ టీమ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా జరుగనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తమ టెక్నాలజీ, స్టార్టప్ మరియు ఇన్నోవేషన్ ప్రాధాన్య కార్యక్రమాలను సంయుక్తంగా ప్రదర్శించనున్నాయి.ఈ కార్యక్రమంలో డబ్ల్యూటిఐటిసి సభ్యులు యమిని, మనసా, అక్షిత సింగారం, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూటీఐటీసీ డాట్ ఆర్గ్ వెబ్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.



"జీవితం కథల సమాహారం."
- రస్కిన్ బాండ్



"పుస్తకం ఆలోచనల పంట."
- ఖలీల్ జిబ్రాన్



"ప్రతీ కవి సమాజానికి అద్దం చూపుతాడు."
- రబీంద్రనాథ్ ఠాగూర్

# ఢిల్లీకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి

● నేడు యూఎస్ ఇండియా పార్ట్‌నర్‌షిఫ్ సమ్మిట్‌కు హాజరు ● జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తర్వాత తొలిసారి హస్తినకు..!
● ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్‌కే ఛాన్స్ అని కాంగ్రెస్ అగ్రనేతలకు వెల్లడించే ఛాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. నేడు ఉదయం 9 గంటల నుండి ప్రారంభం కానున్న యూఎస్, ఇండియా స్టాటజిక్ పార్ట్‌నర్‌షిఫ్ ఫోరం సమ్మిట్ సమావేశానికి హాజరు కానున్నారు. ఈ సమావేశాలలో వివిధ రాష్ట్రాల సీఎంలు కూడా హాజరవుతున్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటన సంతరించుకోనుంది. బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి ఢిల్లీ కి చేరుకున్నారు. అదికూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరిగిన తర్వాత రేవంత్ రెడ్డి.. హస్తిన పర్యటనకు వెళ్లడం గమనార్హం. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ పెద్దలతో రేవంత్ రెడ్డి భేటీ అవుతారా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. గత కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ మంగళవారం ముగిసింది. ఇక ఆ వెంటనే ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్.. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో విజయం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పాయి. దీంతో హస్తం పార్టీ వర్గాలు తెగ జోష్‌లో మునిగిపోయాయి. ఈనెల 14వ తేదీన తుది ఫలితాలు వెలువడాల్సి ఉన్నా.. విజయంపై ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ధీమాగా ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీకి వచ్చారని కూడా తెలుస్తోంది. గురువారం ఉదయం 9 గంటలకు ఢిల్లీలో జరగనున్న కీలక భేటీకి సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. డిసెంబర్ 8, 9వ తేదీల్లో రైజింగ్ ఇండియాలో భాగంగా హైదరాబాద్‌లో ఇండో, యూఎస్ సమ్మిట్‌ను నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే ఈ ఇండో-యూఎస్ సమ్మిట్ కోసం పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్న సీఎం రేవంత్.. వారిని తెలంగాణకు రావాలని ఆహ్వానించనున్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తర్వాత తొలిసారి హస్తినకు..!

జూబ్లీహిల్స్ బైపోల్స్ జరిగిన తర్వాత తొలిసారి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ కి చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో సమావేశం అవుతారా అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠగా మారింది. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు.. గత కొన్ని రోజులుగా వరుసగా వాయిదా పడుతూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు.. పార్టీ అంతర్గత నిర్మాణంలో భాగంగా డీసీసీల నియామకం విషయంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నేతలతో సమావేశమై.. రేవంత్ రెడ్డి చర్చిస్తారా లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో.. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి.. ఢిల్లీ పర్యటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

## సివిల్స్ మెయిన్స్ విజేతలకు సీఎం అభినందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన విజేతలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూపీఎస్సీ మెయిన్స్ 2025 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటగా వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు గత ఏడాది రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది కూడా ఈ పథకం కింద సింగరేణి సంస్థ అధ్వర్యంలో 202 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 43 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వీరందరికీ గతేడాది మాదిరిగా ఈసారి కూడా ఇంటర్వ్యూలకు సన్నద్ధం అయ్యేందుకు మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందించనున్నారు.

# విశాఖలో ఐటి కంపెనీల జాతర!

● పార్టనర్ షిప్ సమ్మిట్ కు ముందే కనిపిస్తున్న సందడి ● నేడు 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్చే మిపూ ● రహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ రేపు శ్రీకారం ● వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్




అమరావతి: విశాఖపట్నంలో 14-15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటి కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, 13వ తేదీన నాలుగు ఐటి కంపెనీలతో పాటు రహేజా ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టిసిఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ హబ్ ను రూ.1.35లక్షల కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖపట్నంపై జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి.

1). సెయిల్స్ సాఫ్ట్ వేర్ విశాఖపట్నం ఐటి హిల్ నెం.3లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ఏర్పాటుచేయనున్న అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ కు మంత్రి లోకేష్ భూమి పూజ చేయనున్నారు. దీనిద్వారా 300కు పైగా ఐటి నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఎఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్ పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ దృష్టి సారిస్తుంది. భారత్ తో పాటు యుఎస్, యుకెలలో క్లయింట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ భారత్ లో క్లౌడ్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్ లను నిర్వహిస్తోంది.

2). ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ విశాఖ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్ మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటి సొల్యూషన్స్, ఐటిఓ సేవల డెలివరీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఎఐ, ఆటోమేషన్-ఎనేబుల్డ్ బిపిఓకెపిఓ సామర్థ్యాలతో హెల్త్‌కేర్ ఐటీస్ సేవల డెలివరీ, ఏజెంట్ ఏఐ, జనరేటివ్ ఏఐ సొల్యూషన్స్పై దృష్టి సారించి, విశాఖలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటుచేస్తుంది. 60 మిలియన్ డాలర్ల వార్షికాదాయం కలిగిన ఐ స్పేస్ సంస్థ... ప్రస్తుతం భారత్ లో 1200మంది, యుఎస్ లో 300 మంది సిబ్బందిని కలిగి ఉంది.

3). టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ విశాఖ ఐటి హిల్ నెం.2లో టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖ యూనిట్ ద్వారా లో-కోడ్, ఎఐ టెక్నాలజీలపై దృష్టిసారించడం ద్వారా తమ పోర్ట్ ఫోలియోను బలోపేతం చేయాలని భావిస్తోంది. రాబోయే ఐదేళ్లలో 2వేలమంది వరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. భారత్, యుఎస్ఎ, యుకె, యుఎఇలలో టెక్ తమ్మిన తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

4). ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ గ్లోబల్ డెవలప్ మెంట్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేస్తారు. దీనిద్వారా ఎఐ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇన్నొవేషన్ కార్యకలాపాలను ఫినోమ్ సంస్థ నిర్వహిస్తుంది. తొలివిడతలో రూ.20కోట్ల పెట్టుబడితో యూనిట్ ను నెలకొల్పి 400మందికి ఉపాధి కల్పిస్తారు. రెండోవిడతలో రూ.185 కోట్ల పెట్టుబడితో 2,100మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఎఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్ పై ఫినోమ్ దృష్టి సారిస్తుంది.

5). రహేజా ఐటి స్పేస్ రెసిడెన్షియల్ ప్రాజెక్టు విశాఖపట్నం మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా ఐటి స్పేస్ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖనగరానికి పెద్దఎత్తున ఐటి, కంపెనీలు, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వస్తున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు అవసరమైన ఐటి స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్లను రహేజా సంస్థ నిర్మిస్తుంది. తొలివిడతలో రూ.2,172 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రహేజా సంస్థ...8వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. 5.9 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన రహేజా సంస్థ... దేశవ్యాప్తంగా కమర్షియల్ ఆఫీస్ స్పేస్, రెసిడెన్షియల్, హాస్పిటాలిటీ, రిటైల్, మాల్స్ సెగ్మెంట్ లో కీలకపాత్ర పోషిస్తోంది. మైండ్ స్పేస్ ఆర్ఈఐటి ద్వారా 300కు పైగా ప్రధాన క్లయింట్లకు రహేజా ఐటి స్పేస్ సేవలను అందిస్తోంది.

6). వరల్డ్ ట్రేడ్ సెంటర్ విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. 7.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతికతతో డబ్ల్యుటిసిని నిర్మిస్తారు. విశాఖలో నిర్మించే వరల్డ్ ట్రేడ్ సెంటర్ ద్వారా వాణిజ్యసేవలు, నాలెడ్జి సేవలు అందిస్తారు. వ్యాపారులకు అవసరమైన పూర్తిస్థాయి సమాచారంతో పాటు నైపుణ్యాలను కూడా అందిస్తారు. ఇక్కడ వ్యాపార ప్రతినిధులు, భాగస్వాములకు సంబంధించి బిజినెస్ నెట్ వర్కింగ్, మార్కెట్ యాక్సెస్ లతో కన్సల్టింగ్ నెట్ వర్క్ తో అనుసంధానం చేస్తారు. ప్రాంతీయ, జాతీయ అభివృద్ధికి దోహదపడే పరిశ్రమలకు విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మద్దతునిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా ఏర్పాటవుతున్న ఈ సంస్థ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే విశాఖలో ఐటి కంపెనీల జాతర!లి లిరేపు 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజలి లిరహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ రేపు శ్రీకారంలి లివరల్డ్ ట్రేడ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్లి అమరావతి: విశాఖపట్నంలో ఈనెల 14-15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటి కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, 13వ తేదీన నాలుగు ఐటి కంపెనీలతో పాటు రహేజా ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టిసిఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి.

## మీసేవా మరో ముందడుగు..

### డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌తో పెన్షనర్లకు సౌకర్యం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పెన్షనర్లకు సౌకర్యం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. మీసేవా ప్లాట్‌ఫారమ్ ద్వారా అందుబాటులో ఉన్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సేవతో , ఇప్పుడు పెన్షనర్లు బ్యాంకులు, ట్రెజరీ కార్యాలయాలకు వెళ్లకుండానే ఇంటి నుంచే లైఫ్ సర్టిఫికేట్ సమర్పించుకోవచ్చు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. "పెద్దలకు సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. మీసేవా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సేవ పారదర్శకతతో పాటు గౌరవాన్ని కలిగించే టెక్నాలజీ ఆధారిత పాలనకు నిదర్శనం" అని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ సేవకు మంచి స్పందన లభిస్తోంది. వినియోగదారుల సంఖ్య సంవత్సరం వారీగా పెరుగుతోంది. 2022-23లో 143, 2023-24లో 31,295, 2024-25లో 64,612, ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ 11 వరకు 13,214 మంది పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించారు. మొత్తం ఇప్పటివరకు 1.09 లక్షలకుపైగా సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2.7 లక్షలకుపైగా పెన్షనర్లు ఈ సదుపాయంతో లాభపడుతున్నారు. మీసేవా యాప్‌లో ఆధార్ ఆధారిత ముఖ ధృవీకరణ వ్యవస్థతో గుర్తింపు పూర్తయిన వెంటనే లైఫ్ సర్టిఫికేట్ ఆటోమేటిక్‌గా ప్రభుత్వ రికార్డుల్లో అప్‌డేట్ అవుతుంది. ఇదిలా ఉండగా, అధికారులు ఈ సేవను నిరంతరం అందుబాటులో ఉంచి, పెన్షన్ చెల్లింపులు అంతరాయం లేకుండా జరుగుతున్నాయని వెల్లడించారు. పెన్షనర్లకు ప్రయాణం, కాగితపనులు, క్యూలైన్ల కష్టాలు అన్నీ తొలగిపోయాయని తెలిపారు. తద్వారా మీసేవా రాష్ట్ర డిజిటల్ పాలనలో మరో కీలకమైన దశను అధిగమించింది. ప్రస్తుతం ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా 300కి పైగా ప్రభుత్వ, వ్యాపార సేవలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.32/EE-Div.29/SBZ/GHMC/2025-26, తేది: 12-11-2025

పని పేరు: (1) తార్నాకలోని వార్డు నెం.143లోని తార్నాక ప్రధాన రహదారిలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్‌లో 6 నెలల పాటు FOB (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్వహణ (లిఫ్ట్ మరియు ఎస్కలేటర్, సెక్యూరిటీ గార్డులు, లిఫ్ట్ ఆపరేటర్లు, హౌస్ కీపింగ్ పర్సనల్స్ మరియు విద్యుత్ మీటర్ ఛార్జీలు మొదలైన వాటికి నిర్వహణ అందించడం). (2) తార్నాకలోని FOB (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) కోసం లిఫ్టుల మరమ్మతులు (2 నంబర్లు). **అంచనా వ్యయం రూ. లక్షలలో : 16.40 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 13-11-2025 మ॥ 4.00 గం॥ల నుండి **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 17-11-2025 మ॥ 4.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్, సెల్ నెం.: 9704405076. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC
DIPR.RO.No.10526-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-11-2025



Muthoottu Mini Financiers
MUTHOOTTU M MATHEW

నమోదిత కార్యాలయం: 65/623-కె, ముత్తూట్టు రాయల్ టవర్స్, కలూర్, కొచ్చి, కేరళ - 682017
CIN: U65910KL1998PLC012154 GSTIN: 36AABCM5994M1ZS

సవరణ

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ పరిధిలోని శాఖల బంగారు ఆభరణాల వేలం కోసం, 04-11-2025 నాటి సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురించబడిన మా వేలం నోటీసును చూడండి. అనుకోకుండా, శాఖ వేలం తేదీని అసలు తేదీ 18-11-2025 అని పేర్కొనడానికి బదులుగా "వేలం తేదీ"గా తప్పుగా ప్రచురించారు. తదనుగుణంగా **శాఖ వేలం యొక్క సరైన తేదీ 18 నవంబర్ 2025, దీనిని దయచేసి గమనించండి మరియు పైన పేర్కొన్న వేలం నోటీసుతో పాటు చదవండి.** ఇతర నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

స్థలం: కలూర్,
తేది : 13/11/2025

అధీకృత అధికారి,
ముత్తూట్టు మినీ ఫైనాన్స్ లిమిటెడ్


# 16న హైదరాబాద్‌కు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి

### పర్యటనకు విస్తృత ఏర్పాట్లు పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 16వ తేదీన ఉప రాష్ట్రపతి, 21 తేదీన రాష్ట్రపతి, హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. సంబంధిత విభాగాల అధికారులు సమన్వయం చేసుకోని, ఆయా డిపార్ట్ మెంట్ల వారీగా నోడల్ ఆఫీసర్ ను నియమించి నిబంధనల ప్రకారం తగు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టు కు చేరుకుంటారని తదనంతరం రాజ్ భవన్ లో స్వల్ప విశ్రాంతి, గవర్నర్ తేనీటి విందు ( హై టీ ) లో పాల్గొని, అనంతరం రామోజీ ఫిల్మ్ సిటీ లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 8.00 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి న్యూఢిల్లీకి బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు. బ్లూ బుక్, వీవీఐపీ ప్రొటోకాల్ మాన్యువల్ ప్రకారం తగు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్త్ ప్రణాళికను పోలీస్ శాఖ రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా వివిఐపిలకు తగు భద్రతా ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. జి.ఎ.డి., ఫైర్ సర్వీస్, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, మున్సిపల్, ఇంధన, బి.ఎస్.ఎన్.ఎల్, హార్టి కల్చర్ విభాగాలు నిర్దేశించిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గౌరవ రాష్ట్రపతి ఈ నెల 21 తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారని స్వల్ప విరామం కోసం రాజ్ భవన్ లో బస చేసి, అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. రాత్రి రాజ్ భవన్ లో బస చేసి 22వ తేదీ ఉదయం పుట్టపర్తి పర్యటనకు బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు. పై రెండు కార్యక్రమాలలో అన్ని సంబంధిత డిపార్టుమెంట్ అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతి ఏర్పాటును స్వయంగా పర్యవేక్షించాలని, ప్రస్తుత పరిస్థితులల్లో భద్రతా పరంగా మరింత శ్రద్ధతో ఏర్పాట్లు చేయాలని కోరారు.

రామోజీ ఫిల్మ్ సిటీ లో కార్యక్రమ నిర్వహణకు సంబంధిత నిర్వహకులు ఉప రాష్ట్రపతి కార్యాలయం అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు.

రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రాజ్ భవన్లో ఏర్పాట్లు, సన్నద్ధతపై తగు చర్యలు తీసుకోవాలని రాజ్ భవన్ జాయింట్ సెక్రెటరీని కోరారు.

మిలటరీ, ఏయిర్ పోర్టు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రెండు కార్యక్రమాలలో ప్రోటోకాల్, భద్రత ఏర్పాట్లు సజావుగా ఉండాలని, కార్యక్రమానికి ముందు రోజున ఎఎస్ఎల్, , ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, అదనపు డిజిపిలు విజయ్ కుమార్, మహేష్ భగవత్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్. ప్రియాంక, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు, ప్రోటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, రామోజీ ఫిల్మ్ సిటీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండలో హోటల్ వింటేజ్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నల్లగొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద హోటల్ వింటేజ్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి సదుపాయాలతో ఈ హోటల్‌ను ఏర్పాటు చేశారని, హైదరాబాద్ వంటి స్థాయిలో ఉండే మెరుగైన సదుపాయాలతో హోటల్ వింటే ప్రారంభించడం సంతోషకరం అన్నారు. హోటల్ నిర్వాహకులు ఫాజిల్, ఆదిల్ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి , హోటల్ ఏర్పాటు చేయడమే కాదు ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని మంచి శుభ్రత, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. హోటల్ ప్రాంగణం ముందుగాల చార్మినార్ నమూనా ఎంతగానో ఆకట్టుకుంటుందని అదేవిధంగా ఈ హోటల్లో ఫ్యామిలీకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మంచి రూములు పార్టీ చేసుకోవడం కోసం ఏర్పాటు చేయడం మంచి అభిప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, సమద్, అజీజుద్దీన్ బషీర్ పాల్గొన్నారు.కాగా, ఇటీవల మృతి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప కుటుంబాన్ని రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఈరోజు పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దుబ్బ రూపా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రజలు మాడు పగలుగొట్టినా.. తీరు మారని జగన్‌రెడ్డి

● అసత్యాలతో పిపిపి వైద్య కళాశాలలపై అసంబద్ధ రాజకీయం ● ప్రభుత్వ కళాశాలల్లో రూ.20 లక్షలు ఫీజు పెట్టి నేడు మొసలి కన్నీరు ● కల్తీ మద్యం, కల్తీ లడ్డు, అవినీతి అక్రమాల నుండి దృష్టి మళ్లించడానికే కుటిల రాజకీయాలు ● ఇనుమడిస్తున్న ముఖ్యమంత్రి ఖ్యాతిపై రాజకీయ అక్కసు ● మాజీ సిఎం జగన్ దిగజారుడు రాజకీయాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వైద్య కళశాలల్లో వార్షిక ఫీజును సగం సీట్లకు రూ. 12 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నేడు విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ కార్యకర్తల్ని రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కల్తీమద్యం, కల్తీ తిరుపతి లడ్డు, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన జగన్రెడ్డి తన రాజకీయ ఉనికి కోసం పిపిపి వైద్య కళశాలలపై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు.ముఖ్యంత్రిగా ఉన్న కాలంలో ఐదేళ్లూ అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని సర్వశక్తులూ ఒడ్డినా...2024 ఎన్నికల్లో ప్రజలు జగన్రెడ్డి మాడు పగిలేలా తీర్పిచ్చినా మాజీ సీఎంకు జ్ఞానోదయం కలగలేదని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఒక ప్రకటనలో మండిపడ్డారు. విద్యారంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకె ళ్లాను... వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాను.. డిబిటితో పేదల కన్నుల్లో కాంతిని నింపాను..అని నిరంతరం బొంకిన జగన్రెడ్డికి రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన విషయాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలని మంత్రి సూచించారు.

**ముఖ్యమంత్రిపై అక్కసుతోనే...**

జగన్రెడ్డి హయాంలో అన్ని రంగాల్లో అధఃపాతాళానికి దిగజారడంతో రాష్ట్ర పునరుద్ధరణ శ్రీ నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజలు గత ఎన్నికల్లో ఎన్డీయేకు భారీ విజయాన్ని కట్టబెట్టారని మంత్రి సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు రేయింబవలు కృషి చేస్తున్నారని , దరిమిలా ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు వెల్లువలా రాష్ట్రానికొస్తున్నాయని, 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయని, దారితప్పిన అన్ని రంగాలు, వ్యవస్థలు గాడిన పడుతున్నాయని మంత్రి అన్నారు. వీటితో సిఎం శ్రీ చంద్రబాబు ఖ్యాతి మరింత ఇనుమడింపజేస్తోందని, ఈ ఒరవడి కొనసాగితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే తీవ్ర భయాందోళనలతో జగన్రెడ్డి దుష్టరాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి విమర్శించారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాల పూర్తి మద్దతుతో రాష్ట్రం అతివేగంగా ప్రగతివైపు పయనించడం సహించని జగన్ రెడ్డి రాజకీయ కుట్రలకు దిగజారుతున్నారని మంత్రి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆధికారంలో ఉన్నా, లేకున్నా చంద్రబాబు ప్రతి నిర్ణయం, ప్రయత్నం ప్రజోపయోగం కోసమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 10 ప్రభుత్వ వైద్య కళాశాలలకు పిపిపి పద్ధతిలో చేపట్టే నిర్ణయం కూడా ఈ కోవలోకే వస్తుందని మంత్రి అన్నారు. ఈ విషయంలో జగన్రెడ్డి అసత్య ప్రచారానికి ప్రజల్లో మద్దతు కనిపించలేదని ఆయన అన్నారు.

**తాడేపల్లి ప్యాలెస్లో ఎన్ని సంతకాలు?**

పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్న శ్రీ జగన్రెడ్డి ప్రజల మద్దతు లేకపోవడం తాడేపల్లి ప్యాలెస్లో ఎన్ని దొంగ సంతకాలు చేశారో చెప్పాలని మంత్రి నిలదీశారు.


HARIOM PIPE INDUSTRIES LIMITED
CIN: L27100TG2007PLC054564

నమోదిత కార్యాలయం: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, పిల్లర్ నెం. 125 దగ్గర, హైదరాబాద్, అత్తాపూర్, కె.వి. రంగారెడ్డి రాజేంద్రనగర్, తెలంగాణ - 500048
Website: www.hariompipes.com; Email: cs@hariompipes.com; Phone: 040-24016101

సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేయని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం.

EPS మినహా లక్షల్లో గణాంకాలు

| SL.No | వివరములు | స్టాండలోన్ | | | | | | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మూడు నెలల అంతానికి | | | అర్ధ సంవత్సర అంతానికి | | సంవత్సరాంతానికి | మూడు నెలల అంతానికి | | | అర్ధ సంవత్సర అంతానికి | | సంవత్సరాంతానికి |
| | | 30.09.2025 | 30.06.2025 | 30.09.2024 | 30.09.2025 | 30.09.2024 | 31.03.2025 | 30.09.2025 | 30.06.2025 | 30.09.2024 | 30.09.2025 | 30.09.2024 | 31.03.2025 |
| | | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్ అయిన | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్ అయిన |
| 1. | మొత్తం ఆదాయం | 33,676.93 | 46,234.88 | 31,522.63 | 79,911.80 | 65,942.96 | 1,35,994.35 | 33,676.93 | 46,234.88 | 31,522.63 | 79,911.80 | 65,942.96 | 1,35,994.35 |
| 2. | EBITDA (ఉదా. ఇతర ఆదాయం) | 4,272.19 | 5,758.38 | 4,240.56 | 10,030.58 | 8,694.99 | 17,542.61 | 4,271.98 | 5,757.23 | 4,240.56 | 10,029.20 | 8,694.99 | 17,542.61 |
| 3. | పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం). | 1,429.15 | 3,221.00 | 2,154.91 | 4,650.17 | 4,425.35 | 8,310.22 | 1,428.94 | 3,219.85 | 2,154.91 | 4,648.79 | 4,425.35 | 8,310.22 |
| 4. | పన్ను తర్వాత నికర లాభం/ (నష్టం). | 1,041.56 | 2,361.40 | 1,575.06 | 3,402.96 | 3,325.63 | 6,172.60 | 1,041.33 | 2,360.25 | 1,575.06 | 3,401.58 | 3,325.63 | 6,172.60 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం | 1,041.32 | 2,361.16 | 1,576.08 | 3,402.49 | 3,327.66 | 6,171.66 | 1,041.10 | 2,360.01 | 1,576.08 | 3,401.11 | 3,327.66 | 6,171.66 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 |
| 7. | ఇతర ఈక్విటీ | - | | - | 57,384.28 | 51,887.88 | 54,170.69 | | | - | 57,382.90 | 51,887.88 | 54,170.69 |
| 8. | ఒక్కో షేరుకు ఈమింగ్స్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.10/-) (కార్యకలాపాలను కొనసాగించడం మరియు నిలిపివేయడం కోసం) ప్రాథమిక (రూ.) | 3.36 | 7.63 | 5.17 | 10.99 | 10.91 | 20.25 | 3.36 | 7.62 | 5.17 | 10.98 | 10.91 | 20.25 |
| | డైల్యూటెడ్ (రూ.) | 3.36 | 7.63 | 5.09 | 10.99 | 10.74 | 19.93 | 3.36 | 7.62 | 5.09 | 10.98 | 10.74 | 19.93 |

గమనికలు:
1.గమనిక: సెప్టెంబర్ 30, 2025, జూన్ 30, 2025 మరియు సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికాలకు మరియు సెప్టెంబర్ 30, 2025 మరియు సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన అర్ధ సంవత్సరాలకు EPS వార్షికంగా పరిగణించబడదు.
2. ఆడిట్ చేయని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాలు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 కింద నోటిఫై చేయబడిన వర్తించే ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) కింద సూచించబడిన గుర్తింపు మరియు కొలత సూత్రాలకు అనుగుణంగా తయారు చేయబడ్డాయి. ఈ ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు తరువాత నవంబర్ 12, 2025న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్షను నిర్వహించి, పైన పేర్కొన్న ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలపై మార్పులేని ముగింపును జారీ చేశారు.
3. పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని నిబంధనలు 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు దాఖలు చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం.
ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్‌లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లలో అంటే www.bseindia.com/www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.com లో అందుబాటులో ఉన్నాయి.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు తరపున
హరిఓమ్ పైప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/-
రూపేష్ కుమార్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00540787

తేది: నవంబర్ 12, 2025
స్థలం: హైదరాబాద్

సూర్య
హైదరాబాద్
గురువారం
13 నవంబర్ 2025



# సంపాదకీయం

## నిఘా వ్యవస్థను పటిష్టపరచాలి!

తాజాగా ఢిల్లీలో జరిగిన పేలుడుతో భద్రతా వ్యవస్థ మళ్ళీ చర్చలోకి వచ్చింది. భారతదేశం ప్రపంచ వేదికపై దూసుకుపోతున్న వేళ, దేశ భద్రతా వ్యవస్థ, నిఘా విధానాలు మరియు అత్యవసర సంసిద్ధతను అత్యంత పటిష్టంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఉగ్రవాదం ఒకటి. దేశ సరిహద్దుల నుండి అంతర్గత నగరాల వరకు ఉగ్రవాద బెదిరింపులు నిరంతరం పొంచి ఉన్నాయి. ఈ ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడానికి, వాటి మూలాలను ఛేదించడానికి, మన నిఘా వ్యవస్థను మరియు రక్షణ యంత్రాంగాన్ని మరింత సాంకేతికంతో మరియు వ్యూహాత్మకంగా బలోపేతం చేయాలి.ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, ఉగ్రవాదం మరియు అంతర్గత అభద్రతలను దృష్టిలో ఉంచుకుంటే, దేశ భద్రతా వ్యవస్థ మరియు నిఘా విధానాలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ రాజధానులు, రద్దీగా ఉండే ప్రాంతాలు మరియు వ్యూహాత్మక స్థలాలలో భద్రతను పెంపొందించడం అత్యంత ముఖ్యం. ఇది కేవలం దాడులను నిరోధించడమే కాకుండా, పౌరులలో విశ్వాసాన్ని పెంపొందించడానికి కూడా సహాయపడుతుంది. నిఘా వ్యవస్థ అనేది భద్రతా చర్యలలో కీలక పాత్ర పోషిస్తుందిటి సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా నేరాలను ముందే గుర్తించి, నివారించవచ్చు. ఇందుకోసం దేశంలోని అన్ని ప్రధాన నగరాలలో, ముఖ్యంగా రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతాలు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్ మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్నత నాణ్యత గల సీసీటీవీ కెమెరాల నెట్వర్క్ను విస్తరించాలి. ఈ కెమెరాలు రాత్రి సమయాల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను రికార్డు చేసే సామర్థ్యం కలిగి ఉండాలి. రికార్డు అయిన వీడియో ఫుటేజ్ను నిరంతరం పరిశీలించడానికి మానవ శక్తి సరిపోదు కాబట్టి, కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణ వ్యవస్థలను ఉపయోగించాలి. ఈ వ్యవస్థలు అనుమానాస్పద వస్తువులను, అసాధారణ కదలికలను లేదా వ్యక్తులను గుర్తించగలగాలి. ముఖ్యంగా, ముఖ గుర్తింపు సాంకేతికతను దుర్వినియోగం కాకుండా, అత్యవసర సమయాలలో నిందితులను త్వరగా గుర్తించడానికి వినియోగించాలి. అంతేకాకుండా, వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాలు, రైల్వే భద్రతా దళం, జాతీయ దర్యాప్తు సంస్థ వంటి భద్రతా సంస్థల మధ్య నిఘా సమాచారం తక్షణమే పంచుకునేందుకు ఒక కేంద్రీకృత వేదిక ను ఏర్పాటు చేయడం ద్వారా సమాచార సమన్వయాన్ని సాధించాలి.

నిఘాతో పాటు, భౌతిక భద్రత మరియు ముందస్తు ప్రణాళికలు అత్యవసరం. ప్రధాన నగరాల్లో వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు ఆధునిక స్కానింగ్ పరికరాలను సరిహద్దుల్లో మరియు సున్నితమైన ప్రాంతాల ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేయాలి. అలాగే, పాత మరియు అనుమానాస్పద వాహనాలను గుర్తించడానికి పోలీసులకు ప్రత్యేక అధికారాలు కల్పించాలి. నిఘా సంస్థల మానవ గూఢచారాన్ని పెంచి, భౌగోళిక కార్యకలాపాల గురించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లో మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసే గూఢచార నెట్వర్క్లు మరింత బలోపేతం చేయాలి.

భద్రతా చర్యలలో ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. పోలీసులు మరియు ప్రజల మధ్య సహకారాన్ని పెంచేందుకు 'కమ్యూనిటీ పోలీసింగ్' కార్యక్రమాలను ప్రోత్సహించాలి. 'అనుమానం వస్తే ఫిర్యాదు చేయండి' అనే విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా పౌరులు అసాధారణ విషయాలను ధైర్యంగా అధికారులకు తెలియజేస్తారు. ఇక, ఎలాంటి దాడి జరిగినా, భద్రతా దళాలు మరియు అత్యవసర వైద్య సేవలు తక్షణమే స్పందించేలా శిక్షణ ఇవ్వాలి. దీని కోసం ప్రతి నగరంలో అత్యవసర పరిస్థితుల కోసం ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలి. మొత్తం మీద, దేశ భద్రత అనేది ఒక నిరంతర ప్రక్రియ. పటిష్టమైన నిఘా వ్యవస్థ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన గూఢచార సేకరణ మరియు ప్రజల భాగస్వామ్యంతో నాలుగు అంశాలను సమన్వయం చేసుకున్నప్పుడే భారతదేశం తన భద్రతను పటిష్టం చేసుకోగలుగుతుంది. ఈ భద్రతా వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వాలు, భద్రతా సంస్థలు మరియు పౌరులు కలిసికట్టుగా పనిచేయడం ఈ దేశానికి ఎంతో అవసరం.ఉగ్రవాదాన్ని నిరోధించడంలో మరియు భద్రతను పెంపొందించడంలో సాంకేతిక నిఘా కీలక పాత్ర పోషిస్తుంది. నేడు, అనుమానాస్పద కదలికలను, వస్తువులను మరియు వ్యక్తుల కార్యకలాపాలను గుర్తించడానికి నగరాలలో రద్దీగా ఉండే ప్రాంతాలలో, ప్రధాన రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు మరియు మతపరమైన కేంద్రాలలో కృత్రిమ మేధస్సు ఆధారిత సీసీటీవీ విశ్లేషణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ఈ ఏఐ వ్యవస్థలు కేవలం రికార్డ్ చేయడమే కాకుండా, అసాధారణ ప్రవర్తనను లేదా నిశ్చల వస్తువులను తక్షణమే గుర్తించి భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేయగలగాలి. సరిహద్దుల్లో, ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో, ఆకాశ మార్గంలో అక్రమ ప్రవేశాలను పర్యవేక్షించడానికి అత్యాధునిక డ్రోన్ నిఘాను మరియు జియోస్పేషియల్ టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాలి. దీని ద్వారా ఉగ్రవాదులు లేదా అక్రమ వ్యక్తులు దేశంలోకి చొరబడే ప్రయత్నాలను ముందే పసిగట్టవచ్చు.రక్షణ మరియు సంసిద్ధత విషయంలో స్వయం సమృద్ధి సాధించడం చాలా ముఖ్యం. భద్రతా వ్యవస్థలకు, ముఖ్యంగా సరిహద్దు రక్షణకు అవసరమైన అధునాతన ఆయుధాలు, నిఘా పరికరాలు మరియు సమాచార వ్యవస్థల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గించాలి. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశీయ రక్షణ పరిశ్రమను బలోపేతం చేసి, మన అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను మరియు పరికరాలను స్వయంగా తయారుచేయాలి. దీని వలన రక్షణ సమాచారం గోప్యంగా ఉండటంతో పాటు, ఆపద సమయంలో విడి భాగాల కొరత సమస్య ఉండదు. అలాగే, పరిశోధన మరియు అభివృద్ధి కోసం నిధులు పెంచడం ద్వారా భవిష్యత్తులో రాబోయే బెదిరింపులను ఎదుర్కోవడానికి కొత్త పరిష్కారాలను కనుగొనవచ్చు. ఉగ్రవాద నిరోధం మరియు భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, వివిధ భద్రతా సంస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకం. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా), రాష్ట్రాల పోలీసులు, జాతీయ దర్యాప్తు సంస్థ వంటి సంస్థలు సేకరించిన సమాచారాన్ని తక్షణమే, నిరంతరంగా పంచుకోవడానికి ఒక కేంద్రీకృత వేదికను నెలకొల్పాలి. సాంకేతిక సమాచారంతో పాటు, మానవ గూఢచారం కూడా ఉగ్రవాద కుట్రలను, ముఖ్యంగా అంతర్గత అభద్రతలను ముందే పసిగట్టడానికి చాలా అవసరం. ఈ వ్యవస్థలను మరింత బలపరిచి, క్షేత్రస్థాయిలో ఉగ్రవాదానికి మద్దతుగా జరిగే కార్యకలాపాలను, ఆర్థిక లావాదేవీలను పసిగట్టే సామర్థ్యాన్ని పెంచాలి.భద్రతా వ్యవస్థ అత్యవసర పరిస్థితులకు సంసిద్ధంగా ఉండాలి. ఉగ్రదాడి లేదా ఏదైనా తీవ్రమైన సంఘటన జరిగినప్పుడు సైన్యం, పోలీసు దళాలు, వైద్య సేవలు మరియు అగ్నిమాపక దళాలు కలిసికట్టుగా, వేగంగా స్పందించడానికి తరచుగా ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ బెదిరింపుల నేపథ్యంలో, ప్రభుత్వ వ్యవస్థలను రక్షించడానికి, సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ భద్రతా నిపుణులను నియమించడం మరియు జాతీయ సైబర్ రక్షణ కేంద్రాన్ని బలోపేతం చేయడం అత్యంత అవసరం. ఈ సమగ్ర విధానాలు, నిఘా, రక్షణ, ఉగ్రవాద నివారణ మరియు సంసిద్ధతలో భారతదేశాన్ని మరింత పటిష్టంగా ఉంచుతాయి.సమకాలీన బెదిరింపులు, ముఖ్యంగా ఉగ్రవాదం మరియు అంతర్గత అభద్రతలను ఎదుర్కోవడానికి, భారతదేశం తన భద్రతా వ్యవస్థను తక్షణం బలోపేతం చేయాలి. పటిష్టమైన నిఘా కోసం కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికత మరియు విస్తృత సీసీటీవీ నెట్వర్క్ అత్యంత అవసరం. అదే సమయంలో, క్షేత్రస్థాయి మానవ గూఢచారాన్ని బలపరచడం, వివిధ భద్రతా ఏజెన్సీల మధ్య తక్షణ సమాచార సమన్వయం ఉండేలా చూడటం కీలకం. రక్షణలో స్వయం సమృద్ధి సాధిస్తూ, సరిహద్దు భద్రతను పటిష్టం చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితులకు తగిన కార్యాచరణ ప్రణాళికతో కూడిన సంసిద్ధతను మెరుగుపరచాలి. ఈ సాంకేతిక, వ్యూహాత్మక మరియు సహకార చర్యలను ఏకకాలంలో అమలు చేయడం ద్వారా మాత్రమే భారతదేశం తన జాతీయ భద్రతను పటిష్టం చేసుకోగలుగుతుంది, తద్వారా పౌరులలో భద్రతా విశ్వాసాన్ని పెంపొందించవచ్చు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి

మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.







## కులోన్మాదంతో అభివృద్ధికి ఆటంకం...

● కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఇదే తరహా ధోరణి ● కులానికి బలమైన పునాదులు పెకిలించే ప్రయత్నాలు ● ప్రజాస్వామ్య స్ఫూర్తి విస్తరించకుండా, అభివృద్ధి ఫలాలు ● నూతన ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాక కులమత భేదాలు వీడాలి ● సామాజిక ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపుదిద్దుకొనేలా అడుగులు పడాలి



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

భారతీయ సమాజంలో సర్వాంతర్యామి భగవంతుడు కాదు.. కులం అంటారు ప్రఖ్యాత చరిత్రకారుడు బిపిన్ చంద్ర. మనదేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కులం ఆవరించి ఉండటం ఓ చేదు వాస్తవం. కుల సమస్య ఈ దేశంలో ఉన్న రూపంలో ప్రపంచంలో మరెక్కడా లేదు. భారతదేశంలో కులానికి బలమైన పునాదులు ఉన్నాయి. వాటిని పెకిలించే ప్రయత్నాలు గతంలో, ప్రత్యేకించి జాతీయోదయ్యమ సమయంలో చిత్తశుద్ధితో జరిగాయి. కులజాడ్యం, కులాధిక్యత, కులాల కట్టుబాట్ల వల్ల భారత సమాజానికి జరిగిన చెరుపును మాటల్లో చెప్పలేం. అనేక శతాబ్దాల పాటు భారత సమాజంలో కులం సామాజిక అనైక్యతకు, సమాజ విచ్ఛిన్నానికి కారణం అయింది. జాతీయ సమైక్యతాభావం వికసించకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తి విస్తరించకుండా, అభివృద్ధి ఫలాలు అందరికీ చెందకుండా 'కులం' అడ్డుపడింది. కులం మనుషుల మధ్య అడ్డుగోడల్ని నిట్టనిలువుగా కట్టింది. 1950లో రాజ్యాంగ చట్టం అమలులోకి రాకముందే దేశంలో కుల ప్రభావాన్ని తగ్గించేందుకు, కులాధిపత్య ధోరణుల్ని అరికట్టడానికి, కులాల మధ్య సానుకూల వాతావరణం పెంచడానికి అనేక ఉద్యమాలు జరిగాయి. ముఖ్యంగా జాతీయోద్యమం, హేతువాద ఉద్యమాలతోపాటు, బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, దివ్యజ్ఞాన సమాజం వంటి సంస్థలు, సంఘ సంస్కర్తలు ఎంతో కృషి సల్పారు. కొన్ని ఫలితాలు కూడా సాధించారు. దాంతోపాటు.. దేశంలో పారిశ్రామిక, వ్యవసాయ విప్లవాలు వచ్చాక కొంత మార్పు వచ్చింది. నూతన ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాక కులమత భేదాలు లేకుండా ప్రజలు కలసి మెలసి పనిచేసే వాతావరణం నగరాలు, పట్టణాలలో చాలావరకు ఏర్పడింది.దేశ స్వాతంత్ర్యం తర్వాత అన్ని రంగాలలో అమలు కావాల్సిన ప్రజాస్వామ్య స్ఫూర్తి వ్యక్తుల స్వార్థంతోను, రాజకీయ పార్టీల అధికారదాహంతోను మృగ్యంగా మారింది. మన రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థ.. రాజ్యాంగకర్తలు ఆశించిన విధంగా విజయవంతం కాకపోవడానికి.. అది సామాజిక ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపుదిద్దుకోలేకపోవడమే కారణం అని చెప్పాలి. విపులంగా చెప్పాలంటే మన రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాజిక న్యాయం లేకుండా పోయింది. అనేక దశాబ్దాలపాటు దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోను అణగారిన కులాలకు రాజ్యాధికారంలో సముచితమైన భాగస్వామ్యం లేకుం డాపోయింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు సంబంధించినంతవరకు 1982లో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన నందమూరి తారకరామారావు అగ్రకులానికి చెందినప్పటికీ.. తన తెలుగుదేశం పార్టీ తరపున అంతకు ముందెన్నడూలేని స్థాయిలో బలహీనవర్గాలకు రాజకీయపరమైన అవకాశాలు కల్పించారు. బలహీనవర్గాలకు పార్టీ టిక్కెట్లు పెద్దసంఖ్యలో ఇచ్చారు. స్థానిక సంస్థలలో తొలిసారిగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించి.. బీసీల రాజకీయ సాధికారతకు నాంది పలికి చరిత్ర సృష్టించారు. అయినప్పటికీ.. ఎన్.టి. రామారావు మీద రాజకీయ ప్రత్యర్థులు కుల ముద్ర వేయడానికి వెనుకాడలేదు. ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా కారంచేడులో జరిగిన దళితుల ఊచకోత సంఘటనను ప్రత్యర్థులు రాజకీయంగా వాడుకొన్నారు. దళితుల హత్యాకాండలో అందరూ అగ్రకులస్తులే ఉండటంతో రాష్ట్రంలో కులచిచ్చును రాజేశారు. అదేవిధంగా ఇద్దరు వ్యక్తులు.. వంగవీటి మోహనరంగా, దేవినేని నెహ్రూల మధ్య ఉన్న వ్యక్తిగతమైన ఆధిపత్య పోరుకు అనివార్యంగా రాజకీయ రంగు పులుముకొంది. వంగవీటి రంగా పాశవిక హత్య దరిమిలా నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అందులోకి ఎన్.టి. రామారావును, నారా చంద్రబాబు నాయుడును సైతం లాగారు. రంగా హత్యకు కుట్ర పన్నింది చంద్రబాబు నాయుడేనన్న ఆరోపణను ఆయన రాజకీయ ప్రత్యర్థులు ఇప్పటికీ తరచుగా ఓ తురుపు ముక్కగా వాడుతుంటారు. రంగా హత్యానంతరం జరిగిన విధ్వంసకాండ రాష్ట్రచరిత్రలో ఓ చీకటి అధ్యాయం. ఈ సంఘటనను కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మలుచుకొని అధికారంలోకి వచ్చింది. కానీ, రంగా కుటుంబీకులకు, ఆయన సామాజికవర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సముచిత న్యాయం చేయలేదు. 1994 నాటికి తెలుగుదేశానికి దూరమైన కాపు సామాజికవర్గం మళ్లీ ఎన్టీఆర్కు మద్దతు పలికింది. కాగా, 1992లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండగా గుంటూరు జిల్లా చుండూరులో దళితులపై నరమేథం జరిగింది. బాధితులు దళితులు కావడం, నిందితులు అగ్రకులస్తులు కావడంతో సహజంగానే కులాల మధ్య అగాధం ఏర్పడింది. ఆ కుల ఘర్షణల వల్ల నష్టపోయింది ఆయా కులాలవారైతే.. బాగుపడింది మాత్రం కొందరు రాజకీయ నాయకులు మాత్రమేనన్నది ఓ చేదువాస్తవం. బాధితులకు అండగా నిలబడి న్యాయం జరిగేవరకు కులసంఘాలు పోరాడితే తప్పుపట్టాల్సిన అవసరం లేదు. కానీ ఆ సంఘటనలకు కులం రంగు పులిమి కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకోవడం బాధాకరం.కులాలను ఓటు బ్యాంకులుగా చూసే వైఖరిని దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు చాలా రోజులుగా ఓ వ్యూహంగా మార్చుకొన్నాయి. దాంతో, ఒక్కో కులం నుంచి పదుల సంఖ్యలో స్వయం ప్రకటిత నాయకులు తయారవుతున్నారు. ఎన్నికల సమయంలో వారు ప్రెజర్ గ్రూప్స్ గా తయారై రాజకీయ పార్టీలను బ్లాక్మెయిల్ చేస్తున్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతో ఈ కుల నాయకులు వాట్సాప్ గ్రూప్లు ఏర్పాటు చేసుకొంటున్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొన్నా.. దానిని కులం కోణం నుంచి చూసి కామెంట్లు చేయడం, తమ కులస్థుల్ని రెచ్చగొట్టడం వారికి సర్వసాధారణంగా మారింది. టీవీఛానెళ్లు, యూట్యూబ్ చానెళ్లు తామరతంపరగా పుట్టుకురావడంతో.. సదరు చానెళ్లు రాష్ట్రంలో ఏదైనా సంఘటన జరిగితే.. దానికి రాజకీయ పార్టీల ప్రమేయం లేకపోయినా... కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తులను పిలిచి డిబేట్లల్లో కూర్చోబెడుతున్నారు. సదరు కుల నాయకులు హేతుబద్ధత లేకుండా.. తామేదో కులాన్ని ఉద్ధరిస్తున్నట్లు మాట్లాడటం అందరూ ఇటీవల గమనిస్తూనే ఉన్నారు.ఈ కుల మేధావులు, కుల ప్రతినిధులు ఎంత దూరం వెళుతున్నారంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏవిధంగా పరిపాలించాలో, ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలో సోషల్ మీడియా ద్వారా వారు నిర్దేశిస్తున్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ విషయంలో కూడా, ఆయన ప్రతి కదలిక, ప్రతి మాట తాము చెప్పినట్లే జరగాలన్నట్లుగా.. లేకుంటే కులద్రోహిగా పరిగణిస్తామన్నట్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆ మధ్య హిందూపురం శాసనసభ్యుడు, సినీహీరో నందమూరి బాలకృష్ణ, మరో సినీహీరో చిరంజీవిల మధ్య ఏర్పడిన స్వల్ప వివాదంలోకి ఈ కులోన్మాదులు దూరిపోయారు. వాళ్లిద్దరి ప్రమేయం లేకుండానే వీరు సవాళ్లు, ప్రతిసవాళ్లతో సోషల్ మీడియాలో రెచ్చిపోయారు.నిజానికి సోషల్ మీడియాలో జరిగే ఈ కులాల సమరాల జాడ్యం తెలంగాణలో లేదు. ఆంధ్రప్రదేశ్లోనే ఎక్కువగా కనిపిస్తోంది. ఎంతో సున్నితమైన అంశంగా, కులాల మధ్య వైషమ్యాలను పెంచడం నేరంగా భావించే ప్రధాన స్రవంతి మీడియా కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషించడం ఆశ్చర్యం. తాజాగా, నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన ఓ సంఘటనలో ప్రధాన పార్టీకి చెందిన మీడియా అత్యంత బాధ్యతారహితంగా ప్రవర్తించింది. ఇద్దరు వ్యక్తుల మధ్య చోటు చేసుకొన్న వివాదం చివరకు దారుణ హత్యకు దారితీసింది. ఈ సంఘటనను కొందరు కుల నాయకులు, ప్రధాన ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యవహరించిన తీరు అమానుషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి కులం రంగు పూయడం, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ను రెచ్చగొట్టాలని ప్రయత్నించడం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నట్లు స్పష్టంగానే అర్థం అవుతోంది.ఓ వైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం, పరిశ్రమల్ని రప్పించడానికి ఎంతో ప్రయాసపడుతున్నారు. శాంతిభద్రతలు సవ్యంగా ఉన్నచోటనే పారిశ్రామికాధిపతులు తమ సంస్థలు ప్రారంభిస్తారు. రాజకీయ అస్థిరత, అనిశ్చితి, రౌడీయిజం ఉండే చోటుకు ఎవ్వరు రారు. ఈ వాస్తవం చంద్రబాబు నాయుడుకు తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో! ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కుల, మత ఘర్షణలకు తావులేకుండా పోయింది. 2014–2019 మధ్య ఐదేళ్లలో గానీ, గత 16నెలల్లో గానీ ప్రజల మధ్య కులపరమైన విభేదాలు లేవు. ముఖ్యంగా విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఖరారైనప్పట్నుంచీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొన్ని అవాంఛనీయ ధోరణులు మొదలైన సంకేతాలు వెలువడుతున్నాయి. కొన్ని శక్తులు తమకు అడ్డూ అదుపు లేనట్టు రెచ్చిపోతున్నాయి. ఇటువంటి ధోరణులను ఆదిలోనే తుంచి వేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఇంతకుముందే చెప్పినట్లు కుల ఘర్షణల వల్ల ఏ కులమూ లాభపడలేదు, స్వార్థపర శక్తులు తప్ప. కులాల ప్రతినిధులు అధికార పార్టీని శాసించాలనుకోవడం, తాము చెప్పినట్టుగానే పరిపాలించాలనుకోవడం అవివేకం. కులం ముసుగేసుకొని వ్యక్తిగత లాభం పొందాలనుకొనే శక్తులను రాజకీయ పార్టీలు ఆమడదూరం పెట్టాల్సిందే! లేకుంటే కొందరు తాత్కాలిక ప్రయోజనాలు పొందవచ్చునేమో గానీ రాష్ట్రానికి, కులాలకు దీర్ఘకాలంలో జరిగేది నష్టమే.

## రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతున్న సిఐఐ సదస్సు

● పరిశ్రమల స్థాపనకు అనుకూల మైన వాతావరణం ● భారీగా పెట్టుబడులను ఆకర్షించే పనిలో సిఎం చంద్రబాబు ● అదే బాటులో పలు దేశాలు పర్యటించి వచ్చిన మంత్రులు ● రూ.9.76లక్షల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు షురూ ● కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషితో పారిశ్రామిక పథాన రాష్ట్రం



వాసంశెట్టి సుభాష్
ఏపి కార్మిక మంత్రి
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం.. ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ కృషి,పట్టుదలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఎంతో అనుకూల మైన వాతావరణానికి మరోసారి విశాఖ సిఐఐ సదస్సు వేదిక కాబోతోంది.ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకురావడానికి చూస్తోంది. దీనిలో భాగంగానే భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. పారిశ్రామికవేత్తలను ఒప్పించడానికి ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా ఏపీ ప్రభుత్వం నుంచి భూముల కేటాయింపుతో పాటు రాయితీలు వంటివి ప్రకటిస్తోంది.రాష్ట్రం వైపు పారిశ్రామికవేత్తల చూపు మరోవైపుతిరిగొస్తున్న ఇండస్ట్రియల్ దిగ్గజాలతో విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుతో ఆంధ్రప్రదేశ్ దశ మారనుంది .రూ.9.76లక్షల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దశ, దిశను మార్చే చారిత్రక ఘట్టానికి విశాఖపట్నం వేదిక కానుంది. గత 17 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషి ఈ నెల 14, 15 తేదీల్లో ఆవిష్కృతం కానుంది.

**చారిత్రక వేదికగా విశాఖ సదస్సు :** "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ వారం ఒక ప్రత్యేక వారంగా నిలవనుంది. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్యంతో జరగనున్న సదస్సు, రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోంది. ఇది గత వై.ఎస్ జగన్ రెడ్డి ప్రభుత్వంలా అంకెల గారడీతో చేసే సమ్మిట్ కాదు. ప్రతి కంపెనీతో ముందుగానే నేరుగా చర్చించి, పూర్తి అవగాహనతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు గత మూడు నెలలుగా మంత్రులు వివిధ దేశాల్లో పర్యటించి, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేశ్ పర్యటనలు, రోడ్షోలు పెట్టుబడిదారుల్లో రాష్ట్రంపై బలమైన నమ్మకాన్ని కలిగించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించి వారిని ఏపీకి ఆహ్వానించారు. ఆ ప్రయత్నాల ఫలితాలను ఇప్పుడు విశాఖ సదస్సులో చూడబోతున్నాం".సదస్సు ద్వారా సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు కుదరనున్నాయి. తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించడం గొప్ప పరిణామం.. సుమారు 20 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరుకానుండటం, ఆంధ్రప్రదేశ్పై ప్రపంచ పెట్టుబడిదారులకు తిరిగి విశ్వాసం ఏర్పడిందనడానికి సంకేతమనే చెప్పాలి.

గతంలో జగన్ కూడా గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ పేరుతో డ్రామాలు ఆడారు. రూ.13 లక్షల కోట్ల ఒప్పందాలు అన్నాడు, అందులో రూ.9 లక్షల కోట్లు బినామీ ఒప్పందాలే. మిగిలినవి ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. కాలేజీ విద్యార్థులకు కోట్లు వేసి, బ్రోచర్లనే ఒప్పందాలుగా చూపించారు,

**విధ్వంసం నుంచి అభివృద్ధి వైపునకు ప్రయాణం :** "యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖను ఐటీ, ఏఐ హబ్గా మారుస్తున్నార. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పాలసీతో కొత్త వెలుగులు నింపుతున్నారు. చంద్రబాబు దార్శనికత వల్లే కొన్ని ఉత్తరాంధ్ర జిల్లాల కన్నా రాయలసీమ జిల్లాల జీడీపీ పెరిగింది. విశాఖ, అనంతపురం, కర్నూలు, గన్నవరం వంటి ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇది కేవలం చంద్రబాబు, లోకేశ్ కృషి వల్లే సాధ్యమైంది.రాష్ట్రానికి వస్తున్న భారీ ప్రాజెక్టులలో "విశాఖలో టీసీఎస్ భవన నిర్మాణం పూర్తికావొచ్చింది. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ నిర్మించనుండగా, 1.80 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ కంపెనీలు రూ.1.35 లక్షల కోట్లతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాయి. అమరావతిలో ఐబీఎం, టీసీఎస్ క్వాంటం వ్యాలీని నెలకొల్పనున్నాయి. అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, పెట్టుబడుల వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనియతకు నిదర్శనం.

**పెట్టుబడులను అడ్డుకుంటున్న జగన్:** ఈ అభివృద్ధి యజ్ఞాన్ని, సీఐఐ సదస్సును పక్కదారి పట్టించేందుకే జగన్ ఈ నెల 12న పీపీపీ విధానంపై ధర్నాకు పిలుపునివ్వడం శోచనీయం. "విశ్వామిత్రుని యాగానికి మారీచులు ఆటంకం కలిగించినట్లు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడు. కానీ, రామలక్ష్మణుల్లా చంద్రబాబు, లోకేశ్ ఈ పెట్టుబడుల యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. పెట్టుబడులను ఆపడం జగన్ తరం కాదు. రాష్ట్రం ఇప్పుడే విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది"

**'స్పీడ్ఆఫ్ డూయింగ్బిజినెస్'కు నిదర్శనం :** సిర్మాఎస్జీఎస్టెక్నాలజీస్ రూ.1,595 కోట్లతో రాష్ట్రంలో పీసీబీ తయారీ యూనిట్ పెట్టడంవల్ల"ఈ ప్రాజెక్టుతో 2,170




మంది స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమలకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులను వేగంగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. 'మాకు వేగం కావాలి, అందుకే ఏపీని ఎంచుకున్నాం' అనిసిర్మా ఎండీ జేఎస్ గుజ్రాల్ చెప్పడమే మంత్రి లోకేశ్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదానికి నిదర్శనం.ఆర్థిక, పారిశ్రామిక ప్రగతి తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గతంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పారిశ్రామిక వేత్తలతో ఇప్పటికే సంప్రదింపులు కొనసాగుతుండగా, మరోవైపు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు రాబట్టేలా కసరత్తు జరుగుతోంది. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా విశాఖలో ఐటీ, కోస్తా తీరంలో పారిశ్రామిక వాడలు, తిరుపతి సహా రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పనపై నూతన ప్రభుత్వం దృష్టి సారించింది.రాష్ట్ర విభజన తొలినాళ్లలో అప్పటి టీడీపీ ప్రభుత్వం పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరిచింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో హెచ్సీఎల్ నుంచి మేధా టవర్స్, ఆటోనగర్లో సాఫ్ట్వేర్ టవర్స్, మల్లవల్లి, వీరపనేనిగూడెంలో భారీ పరిశ్రమలకు వందల ఎకరాలు కేటాయించింది. ఐటీ, స్టార్టప్ కంపెనీలకు అనేక ప్రోత్సాహకాలు కల్పించడంతోపాటు మౌలిక వసతులు, భవనాల ఏర్పాటుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించింది. కొండలు, గుట్టలను చదునుచేసి పారిశ్రామి కవాడలుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ఆరంభం కాగా, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ మోకాలడ్డారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇచ్చిన భూములను కొల్లగొట్టేశారు.వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మల్లవల్లి పారిశ్రామికవాడపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రముఖ వాహనాల తయారీ కంపెనీ అశోక్ లే ల్యాండ్ యూనిట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినా ప్రారంభించని దుస్థితి ఏర్పడింది. పార్లేఆగ్రో పరిశ్రమ పనులు మధ్యలోనే నిలిచిపోగా పారిశ్రామిక వేత్తలు చేతులెత్తేశారు. చంద్రబాబు ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను ఒప్పించి, రాయితీలు ఇచ్చి ఇక్కడ పెట్టించిన పరిశ్రమలు మూతపడేలా చేయడంలో వైఎస్సార్సీపీ సర్కారు విజయవంతమైంది.

(మిగతా రేపటి సంచికలో)



తేజస్విని
హైదరాబాద్

## అస్థిరతల మధ్య సుస్థిర దేశం భారత్!

● అత్యంత శక్తివంతమైన దేశంగా వేగంగా అభివృద్ధి ● అరుదైన పేలుడు సంఘటనల తరహా భద్రతాపరమైన అవాంతరాలు అయినా మొక్కవోని ధైర్యంతో ఉన్మాద ఘటనపై కఠిన చర్యలు ● ప్రాంతీయ శక్తిగా కాకుండా, ప్రపంచానికి విశ్వగురుగా మారుతున్న భారత్ ● మనదేశం చుట్టూ ఉన్న దేశాలలో అలవి కాని అల్లకల్లోలాలు

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా స్థిరంగా నిలుస్తోంది. పొరుగు దేశాలు తీవ్ర రాజకీయ, ఆర్థిక అస్థిరత మరియు నిరంతర సంక్షోభాలతో సతమతమవుతున్నప్పటికీ, భారత్ మాత్రం తన బలమైన ప్రజాస్వామ్యం, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ మరియు సాంస్కృతిక వైవిధ్యం అనే పునాదులపై అచంచలంగా నిలబడింది. తాజాగా ఢిల్లీలో జరిగిన అరుదైన పేలుడు సంఘటన వంటి భద్రతాపరమైన అవాంతరాలు సంభవించినా, అవి దేశం యొక్క సుదూర లక్ష్యాలను మరియు ఆశావాదాన్ని ఏ మాత్రం దెబ్బతీయలేవు. ఈ చిన్నపాటి సవాళ్లను దేశ భద్రతా యంత్రాంగాలు వెంటనే పరిష్కరించడం ద్వారా, ఈ సంఘటనలు దేశం యొక్క వ్యవస్థాగత బలాన్ని మరింత నిరూపిస్తాయి. ఈ నిరూపితమైన స్థిరత్వం మరియు ఆత్మవిశ్వాసంతో భారత్, ప్రాంతీయ శక్తిగా కాకుండా, ప్రపంచానికి విశ్వగురుగా మారే దిశగా ముందుకు సాగుతోంది.పొరుగు దేశాలైన పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక ,మయన్మార్ వంటి దేశాలు తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభాలు, అల్లర్లతో అట్టుడికిపోతుంటే, వాటి మధ్యనున్న భారత్ మాత్రం ఓ శాంతి ద్వీపంలా స్థిరంగా, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో దూసుకుపోవడంపై పశ్చిమ మీడియా, అంతర్జాతీయ సంస్థలు ఆసక్తికరమైన కథనాలు రాస్తున్నాయి.ప్రముఖ అంతర్జాతీయ పత్రికలు, దక్షిణాసియాలో ఇంత అల్లకల్లోలం ఉన్నా భారత్ ఎలా నిలబడగలుగుతోందనే అంశాన్ని విశ్లేషించాయి.

**చుట్టూ దేశాల పరిస్థితి ఏంటి ? :** పాకిస్తాన్: పాకిస్తాన్ అనేక దశాబ్దాలుగా రాజకీయ అస్థిరత మరియు తీవ్ర ఆర్థిక సంక్షోభాల సుడిగుండంలో చిక్కుకుంది. ఇక్కడ ప్రభుత్వాలు తరచుగా మారడం, సైన్యం రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం, మరియు ప్రధానులు పదవీకాలం పూర్తి చేయలేకపోవడం సర్వసాధారణం అయ్యాయి. దీనికితోడు, వివిధ తీవ్రవాద గ్రూపుల కార్యకలాపాలు దేశంలో శాంతిభద్రతల సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. దేశంలో నిరసనలు, ఆందోళనలు, మరియు హింసాత్మక సంఘటనలు పౌరుల సాధారణ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ఆర్థికంగా చూస్తే, పాకిస్తాన్ చరిత్రలోనే అత్యంత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, దిగజారుతున్న కరెన్సీ విలువ, మరియు విదేశీ మారక నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడం ప్రధాన సమస్యలు. దేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి పదే పదే ఆర్థిక సహాయం (బెయిల్ అవుట్) కోసం అభ్యర్థించాల్సిన దుస్థితికి చేరుకుంది. ఈ రుణాలను పొందడం కోసం ఐ ఎం ఎఫ్ విధించే కఠినమైన షరతులు (ఉదాహరణకు, సబ్సిడీలను రద్దు చేయడం) ప్రజలపై మరింత భారం మోపుతున్నాయి, తద్వారా సామాజిక అశాంతి పెరుగుతోంది.ఈ అస్థిరతకు మూల కారణం ఏమిటంటే, ఇక్కడ పౌర ప్రభుత్వంపై సైన్యం మరియు ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాల నియంత్రణ ఎక్కువగా ఉండటమే. వ్యవస్థాగతమైన అవినీతి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం మరియు సంస్కరణల పట్ల సుముఖత లేకపోవడం ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చాయి. ముఖ్యంగా దేశంలో పరిశ్రమలు మరియు ఉపాధి అవకాశాలు మందగించడం వలన యువత నిరుద్యోగం పెరిగి, వీరు ప్రభుత్వాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.దీని పర్యవసానం ఏంటంటే, పాకిస్తాన్ భౌగోళిక రాజకీయంగా చాలా ముఖ్యమైన ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఈ అంతర్గత సమస్యల కారణంగా తన పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థ దిగుమతులపై (ముఖ్యంగా ఇంధనంపై) అధికంగా ఆధారపడటం, పాత అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయాల్సి రావడం అనే దుష్టచక్రంలో చిక్కుకుపోయింది. ఈ పరిస్థితి దేశంలో దీర్ఘకాలిక స్థిరత్వంపై తీవ్ర ప్రశ్నలు వేస్తోంది.

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ గత రెండు దశాబ్దాలుగా దుస్తుల పరిశ్రమ కారణంగా గణనీయమైన ఆర్థిక వృద్ధిని సాధించినప్పటికీ, దాని రాజకీయ వ్యవస్థ మాత్రం తీవ్ర అస్థిరత మరియు ప్రజాస్వామ్య ప్రమాదంలో ఉంది. గత సంవత్సరంలో జరిగిన ఒక ముఖ్యమైన సంఘటనలో, విద్యార్థులు మరియు పౌర సమాజం నేతృత్వంలో జరిగిన భారీ ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటు కారణంగా షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయింది. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, కొత్త ప్రభుత్వం భరోసా కలిగించాలేకపోవడం వల్ల రాజకీయ అస్థిరత ఏర్పడింది. దీని కారణంగా పౌరులలో, ముఖ్యంగా యువతలో, రాజకీయ వ్యవస్థపై విశ్వాసం తగ్గింది.ఈ నిరసనలు, పాలక పక్షం యొక్క నిరంకుశ ధోరణి మరియు పెరుగుతున్న జీవన వ్యయం పట్ల ప్రజల్లో పేరుకుపోయిన కోపాన్ని ప్రతిబింబించాయి. ప్రభుత్వ మార్పు తాత్కాలికంగా ఉపశమనం కలిగించినప్పటికీ, దేశంలో పూర్తిస్థాయి ప్రజాస్వామ్య పునరుద్ధరణ మరియు రాజకీయ స్థిరత్వం కోసం సవాళ్లు ఇంకా మిగిలి ఉన్నాయి.ఆర్థికంగా చూస్తే, బంగ్లాదేశ్ ప్రధానంగా వస్త్ర ఎగుమతులపై ఆధారపడి ఉంది. కోవిడ్ అనంతర ప్రపంచంలో మరియు అంతర్జాతీయ మాంద్యం కారణంగా ఈ రంగం కొంత ఒత్తిడిని ఎదుర్కొంది. పెరుగుతున్న ఇంధన ధరలు మరియు దిగుమతి బిల్లులు దేశం యొక్క విదేశీ మారక నిల్వలపై భారం మోపాయి. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, రాజకీయ అస్థిరత మరియు అనూహ్య మార్పులు విదేశీ పెట్టుబడులకు ఆటంకం కలిగిస్తున్నాయి.బంగ్లాదేశ్ యొక్క భవిష్యత్తు ఇప్పుడు రాజకీయ నాయకత్వం సుస్థిర ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంతవరకు పునరుద్ధరించగలుగుతుంది అనే దానిపై ఆధారపడి ఉంది. స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పాక్షికమైన ఎన్నికల నిర్వహణ, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడటం మరియు రాజకీయాల్లో సైన్యం జోక్యాన్ని నివారించడం వంటి చర్యలు దేశంలో దీర్ఘకాలిక శాంతి మరియు అభివృద్ధికి కీలకం. లేదంటే, అప్పుడప్పుడు జరిగే తిరుగుబాట్లు మరియు ప్రభుత్వ మార్పులు దేశ పురోగతికి అడ్డుగా నిలుస్తాయి.

(మిగతా రేపటి సంచికలో)

సూర్య
హైదరాబాద్
గురువారం
13 నవంబర్ 2025



# బిజినెస్

## భారతదేశంలో మహిళల మధుమేహ ప్రమాదం పెరుగుతోంది



భారతదేశంలో మధుమేహం ఒక తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారింది. నేటికీ సుమారు 90 మిలియన్ల మంది పెద్దవారికి మధుమేహం ఉంది, దీని కారణంగా దేశం రెండవ అతిపెద్ద మధుమేహ రాష్ట్రముగా నిలిచింది. అధిక రక్తపోటు, మొత్తు పొట్ట కొవ్వు, అలసత్వ జీవనశైలి వంటి కారకాలు పెరుగుతున్నాయి. రోగాన్ని తొలగించడం, ముందస్తు స్క్రీనింగ్, సరైన వైద్యం అనుసరించడం అత్యవసరమని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమగ్రంగా పని చేయాలి అని ఆరోగ్య నిపుణులు సూచించారు. మహిళల్లో మధుమేహం ప్రత్యేకంగా ప్రమాదకరం. గర్భకాలములో ఏర్పడే గెస్టేషనల్ డయాబెటీస్ తల్లి, శిశువు ఆరోగ్యానికి హానికరం. మధుమేహం ఉన్న తల్లులు హైపర్‌టెన్షన్, డెలివరీ సమస్యలు, దీర్ఘకాల కర్డియోవాస్కులర్ ప్రమాదాల కోసం సన్యాసంలో ఉంటారు. పిల్లలు కూడా భవిష్యత్తులో టైప్ 2 మధుమేహం, మెటాబాలిక్ సిండ్రోమ్‌కు ఎక్కువగా గురవుతారు. స్క్రీనింగ్, జీవనశైలి మార్పులు గర్భకాలంలో మరియు తర్వాత కొనసాగించడం అత్యవసరం.

సమావేశాల్లో మధుమేహ నివారణ, మొదట దశల్లో గుర్తించడం, మరియు గుండె, కిడ్నీ, నాడీ సంబంధిత క్లిష్టతలను మల్టీడిసిప్లినరీ కేర్ ద్వారా నియంత్రించడంపై చర్చ జరిగింది. యౌవనంలో, గర్భధారణలో, మెనోపాజ్ లో మహిళలకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, వ్యాయామం, సమతుల్యమైన ఆహారం, మానసిక ఆరోగ్యం నిర్వహణతో మధుమేహాన్ని ముందే నియంత్రించవచ్చని నిపుణులు సూచించారు. దీర్ఘకాలిక రోగాల ప్రభావాన్ని తగ్గించడానికి, సాంకేతికత మరియు ముందస్తు జాగ్రత్తలు కీలకం అని పేర్కొన్నారు. కాన్ఫరెన్స్‌లో ప్రత్యేకంగా యువత, పిల్లలపై మధుమేహ ప్రభావం, కుటుంబ జీవనశైలి, డిజిటల్ టూల్స్, గ్లూకోజ్ మానిటరింగ్ వేర్‌ఎబుల్స్ వంటి పరిష్కారాలపై చర్చ జరిగింది. స్కూల్-బేస్డ్ ఆరోగ్య కార్యక్రమాలు, కుటుంబ సభ్యుల మద్దతు, యుక్తులలో ఆరోగ్యకర అలవాట్లతో రోగ నిరోధక చర్యలు సమర్థవంతమవుతాయని నిపుణులు తెలిపారు. అలాగే, సాంకేతికతను ఉపయోగించి రోగులను సకాలంలో గుర్తించడం, వ్యక్తిగత స్థాయిలో డేటా ఆధారిత గమనికలు, ఫిట్‌నెస్ ట్రాకింగ్ ద్వారా దీర్ఘకాలంలో మధుమేహ నియంత్రణ సాధ్యమని పేర్కొన్నారు.
సమావేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా మధుమేహ సేవలు అందించడమే ముఖ్యమని, విధానాల రూపకల్పన, పరిశోధన, వ్యాధి పర్యవేక్షణలో శక్తివంతమైన చర్యలు తీసుకోవాలని సూచన ఇచ్చారు.

### పంజాబ్ పెట్టుబడిదారుల దృష్టి ఆకర్షించిన హైదరాబాద్ రోడ్‌షో



పంజాబ్ పరిశ్రమల మరియు వాణిజ్యశాఖ మంత్రి శ్రీ సంజీవ్ అరోరా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఇన్వెస్ట్ పంజాబ్ నిర్వహించిన రోడ్‌షోలో పంజాబ్ రాష్ట్రం పెట్టుబడుల కేంద్రంగా ఎదుగుతున్నదని వివరించారు. మార్చి 13-15, 2026లో ఐఎస్బీ మోహాలీలో జరగనున్న ప్రోగ్రెసివ్ పంజాబ్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ముందు భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పంజాబ్‌లో పారదర్శక విధానాలు, సమయపూర్వక అనుమతులు, ఫాస్ట్‌ట్రాక్ పంజాబ్ పోర్టల్ ద్వారా సులభతర వ్యాపార వాతావరణం ఉన్నదని తెలిపారు. ఇప్పటివరకు రూ.1.37 లక్షల కోట్ల పెట్టుబడులు, ఐదు లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయని పేర్కొన్నారు. సేఫ్ లైఫ్ సైన్సెస్, వైబ్రెంట్ ఎనర్జీ, ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్, టైఐ గ్లోబల్, బాబా గ్రూప్, ఎలెన్‌బెర్రీ గ్యాసెస్, విశాఖ ఫార్మాసిటీ (రామ్కీ గ్రూప్), బిఇఎల్ వంటి సంస్థలతో ఒకరి తర్వాత ఒకరు చర్చలు జరిగాయి. బిఇఎల్ సంస్థ పంజాబ్‌లో ఎంఎస్ఎంఈలను విలువ శ్రేణిలో చేర్చే ప్రణాళికపై చర్చించింది. రామ్కీ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు రాజ్యసభ సభ్యుడు శ్రీ అల్లా అయోధ్యా రామిరెడ్డి, హెటెరో గ్రూప్ చైర్మన్ డాక్టర్ బి. పార్థసారథి రెడ్డి, నైపర్ మోహాలి డైరెక్టర్ ప్రొఫెసర్ దులాల్ పాండా, లిండే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ బెనర్జీ, హార్లెక్స్ సంస్థ వరుణ్ సురేఖ, ఐసీఎఫ్ఏఐ డైరెక్టర్ సుధాకర్ రావు, డిసిఎం గ్రూప్ సిఇఓ అనిరుధ్ గుప్తా తదితరులు పంజాబ్ ప్రభుత్వ పరిపాలన, పారదర్శకత, విద్యా వ్యవస్థ, పరిశోధన, నైపుణ్యం, పరిశ్రమల ప్రోత్సాహంపై ప్రశంసలు వ్యక్తం చేశారు. మంత్రి అరోరా, 'రైట్ టు బిజినెస్ యాక్ట్' కింద పారిశ్రామిక పార్కుల్లో ఐదు రోజుల్లో, ఇతర పరిశ్రమలకు నల్భై ఐదు రోజుల్లో అనుమతులు లభిస్తాయని పేర్కొన్నారు. బెంగళూరు, ఢిల్లీ, గురుగ్రామ్ రోడ్‌షోలకు అనుసంధానంగా జరిగిన ఈ హైదరాబాద్ కార్యక్రమం పంజాబ్‌ను ఉత్తర భారతదేశంలో అత్యంత పురోగామి, పెట్టుబడిదారులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టే దిశగా మరో ముందడుగు అని అన్నారు.

### బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ ₹25 కోట్లు మోటార్ బీమా మోసం వెలికితీసింది

పుణే, నవంబర్ 12, 2025: బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ (మునుపటి బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్) రూ.25 కోట్ల విలువైన మోటార్ యాక్సిడెంట్ బీమా మోసాన్ని విజయవంతంగా బట్టబయలు చేసింది. భుజ్ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో నకిలీ ఎఫ్ఐఆర్, తప్పుడు పత్రాలతో పరిహారం కోరే ఈ మోసం ప్రయత్నం జరిగినట్లు సంస్థ విచారణలో తేలింది. గుజరాత్‌లోని సానంద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా, నకిలీ డ్రైవర్ కుట్ర కారణంగా వాహనం తంతుకొచ్చినట్లు సూచించి మరణానికి తప్పుడు నివేదిక ఇచ్చారు. ఆ మరణించిన కుటుంబం రూ.25 కోట్ల పరిహారం డిమాండ్‌చేసిన తర్వాత బజాజ్ ఇన్సూరెన్స్ అంతర్గత విచారణ ప్రారంభించింది. ఆధారాలు పరిశీలించి అనుమానాస్పద అంశాలు గుర్తించడంతో గుజరాత్ హైకోర్టులో పిటిషన్ వేసింది. కోర్టు సీఐడీ క్రైమ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నియమించింది. సిట్ నివేదిక ప్రకారం ప్రమాదానికి సంబంధించిన వాహనం నడుపుతూ ప్రమాదానికి గురైనట్లు తేలింది. డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నకిలీ సాక్ష్యాలు సమర్పించినట్లు నిర్ధారణ అయింది. వాహన యజమాని కూడా నిరాకరించబడిన క్లెయిమ్‌ను తిరిగి కోర్టులో వేయడానికి ప్రయత్నించినట్లు తేలడంతో ఇద్దరిపై మోసం, కుట్ర, నకిలీ పత్రాల కేసులు నమోదు అయ్యాయి. బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ మోసపూరిత చర్యలపై 'జీరో టోలరెన్స్' విధానాన్ని కొనసాగిస్తున్నామని, ఇలాంటి ఘటనలను కఠినంగా ఎదుర్కొంటామని ప్రకటించింది. నిజాయితీ గల వినియోగదారుల రక్షణ కోసం అందరూ అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద చర్యలను వెంటనే నివేదించాలని విజ్ఞప్తి చేసింది.

### ఐక్యూ 15 ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభం



న్యూఢిల్లీ, నవంబర్ 12, 2025: అధిక పనితీరు స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ, తన కొత్త ఫ్లాగ్‌షిప్ ఐక్యూ15 ను నవంబర్ 26న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభమవుతుంది. రూ.1000 రిఫండబుల్ అమౌంట్ చెల్లించి కస్టమర్లు ప్రాధాన్య పాస్ పొందవచ్చు. ఈ పాస్ ద్వారా ఉచిత ఐక్యూ టిడబ్ల్యుఎస్ 1 ఇయర్‌బడ్స్ మరియు అదనంగా 12 నెలల వారంటీ లభిస్తుంది. పరిమిత సంఖ్యలో ఉన్న ఈ పాస్‌లు ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో అందుబాటులో ఉంటాయి. ఐక్యూ 15 లో సామ్‌సంగ్ 2 కె ఎం14 లీడ్ ఓ ఎల్ ఈ డి డిస్‌ప్లేను మొదటిసారిగా ఆండ్రాయిడ్‌లో అందిస్తున్నారు. 144 హెర్ట్జ్ అడాప్టివ్ రిఫ్రెష్ రేట్, 6000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో ఇది భారత్‌లోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లే. దాల్బీ విజన్, ట్రిపుల్ లైట్ సెన్సార్లు మరింత సహజమైన విజువల్ అనుభవాన్ని ఇస్తాయి. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జనరల్ 5 ప్రాసెసర్, ఆంట్యూటులో 16 లక్షల ఆరిజినల్ ఓఎస్ 6 తో ఇది 4 మిలియన్ కంటే ఎక్కువ అన్‌టుటు స్కోర్ సాధించింది. 5 సంవత్సరాల ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్స్, 7 సంవత్సరాల సెక్యూరిటీ సపోర్ట్ కలిగిన ఈ ఫోన్ సాఫ్ట్‌వేర్ లాంగ్‌విటీ విశ్వసనీయతను నిర్ధారిస్తుంది. సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ3, 144 ఎఫ్‌పిఎస్ గేమింగ్ అనుభవం, 8కె వేపర్ కూలింగ్ సిస్టమ్, రే ట్రేసింగ్ టెక్నాలజీ వంటి ప్రత్యేకతలతో గేమింగ్ రియలిజమ్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రధాన కెమెరా, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫోటో, 50ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా, 32ఎంపీ ఫ్రంట్ కెమెరాతో ఇది అద్భుతమైన ఫోటోగ్రఫీని అందిస్తుంది. 7000ఎంఏహెచ్ బ్యాటరీ, 100వా ఫ్లాష్‌ఛార్జ్, 40వా వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ కలిగిన ఈ ఫోన్ ఐపీ68, ఐపీ69 రేటింగ్‌లతో వస్తుంది. అల్ఫా, లెజెండ్ ఎడిషన్ రెండు రంగుల్లో ఇది అందుబాటులో ఉంటుంది. 'మేక్ ఇన్ ఇండియా' భాగంగా ఐక్యూ 15, గ్రేటర్ నొయిడాలోని వివో ఫ్యాక్టరీలో తయారవుతుంది.

### సేల్స్‌ఫోర్స్ 'యువఏఐ భారత్'తో 2026లో లక్ష మంది శిక్షణకు ప్రతిజ్ఞ



న్యూఢిల్లీ, నవంబర్ 12, 2025: ప్రపంచంలో అగ్రగామి ఏఐ సిఆర్ఎం సంస్థ సేల్స్‌ఫోర్స్, స్మార్ట్‌బ్రిడ్జ్‌తో కలిసి దేశవ్యాప్త కృత్రిమ మేధస్సు (ఏఐ) నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం 'యువఏఐ భారత్: జెన్‌ఏఐ స్కిల్ క్యాటలిస్ట్'ను ప్రారంభించింది. ఇండియా ఏఐ మిషన్ మరియు ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వశాఖ (మెయిటీ) మద్దతుతో నడిచే ఈ కార్యక్రమం ద్వారా 2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా 1 లక్ష మంది విద్యార్థులు, వృత్తిదారులకు భవిష్యత్-సన్నద్ధ ఏఐ నైపుణ్యాలు అందించనున్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ అభివృద్ధి చేసిన సేల్స్‌ఫోర్స్ తన ఉచిత ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ "ట్రైల్‌హెడ్" ద్వారా ప్రత్యక్ష నిపుణుల సెషన్లు, స్వయం అభ్యాసం కలిపిన పద్ధతిలో ప్రామాణిక శిక్షణ అందిస్తుంది. శిక్షణ పూర్తిచేసిన వారికి ఏఐ ఆధారిత వ్యాపార అనువర్తనాలపై డిజిటల్ సర్టిఫికేట్లు ఇవ్వబడతాయి. ప్రధానంగా రెండో, మూడో శ్రేణి నగరాల్లో ఉన్న విద్యార్థులను "ఏజెంట్‌ఫోర్స్ ఛాంపియన్ లెవెల్" సర్టిఫికేషన్‌కి ఎదిగేలా అవకాశాలు మెరుగుపరిచేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఇదే సమయంలో సేల్స్‌ఫోర్స్ యొక్క ఏజెంటిక్ ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్‌పై నేర్చుకునే అవకాశాలు అందుతాయి. ఇది సంస్థలకు మనిషి ఏఐ శక్తిని జతచేసి అందించే ఆధునిక వ్యవస్థ. ప్రస్తుతం భారత్‌లో 3.9 మిలియన్ ట్రైల్‌బ్లేజర్లు ఉన్న సేల్స్‌ఫోర్స్ సమాజంలో 3000కు పైగా కళాశాలలు ట్రైల్‌హెడ్ ద్వారా విద్యార్థులను శిక్షణ ఇస్తున్నాయి. సేల్స్‌ఫోర్స్ దక్షిణాసియా అధ్యక్షురాలు అరుంధతి భట్టాచార్య పేర్కొంటూ, "భారత్‌లోని ప్రతిభ ప్రపంచ ఏఐ భవిష్యత్తును నిర్మించడానికి కీలకం" అన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ సీఈఓ అమరేంద్ర కటకం, "సేల్స్‌ఫోర్స్, ఇండియా ఏఐతో భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా ప్రాయోగిక, ఉపాధి ప్రధాన ఏఐ నైపుణ్యాలను అందించగలుగుతున్నాం" అని తెలిపారు. "యువఏఐ భారత యువతకు సరైన నైపుణ్యాలు, అవకాశాలతో భవిష్యత్తు రూపకల్పన చేసే వేదిక" అని అన్నారు.

## భారీ లాభాల్లో మార్కెట్ దూసుకెళ్లింది

### భారత్-అమెరికా ఒప్పందం ఆశలు, ఎన్డీయే ఆధిక్యం ఊపు!-ఆసెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు ఎగసి, మదుపర్ల సంపద రూ.5 లక్షల కోట్లు పెరిగింది



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ బలమైన లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో కుదురుతుందన్న అంచనాలు, అలాగే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సానుకూల వ్యాఖ్యలు మార్కెట్‌కు బలాన్నిచ్చాయి. భారత్‌పై సుంకాలు తగ్గించే దిశగా అమెరికా ఆలోచిస్తోందన్న సంకేతాలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. దీనికితోడు అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసే సూచనలు, ప్రపంచ మార్కెట్లలో సానుకూల వాతావరణం భారత బజార్లకు తోడ్పాటయ్యాయి.

దేశీయ రాజకీయ పరిణామాలు కూడా మార్కెట్‌కు మద్దతు ఇచ్చాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ ప్రకారం మరోసారి ఎన్డీయే అధికారం చేపట్టబోతోందన్న అంచనాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం నుంచే లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే దిశగా కదిలింది. ఇంట్రాడేలో 84,652 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన తర్వాత, చివరికి 595 పాయింట్ల లాభంతో 84,466 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 180 పాయింట్ల ఎగసి 25,875 వద్ద స్థిరపడింది.

మదుపర్లకు ఈ సెషన్ సంతోషాన్ని మిగిల్చింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఒక్క రోజులోనే రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.473.6 లక్షల కోట్లకు చేరింది. ముఖ్యంగా ఐటీ, ఆటో రంగాల్లో కొనుగోళ్లు సూచీలకు ఊతమిచ్చాయి. ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు మెరుగైన లాభాలు సాధించగా, టాటా స్టీల్, టాటా మోటార్స్, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు స్వల్ప నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 64.60 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 4,123 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, రూపాయి-డాలర్ మారకం విలువ 88.64గా నమోదైంది.

## జియోహాట్‌స్టార్‌లో గ్లోబ్ట్రాటర్ ప్రథమ చూపు లాంచ్




నవంబర్ 15న జియోహాట్‌స్టార్ ప్రత్యేకంగా ఎస్-ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్-అడ్వెంచర్ గ్లోబ్ట్రాటర్ యొక్క ప్రథమ చూపు, టీజర్ లాంచ్ ను లైవ్ ప్రసారం చేస్తుంది. ఈ గ్రాండ్ ఈవెంట్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది, ఇక్కడ 50,000 పైగా అభిమానులు పాల్గొననున్నారు. భారతదేశంలో ఎప్పటిలాగే అతిపెద్ద 130 %ఇ% 100 అడుగులు స్క్రీన్ పై టీజర్ మరియు ఫస్ట్ లుక్ ప్రదర్శన కానుంది.

ఈ వేడుకలో శ్రుతి హాసన్, డివైన్ ల ప్రత్యేక పాట ప్రదర్శన, మహేష్ బాబు క్యారెక్టర్ టీజర్ ఆవిష్కరణ, అద్భుతమైన ఫైరీవర్క్స్ షో ఉంటాయి. టీజర్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంటుంది, అందువల్ల దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ ప్రత్యేక క్షణాన్ని అనుభవించవచ్చు. ఎస్ఎస్ రాజమౌళి ఈ లాంచ్ ద్వారా ప్రేక్షకులతో నేరుగా అనుసంధానం సాధించవచ్చని తెలిపారు. మహేష్ బాబు అభిమానులు ఇంటి నుంచి చరిత్రలో భాగంగా ఉండగలుగుతారని పేర్కొన్నారు. జియోహాట్‌స్టార్ భారతదేశంలో లైవ్ ఈవెంట్స్ ను రియల్ టైమ్ లో అందించడంలో విశిష్ట స్థానాన్ని సంపాదించింది, సాంస్కృతిక, వినోద, భావోద్వేగాలను కలిపి ప్రేక్షకులను అనుసంధానిస్తుంది. కోల్డ్‌ప్లే యొక్క అద్భుతమైన ప్రదర్శనను లక్షలాది స్క్రీన్‌లకు తీసుకురావడం నుండి లాల్‌బాగ్చా రాజా యొక్క దివ్య వైభవాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం వరకు, జియోహాట్‌స్టార్ భారతదేశం ప్రత్యక్ష కార్యక్రమాలను ఎలా అనుభవిస్తుందో నిరంతరం పునర్నిర్వచించింది. ప్రతి మైలురాయితో, సంస్కృతి, వినోదం మరియు భావోద్వేగాలను మునుపెన్నడూ లేని విధంగా మిళితం చేస్తూ - ప్రేక్షకులను నిజ సమయంలో ఏకం చేసే క్షణాలకు నిలయంగా ప్లాట్‌ఫామ్ తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

## సైబర్ బీమా వ్యాపారంలో రెండు రెట్లు వృద్ధి లక్ష్యంగా పెట్టుకున్న టాటా ఏఐజీ

టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సైబర్ బీమా వ్యాపారాన్ని రెండింతలు పెంచాలని 2028 ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ప్రారంభించిన "సైబర్ ఎడ్జ్" ఉత్పత్తి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, పెద్ద సంస్థలను సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనలు వంటి ముప్పుల నుంచి రక్షిస్తుంది. ఈ ఉత్పత్తి ద్వారా రాబోయే మూడు సంవత్సరాలలో సైబర్ బీమా వారి మొత్తం ప్రీమియం 25% వరకు ఉండనుందని కంపెనీ అంచనా వేసింది.

గత గణాంకాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో సైబర్ నేరాలు అత్యధికంగా నమోదయ్యాయి. 2024లో 6.2 మిలియన్లకు పైగా మాల్వేర్ గుర్తింపులు, 17,500 రాన్సమ్‌వేర్ ఘటనలు చోటుచేసుకున్నాయి. డేటా ఉల్లంఘనల సగటు ఖర్చు ₹19.5 కోట్లకు చేరింది. ఈ సమస్య ప్రధానంగా ఫార్మాస్యూటికల్స్, ఐటీ/ఐటిఇఎస్, బిఎఫ్ఎస్ఐ, తయారీ రంగాలకు చెందిన డిజిటల్ వ్యాపారాలపై ప్రభావం చూపింది.

సైబర్ ఎడ్జ్ ద్వారా వ్యాపారాలు ఫోరెన్సిక్ పరిశోధనలు, డేటా పునరుద్ధరణ, చట్టపరమైన మద్దతు, నెట్‌వర్క్ అంతరాయం, లాభం/నికర నష్టం భరణ వంటి సేవలను పొందగలవు. ప్రారంభ 24 గంటల ఫస్ట్ రెస్పాన్స్, బ్లాకింగ్ రికవరీ, విస్తృత కంప్యూటర్ సిస్టమ్ రక్షణ, మల్టీమీడియా బాధ్యత వంటి ప్రయోజనాలు కూడా అందించబడతాయి. ఈ విధంగా టాటా ఏఐజీ, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వ్యాపారాలను సైబర్ ప్రమాదాల నుంచి స్థిరపరచడానికి, వేగవంతంగా కోలుకోవడానికి, నమ్మకమైన భద్రతా పరిష్కారం అందిస్తుంది. విస్తృత కంప్యూటర్ సిస్టమ్ రక్షణ: బివైఓడి (బ్రింగ్ యువర్ ఓన్ డివైజ్)... ఆపరేషనల్ టెక్నాలజీస్, ఇండస్ట్రియల్ కంట్రోల్, స్కాడా సిస్టమ్‌లను కూడా కవర్ చేస్తుంది. నెట్‌వర్క్ అంతరాయం: సంఘటన జరిగిన తర్వాత 120 రోజుల వరకు అంతరాయాలను కవర్ చేస్తుంది, వీటిలో తగ్గింపు ఖర్చులు ఉంటాయి. విస్తరించిన బీమా చేసిన ఈవెంట్‌లు: భద్రత, సిస్టమ్ వైఫల్యాలు, స్వచ్ఛంద/నియంత్రణ షట్‌డౌన్ లు ఓఎస్‌పి సంబంధిత సంఘటనలు (ఎంపిక చేసుకుంటే) కూడా ఇందులో కలిపి ఉంటాయి. తగ్గింపు - నివారణ: అదనపు ప్రీమియం లేకుండా నష్ట నివారణ సేవలను అందిస్తుంది. మల్టీమీడియా బాధ్యత: వెబ్‌సైట్‌లు సోషల్ మీడియాలో షేర్ చేయబడిన కంటెంట్ బాధ్యతలను కవర్ చేస్తుంది.

రతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తూనే ఉన్న పరిస్థితుల్లో, ఏఐజీ సైబర్‌ఎడ్జ్ సాంకేతికత-నమ్మకం అంచున తనను తాను స్థిరపరచుకుంది. సైబర్ భద్రతను ప్రమాదం నుంచి స్థితిస్థాపక ప్రయోజనంగా మార్చడానికి వ్యాపారాలకు సహాయపడుతుంది.

## ఐస్ మేక్ క్యూ్యతీ ఆర్థిక ప్రదర్శన లాభపరిణామం



ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ రెండవ త్రైమాసికంలో మంచి ఆదాయం మరియు లాభాన్ని సాధించింది. ఆర్థిక సంవత్సరం 2వ త్రైమాసికం 26లో ఆపరేషన్ల ఆదాయం స్వతంత్ర ₹148.70 కోట్లకు చేరింది, గత సంవత్సరం ఇదే త్రైమాసికానికి పోలిస్తే 47 శాతం వృద్ధి, గత త్రైమాసికానికి పోలిస్తే 33 శాతం వృద్ధి. లాభం పన్ను ముందు ₹1.97 కోట్లుగా, నికర లాభం ₹1.45 కోట్లుగా నమోదైంది, ఇది గత త్రైమాసిక నష్టాన్ని తిరిగి లాభంగా మార్చింది. కంపెనీ సమగ్ర ప్రదర్శనలో కూడా ఆదాయం ₹147.49 కోట్లకు చేరింది, పిబిటి ₹2.77 కోట్లుగా, పిఏటి ₹2.02 కోట్లుగా ఉండగా, ఇది గత త్రైమాసిక నష్టానికి భిన్నంగా ఉంది. ఈ వృద్ధి ప్రధానంగా మార్కెట్ డిమాండ్ పెరుగుదల, ఆపరేషన్ల క్రమపద్ధతుల మరియు కస్టమర్-కేంద్రీకృత వ్యూహాల వల్ల సాధ్యమైంది. భవిష్యత్తు కోసం కంపెనీ అంచనాలు కూడా సానుకూలంగా ఉన్నాయి. ఆహార పరిశ్రమ, పాల ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్, కోల్డ్ చైన్ లోజిస్టిక్స్ మరియు ప్రాసెస్ ఇండస్ట్రీల విస్తరణ వల్ల డిమాండ్ బలంగా ఉండనుంది. ఐస్ మేక్ తన ఉత్పత్తి సామర్థ్యాలు, మార్కెట్ వ్యాప్తి మరియు కస్టమర్ సేవలను బలోపేతం చేసుకుంటూ దీర్ఘకాలిక వృద్ధిని సాధించడానికి ప్రయత్నిస్తుంది. లిచైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చంద్రకాంత్ పి పటేల్ మాట్లాడుతూలి "మా ప్రధాన వ్యాపార విభాగాలలో మెరుగైన మార్కెట్ ట్రాక్షన్ ద్వారా బలమైన రికవరీని రెండవ త్రైమాసికం ప్రతిబింబిస్తుంది. మా విస్తరణ వ్యూహం ద్వారా రాబోయే త్రైమాసికాల్లో లాభదాయక వృద్ధిని అందించగలమని మేము నమ్మకంగా ఉన్నాము.

సుమారు ₹160+ కోట్ల బలమైన ఆర్డర్ బుక్, విస్తరిస్తున్న ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో మరియు స్పష్టమైన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌తో, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఆరోగ్య సంరక్షణ , లాజిస్టిక్స్ రంగాలలో శీతలీకరణ మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చటానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

## భారతదేశం ప్రణాళికలు కు ముందస్తు పొగా హాని తగ్గింపు

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ధూమపానం 1.1 బిలియన్ల మందిని ప్రభావితం చేస్తోంది. దీని కారణంగా ప్రతి సంవత్సరం 80 లక్షల మందికి పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 2060 వరకు హాని తగ్గింపు విధానాలను అమలు చేస్తే ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల మందికి పైగా ప్రాణాలను కాపాడవచ్చని నివేదిక సూచిస్తోంది. భారతదేశంలో 21.8 శాతం వయోజనులు ధూమపానం చేస్తున్నందున, సుమారు 8 మిలియన్ల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది.

నివేదికలో సాంప్రదాయ నియంత్రణ విధానాలు మరియు శాస్త్రీయ ఆధారిత ప్రత్యామ్నాయాలను కలిసి ఉపయోగించాల్సిందిగా చెప్పబడింది. కేవలం నిషేధాలు కాకుండా, తక్కువ ప్రమాదం కలిగిన ఉత్పత్తులను చట్టపరంగా గుర్తించి, వాటిని అందుబాటులో ఉంచడం ముఖ్యమని వెల్లడించబడింది. ఈ విధానం మరణాలను 25%-%50 శాతం వరకు తగ్గించగలదని సూచించబడింది.

ప్రధానంగా మధ్య వయస్సు, వృద్ధ వర్గాలలో ధూమపానం అధికంగా ఉన్నందున, ఈ వ్యూహం వారికి అత్యంత ప్రయోజనాన్ని ఇస్తుందని నిపుణులు చెప్పారు. యువతను రక్షించడానికి వయస్సు ధృవీకరణ, బాధ్యతాయుతమైన మార్కెటింగ్, ఉత్పత్తి నాణ్యత, భద్రత ప్రమాణాలను పాటించడం అత్యవసరమని వివరించారు.

ధూమపానం మానేయడం, ఆరోగ్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, పన్ను విధానం ద్వారా తక్కువ ప్రమాద ఉత్పత్తులను ప్రోత్సహించడం కూడా ముఖ్యమని నివేదిక సూచించింది. సరైన విధానాలు, సాక్ష్యాలు, ప్రస్తుత ఆధునిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా భారతదేశం లక్షలాది ప్రజల ప్రాణాలను కాపాడగలదని స్పష్టమైంది.



## అడ్వెంట్ హోటల్స్ ఇండియా న్యూ షేర్ల జాబితా



ముంబైలో కేంద్రంగా ఉన్న అడ్వెంట్ హోటల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తన ఈక్విటీ షేర్లను నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు బీఎస్ఇలో జాబితా చేసేందుకు ప్రకటించింది. కంపెనీ లగ్జరీ మరియు అప్‌స్కేల్ హోటల్ రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటూ, రెండు ప్రధాన హోటల్స్ (గ్లోలో 313-కీ, ముంబైలో 171-కీ) ఆపరేట్ చేస్తోంది, మరియు 5 ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయి. భవిష్యత్ ఫైసికల్ ప్లాన్ల ద్వారా 3,100 కీలు వరకు విస్తరిస్తూ, ఈబిట్డీఏని ₹1,200 కోటి మించి తీసుకువెళ్ళాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రూప్ తో భాగస్వామ్యంతో ఢిల్లీ, ముంబైలో కొత్త హోటల్స్ నిర్మాణం జరుగుతోంది. అదనంగా, సాహర్ ప్రాంతంలో ది1.50 మిలియన్ చ.అ. విలువ గల హాస్పిటాలిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయనున్నారు. ఈ జాబితా కంపెనీకి ఆర్థిక స్థిరత్వం, పాలనా బలాన్ని పెంపొందిస్తూ, దీర్ఘకాలిక విలువ సృష్టించడానికి దోహదపడుతుంది.

అడ్వెంట్ హోటల్స్ ఇండియా ఇప్పటికే గ్లోలో గ్రాండ్ హయాత్ మరియు ముంబైలో హిల్టన్ వంటి ప్రసిద్ధ బ్రాండ్లతో భాగస్వామ్యం చేస్తోంది. కొత్త ప్రాజెక్టుల ద్వారా కంపెనీ భారతదేశంలోని ప్రధాన నగరాల లోగుట్టు లగ్జరీ హోటల్ మార్కెట్‌లో తన స్థానం మరింత బలపరుస్తుంది. ఈ వ్యూహాత్మక అభివృద్ధి ద్వారా కంపెనీ భవిష్యత్ ఆదాయం మరియు లాభం వృద్ధి సాధించడమే లక్ష్యం. కంపెనీ తన విస్తరణలో జాయింట్ వెంచర్లు మరియు భాగస్వామ్యాలను ప్రధానంగా ఉపయోగిస్తోంది. ఉదాహరణకు, ఢిల్లీ ఎయిర్‌సిటీలో స్ట్. రిజిస్ మరియు మరియట్ మర్కీస్ హోటల్స్ ప్రెస్టీజ్ గ్రూప్ తో కలిసి అభివృద్ధి చేస్తున్నారు. అలాగే, వోర్లి, బికెసిలో వాల్డోర్ఫ్ ఆస్టోరియా మరియు హిల్టన్ హోటల్స్ నిర్మాణం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆర్థిక సంవత్సరం27 నుండి ఆర్థిక సంవత్సరం32 మధ్య పూర్తయ్యే అవకాశం ఉంది. సాహర్, అంధేరి ఈస్ట్ ప్రాంతంలోని ది5.4 ఎకరాల భూమిని ఆధారంగా ఒక హాస్పిటాలిటీ-కేంద్రీకృత సమగ్ర ప్రాజెక్ట్ (ది₹4,500 కోటి జిడివి) నిర్మించనున్నారు. ఇది అడ్వెంట్ మరియు ప్రెస్టీజ్ గ్రూప్ సమాన భాగస్వామ్యంతో జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా కంపెనీ రియల్ ఎస్టేట్ మరియు హాస్పిటాలిటీ రంగంలో దీర్ఘకాలిక స్థిరమైన విలువను సృష్టించగలదని భావిస్తున్నారు.

## భారత్‌కు స్ట్రోక్ తర్వాత రోబోటిక్ పునరావాసం అవసరం



భారతదేశంలో స్ట్రోక్ అనంతరం పునరావాసం అత్యవసరంగా మారిందని 50కుపైగా న్యూరాలజీ, న్యూరోసర్జరీ నిపుణులు హైదరాబాద్‌లో నిర్వహించిన శాస్త్రీయ సమావేశంలో ఏకగ్రీవంగా పేర్కొన్నారు. "అడ్వాన్స్ రోబోటిక్స్ ఇన్ రిహాబ్ అండ్ రికవరీ" అనే అంశంపై జరిగిన ఈ సమావేశంలో, ఆసుపత్రి చికిత్స పూర్తయిన తర్వాత పునరావాసం లోపం రోగుల జీవన నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని చెప్పారు. రోబోటిక్ పునరావాసం ద్వారా క్రమబద్ధమైన, ఖచ్చితమైన శిక్షణతో మెదడు న్యూరోప్లాస్టిసిటీ పెరిగి త్వరితగతిన కోలుకోవడం సాధ్యమవుతుందని వైద్యులు వివరించారు. హైటెక్ పరికరాలతో, కృత్రిమ మేధస్సు ఆధారిత ఎక్సోస్కెలిటన్లు, మోషన్ ట్రాకింగ్ సిస్టమ్లతో రోగులు వేగంగా కోలుకుంటారని, ఇది వైద్యులు, కుటుంబాలకు సమయ, ధనసేవింగ్స్ కలిగిస్తుందని నిపుణులు అన్నారు. పునరావాసం ఐచ్ఛికం కాదని, అది జీవిత నాణ్యతను తిరిగి ఇచ్చే దశ అని స్పష్టంచేశారు. బీమా పరిరక్షణ, వైద్య పాఠ్యాంశాల్లో ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ (పిఎంఆర్) చేర్పు, మరియు ఆసుపత్రుల నుండి పునరావాస కేంద్రాలకు సులభ మార్పిడి అవసరమని నిపుణులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యరంగం యొక్క భవిష్యత్తు కేవలం ప్రాణరక్షణలో కాదు, జీవన పునరుద్ధరణలో ఉందని సమావేశం ముగింపులో వైద్యులు ఏకమై తెలిపారు.

### మ్యూచువల్ ఫండ్లు ఐపీఓల్లో ₹8,752 కోట్లు పెట్టుబడి-చిన్న క్యాప్‌లపై దృష్టి



వెంటూరా సంస్థ నివేదిక ప్రకారం, సెప్టెంబర్ 2025 త్రైమాసికంలో భారత మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ కొత్తగా లిస్టయిన కంపెనీలలో సుమారు ₹8,752 కోట్ల పెట్టుబడులు పెట్టింది. వీటిలో చాలా కంపెనీలు చిన్న క్యాప్ విభాగంలో ఉండగా, ఒక్కటి మాత్రమే మధ్యస్థ క్యాప్‌గా గుర్తించబడింది. ఇది చిన్న, వేగంగా పెరుగుతున్న వ్యాపారాలపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని సూచిస్తోంది. కొత్త ఐపీఓలలో అంథెం బయోసైన్సెస్, ఆదిత్య ఇన్ఫోటెక్, జేఎస్డబ్ల్యూ సిమెంట్, అర్బన్ కంపెనీ, బ్లూస్టోన్ జ్యువెలరీ వంటి సంస్థలు ఉన్నాయి. వెంటూరా అంచనా ప్రకారం తొమ్మిది మధ్యస్థ క్యాప్ సంస్థలు పెద్ద క్యాప్‌లుగా, ఆరు చిన్న క్యాప్ సంస్థలు మధ్యస్థ క్యాప్‌లుగా ఎదగవచ్చని పేర్కొంది. మార్కెట్ పరంగా, సెప్టెంబర్ త్రైమాసికంలో నిఫ్టీ 50 సూచీ 3.6% తగ్గగా, మధ్యస్థ మరియు చిన్న క్యాప్ సూచీలు 4.1% మరియు 4.6% తగ్గాయి. విదేశీ పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐ) ₹7,662 కోట్లు విక్రయించగా, దేశీయ పెట్టుబడిదారులు (డిఐఐ) ₹22,111 కోట్లు పెట్టుబడి చేశారు. అదే సమయంలో ఈక్విటీ పథకాల్లో ₹1.06 లక్షల కోట్లు, హైబ్రిడ్ పథకాల్లో ₹45,570 కోట్లు ఇన్ఫ్లో నమోదయ్యాయి. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) నెలవారీ ప్రవాహం ₹29,361 కోట్లకు చేరి చరిత్రాత్మక గరిష్ఠాన్ని తాకింది. చిన్న మరియు మధ్యస్థ క్యాప్ పథకాల వృద్ధి రేటు తక్కువైనప్పటికీ, మ్యూచువల్ ఫండ్ రంగం మొత్తంగా స్థిరమైన పెట్టుబడి ఉత్సాహాన్ని కొనసాగిస్తోంది.

### రణవీర్ సింగ్ పరిచయం చేసిన "రంగీలా" ఇండియన్ వోడ్కా




ముంబై, నవంబర్ 11, 2025: అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిల్లర్స్ లిమిటెడ్ (ఎబిడి)కి చెందిన సూపర్ ప్రీమియం స్పిరిట్స్ విభాగం ఎబిడి మాస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్. కొత్తగా దేశీయంగా రూపొందించిన లి"రంగీలా కాంటెంపరరీ ఇండియన్ వోడ్కా"లిను ఆవిష్కరించింది. ఈ బ్రాండ్‌ను బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ సహ-వ్యవస్థాపకుడు మరియు క్రియేటివ్ పార్ట్నర్‌గా సృష్టించగా, భారతీయ రంగుల వైవిధ్యం, భావోద్వేగాలను ప్రతిబింబించే విధంగా రూపుదిద్దుకుంది. మూడు దశల డిస్టిలేషన్, ప్లాటినం చిల్-ఫిల్టర్ టెక్నిక్‌తో తయారైన ఈ వోడ్కా మృదుత్వం, రుచితో ప్రత్యేకతను కలిగించింది. "రంగీలా" బ్రాండ్ ధైర్యం, వ్యక్తిత్వం, ఉత్సాహం, మరియు సినీ స్ఫూర్తిని ప్రతినిధ్యం చేస్తుందని రణవీర్ సింగ్ తెలిపారు. ఏబీడీ మాస్ట్రో మేనేజింగ్ డైరెక్టర్ బిక్రమ్ బాసు మాట్లాడుతూ, "భారతీయ సంస్కృతికి నూతన రూపం ఇచ్చే వోడ్కా ఇదిబీ నాణ్యత, డిజైన్, కమ్యూనికేషన్ అన్నింటిలో కొత్తదనం ఉంటుంది" అని అన్నారు. "రంగీలా" సాదా షాట్‌గా గానీ, నూతన కాక్‌టెయిల్స్‌లో గానీ తగిన సమతౌల్యాన్ని ఇస్తుంది ం బాంద్రా బార్బీ (కాస్మోపాలిటన్), ఆజ్ బ్లూ హై పాని (బ్లూ లాగూన్), లాటే లగ్ గయా (ఎస్ప్రెస్సో మార్టిని) వంటి పానీయాలకు సరైన ఎంపికగా నిలుస్తుంది. ఈ వోడ్కా ప్రస్తుతానికి మహారాష్ట్రలో ₹2,400 (750మి.లీ.) ధరకు లభిస్తోంది, త్వరలో గోవా, పశ్చిమ బెంగాల్ మరియు ఉత్తర భారత మార్కెట్లలో అందుబాటులోకి రానుంది.

### టెక్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్‌లో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్‌కు యూఫ్లెక్స్ మద్దతు

న్యూ ఢిల్లీ, నవంబర్ 11, 2025: భారతదేశపు అతిపెద్ద మల్టీనేషనల్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ సంస్థ యూఫ్లెక్స్ లిమిటెడ్ టెక్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్ 2025 మూడవ సీజన్‌లో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ జట్టుకు స్పాన్సర్‌గా చేరిందని ప్రకటించింది. ప్రపంచంలోని తొలి మరియు ఏకైక జట్టు ఆధారిత ప్రొఫెషనల్ చెస్ లీగ్‌గా గుర్తింపు పొందిన ఈ పోటీలో, టీసీకే ఇప్పటికే వరుసగా రెండు సార్లు ఛాంపియన్ టైటిల్ గెలుచుకుంది. ఈ సీజన్‌లో జట్టులో ఐకాన్ ప్లేయర్‌గా గ్రాండ్‌మాస్టర్ అలిరెజా ఫిరూజ్జా కొనసాగుతుండగా, చైనా స్టార్ వీ యీ, భారత గ్రాండ్‌మాస్టర్ విధిత్ గుజరాతి, మాజీ మహిళా ప్రపంచ ఛాంపియన్ అలెగ్జాండ్రా కోస్టెన్యుక్, చైనా గ్రాండ్‌మాస్టర్ జు జినర్, మరియు ఫ్రాన్స్ యువ ప్రతిభ మార్క్'ఆండ్రియా మౌరిజ్జీ లు జట్టులో ఉన్నారు. నెదర్లాండ్స్ గ్రాండ్‌మాస్టర్ లూక్ వాన్ వెలీ మళ్లీ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. భాగస్వామ్యంగా యూఫ్లెక్స్ బ్రాండింగ్ టీసీకే ఆటగాళ్ల జెర్సీలపై కనిపించనుంది. యూఫ్లెక్స్ గ్లోబల్ ఆపరేషన్స్ డైరెక్టర్ అపూర్వశ్రీ చతుర్వేది మాట్లాడుతూ, "చెస్ యువతలో ఆలోచనా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచే క్రీడ. మేము క్రికెట్, ఫుట్‌బాల్ వంటి విభిన్న క్రీడలను ప్రోత్సహించినట్లే, ఇప్పుడు భారత గ్లోబల్ ఐడెంటిటీని ప్రతిబింబించే చెస్‌ను కూడా మద్దతు ఇస్తున్నాం" అన్నారు. టీసీకే సీఈఓ ఆకాశ్ ప్రేమ్‌సేన్ మాట్లాడుతూ, "మూడో సీజన్‌లో మేము మళ్లీ విజేతగా నిలవాలని ఆశిస్తున్నాం. యూఫ్లెక్స్ వంటి ప్రేరణాత్మక భాగస్వామ్యంతో మరింత మంది అభిమానులను చెస్ వైపు ఆకర్షించగలమని నమ్ముతున్నాం" అని అన్నారు. గ్లోబల్ చెస్ లీగ్ భారత చెస్ ప్రపంచానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తోందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

### 2026 ఇండియా స్కిల్స్ రిపోర్ట్: 56.35% ఉపాధి సామర్థ్యం




న్యూ ఢిల్లీ, నవంబర్ 11, 2025: ఇటిఎస్, సిఐఐ, ఎఐసిటిఇ, ఎఐయు మరియు ట్యాగ్ చేయబడింది కలిసి విడుదల చేసిన 2026 ఇండియా స్కిల్స్ రిపోర్ట్ ప్రకారం, భారత ఉపాధి సామర్థ్యం 2025 లో 54.81% నుండి 2026 లో 56.35%కి పెరిగింది. ఇది భారతాన్ని గ్లోబల్ టాలెంట్ పవర్హౌస్‌గా నిలిపే దిశగా కీలక సంకేతం. ఈ వృద్ధి ప్రధానంగా ఎఐ వాడకం, డిజిటల్ నైపుణ్యం మరియు అంతర్జాతీయ కర్మాచార్య మొబిలిటీ వల్ల సాధన అయ్యింది. నిర్మల్ సింగ్, సిఇఓ, వీబాక్స్ ఇటిఎస్, పేర్కొన్నారు: "ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2026 సూచిస్తున్నది, భారత్ స్కేలు, నైపుణ్యం, టెక్నాలజీ కలయికలో గ్లోబల్ టాలెంట్ కోసం కేంద్ర బిందువుగా ఉంది. ఎఐ-ఇంటిగ్రేటెడ్ స్కిల్లింగ్ మరియు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు దేశాన్ని ప్రపంచ నైపుణ్య ఆధిపత్యంలో స్థిరపరుస్తాయి." ముఖ్య హైలైట్స్: దేశంలోని మొత్తం ఉపాధి సామర్థ్యం 46.2% నుండి 56.3%కి పెరిగిందిబీ భారతదేశం ప్రపంచ ఎఐ టాలెంట్‌లో 16% భాగస్వామ్యం కలిగి ఉంది, 2027 వరకు 1.25 మిలియన్ల ప్రొఫెషనల్స్ ఉంటారని అంచనాబీ 90% పైగా ఉద్యోగులు జెనరేటివ్ ఎఐ సాధనాలను వాడుతున్నారుబీ గిగ్ మరియు ఫ్రీలాన్స్ వర్క్‌ఫోర్స్ 2030 నాటికి 23.5 మిలియన్లకు చేరనుందిబీ టెక్నాలజీ, బిఎఫ్ఎస్ఐ, తయారీ, రీన్యూయబుల్ ఎనర్జీ, హెల్త్‌కేర్ రంగాలు ముఖ్యమైన స్కిల్ డిమాండ్ కలిగినవిబీ ఎఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్‌సెక్యూరిటీ టాప్ స్కిల్స్. అత్యధిక ఉపాధి సామర్థ్యం కలిగిన రాష్ట్రాలు: ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక. ఈ 13వ సంచిక, 100,000 పైగా అభ్యర్థుల గ్లోబల్ ఎంప్లాయబిలిటీ టెస్ట్ డేటా మరియు 7 పరిశ్రమల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా తయారైంది.

"పని యొక్క భవిష్యత్తు: గిగ్ వర్క్‌ఫోర్స్, ఫ్రీలాన్సింగ్, AI- సప్లిమెంటెటెడ్ వర్క్‌ఫోర్స్, రిమోట్ వర్క్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్."



"కవిత్వం హృదయ భాష."

సిల్వియా ప్లాత్



"కళా స్వేచ్ఛ మానవ హక్కు"

బెంజమిన్ ఫ్రాంక్లిన్



"ప్రేమతో రాసిన పద్యం శాశ్వతం అవుతుంది."

ఎమిలి డికిన్సన్



# పేలుళ్ల బాధితులకు ప్రధాని పరామర్శ

● ఢిల్లీ పేలుడు కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం ● ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్
● భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ఆస్పత్రికి ప్రధాని ● పేలుడు వెనుక జైషే మహ్మద్ ఉన్నట్టు అనుమానాలు
● ఎఫ్ఎస్ఎల్ పేలుడుకు కారణంగా నిర్ధారణ ● ఎన్డిఏ ఆధారంగా మృతుల పోస్టుమార్టం పూర్తి





న్యూఢిల్లీ : ఢిల్లీ పేలుడు వెనుకున్న కుట్రదారులను ప్రధాని నరేంద్ర మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కుట్రదారులను వదిలిపెట్టే సమస్యే లేదని, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే 'లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ (ఎల్ఎన్‌జేపీ) ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ తరువాత ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సీనియర్ అధికారులు, వైద్యులు బాధితుల పరిస్థితిని, అందిస్తున్న చికిత్స వివరాలను ప్రధానికి వివరించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉండగా ఈ పేలుడు జరిగింది. దీనితో ఆయన ఈ పేలుడుకు కారణమైన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ రోజు నేను చాలా బరువైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన భయంకరమైన ఘటన అందరినీ తీవ్రంగా బాధపెట్టింది. బాధిత కుటుంబాల బాధను నేను అర్థం చేసుకున్నాను. ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టం. బాధ్యులను చట్టం ముందు నిలబెడతాం" అని గట్టిగా హెచ్చరించారు.సోమవారం సాయంత్రం రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో హ్యూందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది మరణించగా, ఇంకా అనేక మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధితులను పరామర్శించారు. కాగా, బాధితులు ఉన్న ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రి చుట్టూ భద్రతాదళాలను మోహరించారు. అయితే ఢిల్లీ పేలుడు బాధితుల ప్రాథమిక పోస్టుమార్టం రిపోర్టుల్లో కీలక విషయాలు బయటకు వచ్చాయి. పేలుడు ధాటికి చాలా మంది ఎముకలు విరిగిపోవడం, తలకు గాయాలు, ఊపిరితిత్తులు, చెవులు పాడయ్యాయని, చివరికి కడుపులోని పేగులు కూడా పగిలిపోయాయని పోస్టుమార్టంలో ఉంది. అంతేకాదు తీవ్రమైన రక్తస్రావంతో మరణాలు సంభవించాయని, 'పేలుడు ధాటికి శరీర భాగాలు చెల్లాచెదురుగా పడినట్లు' అందులో పేర్కొన్నారు. మరోవైపు బుధవారం తెల్లవారుజామున ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)- కారు పేలుడుకు కారణమని భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఉన్ నబీ తల్లి డీఎన్ఏను సేకరించింది.ఢిల్లీ కారు పేలుడు వెనుక జైషే మహ్మద్ హస్తం ఉందనే అనుమానాలు ఉన్నాయి. అందుకే దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సమగ్ర దర్యాప్తు కోసం ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. కాగా, ఢిల్లీ పేలుడుపై చర్చించడానికి ప్రధాని మోదీ భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశానికి అధ్యక్షత వహించనున్నారు.పేలుడు వెనుకున్న కుట్రదారులను ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కుట్రదారులను వదిలిపెట్టే సమస్యే లేదని, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ రోజు నేను చాలా బరువైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన భయంకరమైన ఘటన అందరినీ తీవ్రంగా బాధపెట్టింది. బాధిత కుటుంబాల బాధను నేను అర్థం చేసుకున్నాను. ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టం. బాధ్యులను చట్టం ముందు నిలబెడతాం" అని గట్టిగా హెచ్చరించారు.ఈ తరువాత ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో కారు పేలుడు జరిగింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా, ఇంకా చాలా మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధితులను పరామర్శించారు. కాగా, బాధితులు ఉన్న ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రి చుట్టూ భద్రతాదళాలను మోహరించారు.

**26/11 తరహా దాడులకు కుట్ర :** ఢిల్లీ పేలుడు ఘటన వెనుకున్న ఉగ్రవాదుల పెద్ద కుట్ర ఉందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తవ్వే కొద్దీ ఘటనకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ, వెంటనే ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులు త్వరగా ఉగ్రవాదులు 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు పథక రచన చేసినట్లు తెలుస్తోంది.మరోవైపు బుధవారం తెల్లవారుజామున ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)- కారు పేలుడుకు కారణమని భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఉన్ నబీ తల్లి డీఎన్ఏను సేకరించింది. అయితే ఢిల్లీ పేలుడు బాధితుల ప్రాథమిక పోస్టుమార్టం రిపోర్టుల్లో కీలక విషయాలు బయటకు వచ్చాయి. ఉగ్రవాదుల ఎజెండాలో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

## నిర్మలా సీతారామన్ సంతకం ఫోర్జరీ

●రూ.99 లక్షలు బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు
●సైబర్ దోపిడీ వెనక విదేశీ లింకులున్నట్లు అనుమానాలు



ఢిల్లీ: డిజిటల్ అరెస్ట్ .. ఈ మధ్య సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పంథా. కేసుల్లో ఇరుక్కున్నారంటూ అమాయకులను భయపెట్టి, ఒత్తిడికి గురిచేస్తారు. దాన్ని ఆసరాగా తీసుకుని ఆ తర్వాత డబ్బులు దండుకుంటారు. తాజాగా పుణెకు చెందిన ఓ రిటైర్డ్ ఎల్ఐసీ అధికారిణిని సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరిట మోసగించి.. రూ.99 లక్షలు దోచుకున్నారు. ఇందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పుణెకు చెందిన 62 ఏళ్ల రిటైర్డ్ ఎల్ఐసీ అధికారిణికి ఇటీవల డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీకి ప్రాతినిధ్యం వహిస్తున్నానని పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి నుంచి కాల్ వచ్చింది. ఆమె ఆధార్-లింక్డ్ మొబైల్ నంబర్ను మోసపూరిత లావాదేవీల కోసం దుర్వినియోగం చేశారని అతడు పేర్కొన్నాడు.కొద్దిసేపటికి ఓ దుండగుడు తనను తాను జార్జ్ మాథ్యూ అనే సీనియర్ పోలీసు అధికారిగా పరిచయం చేసుకుంటూ.. ఆమెకు వీడియో కాల్ చేశాడు. మోసపూరిత లావాదేవీల నేపథ్యంలో ఆమెపై మనీలాండరింగ్ కేసు నమోదు చేశామని.. బ్యాంక్ ఖాతాలను కూడా స్తంభింపజేస్తామని హెచ్చరించాడు. ఈ నేరాలకు గాను కేంద్ర ఆర్థికశాఖ నుంచి అరెస్టు వారెంట్ జారీ అయినట్లు పేర్కొంటూ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నకిలీ సంతకమున్న వారెంట్ ను పంపాడు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడినందుకు డిజిటల్ అరెస్టు చేశామని.. వాట్సప్ కాల్ను కట్ చేయకుండా దర్యాప్తు అధికారి నిఘాలో ఉండాలని షరతు విధించాడు.

**ఎర్రకోట వద్ద రెక్కీ.. రిపబ్లిక్ డే టార్గెట్: పేలుడు ఘటనలో మరిన్ని వివరాలు..!**
ధ్రువీకరణ కోసం ఆమె వద్ద ఉన్న నిధులన్నింటినీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాలకు బదిలీ చేయాలని ఆదేశించాడు. లేదంటే ఈ కేసులో శిక్ష పడుతుందని బెదిరించడంతో ఆందోళన చెందిన వృద్ధురాలు.. అతడు చెప్పినట్లుగా వివిధ ఖాతాలకు రూ.99 లక్షలను బదిలీ చేసింది. తర్వాత అతడిని సంప్రదించడానికి ప్రయత్నించగా.. స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయానని గ్రహించి పుణె సిటీ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. డబ్బు బదిలీ చేసిన బ్యాంకు ఖాతాలను గుర్తించామని.. వాటిని బ్లాక్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇటీవల ముంబయిలో వెలుగులోకి వచ్చిన రూ.58 కోట్ల డిజిటల్ అరెస్ట్ మోసం కేసులో విదేశీ లింకులు బయటపడినట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం వెల్లడించింది. ఈ కేసులో హాంకాంగ్, చైనా, ఇండోనేసియాతో సంబంధాలున్న అంతర్జాతీయ నెట్వర్క్ను కనుగొన్నట్లు తెలిపింది. దేశంలో అతిపెద్ద డిజిటల్ స్కామ్లలో ఒకటైన ఈ కేసులో సైబర్ మోసగాళ్లు ఈడీ అధికారులుగా నటిస్తూ.. ముంబయికి చెందిన వ్యాపారవేత్త నుండి రూ.58 కోట్లు దోచుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



# 26/11 తరహా కుట్రకు ప్లాన్

● ఎర్రకోట పేలుడుకు 200 ఐఈడీల వినియోగం ● దేశ రాజధానిపై పెద్ద కుట్ర భగ్నం ● తవ్వే కొద్దీ వెలుగులోకి సంచలన విషయాలు ● పాక్ ఆధారిత ఉగ్ర ముఠా జైషే మహ్మద్ సంబంధాలు ● ఫోరెన్సిక్ పరీక్షల్లో కొత్త ఆధారాలు లభ్యం

న్యూఢిల్లీ : ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన వెనుక ఉగ్రవాదుల పెద్ద కుట్ర బయటపడుతోంది. దర్యాప్తు అధికారులు తవ్వే కొద్దీ ఘటనకు సంబంధించిన సంచలన వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదులు 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు పథక రచన చేసినట్లు తేలింది. వారి లక్ష్యంలో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి ప్రముఖ కట్టడాలు కూడా ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే పలు అనుమానితులను, నిందితులను విచారించిన అధికారులు, వారివద్ద నుంచి కీలకమైన సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. దాడి వెనుక పాక్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. వైద్యుల టెర్రర్ మాడ్యూల్గా పిలుస్తున్న ఈ గ్రూప్ ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా విధ్వంసకర దాడులకు సిద్ధమవుతోందని అధికార వర్గాలు తెలిపాయి.

200 ఐఈడీల తయారీ- భారీ బాంబు కుట్ర :దర్యాప్తు సంస్థల వివరాల ప్రకారం, టెర్రర్ మాడ్యూల్ జనవరి నెల నుంచే పథకం ప్రకారం పనిచేస్తోంది. అత్యంత శక్తివంతమైన సుమారు 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తేలింది. వీటిని ఉపయోగించి ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాలతో పాటు రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద భారీ పేలుళ్లకు పన్నాగం పన్నారు. ఈ ఉగ్రవాద ముఠా కేవలం రాజధానికే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా వరుస దాడులకు సిద్ధమవుతోందని సమాచారం.

2900 కిలోల పేలుడు పదార్థాల స్వాధీనం : టెర్రర్ మాడ్యూల్ నెట్వర్క్పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా చేసిన ఆపరేషన్లో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వంటివి సీజ్ చేశారు. ఈ పరిమాణం ద్వారా ఉగ్రవాదులు పెద్ద స్థాయిలో దాడులకు సిద్ధమైనట్లు స్పష్టమవుతోంది.ఎర్రకోట సమీపంలో పేలుడు జరిగిన ప్రదేశం నుంచి ఫోరెన్సిక్ నిపుణులు సుమారు 40 నమూనాలను సేకరించారు. వాటి విశ్లేషణలో అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు లభించాయని, అదనంగా మరొక అత్యంత శక్తిమంతమైన పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి.

ఎన్ఐఏ దర్యాప్తు- అన్ని కోణాల్లో విచారణ : ఢిల్లీ పేలుడు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ స్వీకరించింది. ఇందుకోసం 10 మంది అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు వివరాలను సేకరించి, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తోంది. నిందితుల ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఫండింగ్ మూలాలు, వారిని వెనకనుంచి నడిపిస్తున్న మాస్టర్మైండ్ గురించిన వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇంటెలిజెన్స్ బూరోతో ఎన్ఐఏ చర్చలు : ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు వేగం పెంచేందుకు బుధవారం సాయంత్రం ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్, ఎన్ఐఏ డీజీ మధ్య కీలక భేటీ జరగనుంది. ఉగ్రవాద నెట్వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించిన దృష్ట్యా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధక చర్యలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు కేసు కేవలం ఒకే ఘటన కాకుండా, పెద్ద కుట్రలో భాగమని విచారణ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## మావాళ్లు ప్రతిభావంతులు కారు

● అందుకే విదేశీ ఉద్యోగుల అవసరం ఉంది
● హెచ్1బీ వీసా సంస్కరణలపై మాట మార్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్




వాసింగ్టన్ : హెచ్-1బీ వీసా విధానాలను కఠినతరం చేస్తూ వస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్వరం మార్చారు. హెచ్-1బీ సంస్కరణలను సమర్థిస్తూ, అమెరికాలో అనుకున్న స్థాయిలో ప్రతిభావంతులు లేరని చెప్పారు. అందకే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను అమెరికాకు తీసుకురావడం కోసం విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అవసరమేనని అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలి. సరైన శిక్షణ లేకుండా తయారీ, రక్షణ రంగాల్లోని ముఖ్యమైన స్థానాల్లో నిరుద్యోగ అమెరికన్లను నియమించుకోలేం. రక్షణ రంగానికి చెందిన జార్జియాలోని ఓ ఫ్యాక్టరీ నుంచి పెద్ద మొత్తంలో విదేశీ కార్మికులను తొలగించడం వల్ల ఉత్పత్తుల తయారీలో సంక్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంది. అమెరికన్ కార్మికుల వేతనాలను పెంచడానికి మద్దతిస్తాం. దేశంలో పారిశ్రామిక, సాంకేతిక రంగాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే విదేశీ ప్రతిభను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. దక్షిణ కొరియా నుంచి వచ్చిన కార్మికులు బ్యాటరీలను తయారుచేయడంలో చాలా ప్రతిభ కలిగి ఉంటారు. అటువంటి పరిశ్రమలకు ప్రత్యేక నైపుణ్యం అవసరం. శిక్షణ లేని, దీర్ఘకాలిక నిరుద్యోగ కార్మికులతో ఆ స్థానాలను భర్తీ చేయలేం' అని ట్రంప్ స్పష్టం చేశారు. 1990లో ప్రారంభమైన వీసా కార్యక్రమాన్ని అమెరికాలో కొరత ఉన్న రంగాల్లో ఉన్నత విద్యావంతులు, నిపుణులైన విదేశీ నిపుణులను నియమించుకోవడానికి తీసుకువచ్చారు. అయితే ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హెచ్-1బీ వీసా విధానంపై కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. హెచ్-1బీ వీసా రుసుము ఇప్పటివరకు దాదాపు రూ.1 లక్ష నుంచి రూ.6 లక్షల మధ్యే ఉండేది. కానీ ఇప్పుడు ఏకంగా దానిని రూ.88 లక్షలకు పెంచింది ట్రంప్ సర్కార్. ఆ తర్వాత కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులకు మాత్రమే వార్షిక రుసుము లక్ష డాలర్లు ఉంటుందని వైట్హౌస్ క్లారిటీ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న వీసా హోల్డర్లకు లేదా పునరుద్ధరణలకు ఈ ఫీజు పెంపు ఉండబోదని తెలిపింది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాలు ఉన్నవారు భారత్ లేదా విదేశాలను సందర్శించేవారు అమెరికాకు ఆందోళనతో తిరిగి రావాల్సిన పనిలేదని చెప్పింది.ముఖ్యంగా ఈ వీసా కార్యక్రమం కింద భారత్కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతూ, వేలాది మంది నిపుణులను అమెరికాకు పంపిస్తున్నాయి. ఏడాదికి సుమారుగా 6,50,000 వీసాలను అందిస్తుండగా, మరో 20,000 వీసాలను అమెరికాలో డిగ్రీ పూర్తి చేసిన వారికి అదనంగా కేటాయిస్తారు. అమెరికా ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలు వల్ల అమెరికాలో ట్రంప్పై వ్యతిరేకత, చట్టసభ్యుల నుంచి వస్తున్న డిమాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో తాజాగా హెచ్-1బీ వీసాపై చేసిన వ్యాఖ్యల్లో కొంత మార్పు వచ్చినట్లు తెలుస్తోంది.

# నిఘా వైఫల్యమే పేలుడుకు కారణమా?

● ఢిల్లీలో బ్లాస్ట్ వెనుక ఏం జరిగిందని చర్చోపచర్చలు ●ఉగ్రదాడులకు ఈ దేశం ఇంకా ఓ వేదికగా మారుతున్న తీరు

న్యూఢిల్లీ : ఒక్క బ్లాస్ట్.. ఒకే ఒక్క బ్లాస్ట్.. అమాయక జనం ప్రాణాలు తీసింది. ఉగ్రదాడులకు ఈ దేశం ఇంకా ఓ వేదికేనని చూపింది. మన నిఘా వ్యవస్థలు, భద్రతా దళాల వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఢిల్లీ పేలుడు.. ఇప్పుడో ఎగ్జాంపుల్ కాదు. ముమ్ముందు మనం పసిగట్టేలోపే జరగబోయే ఘోరాలకు ఓ హెచ్చరిక. ఎన్ని స్ట్రైక్స్ చేసినా, ఎన్ని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం చేసినా.. అన్నిసార్లు ఉగ్ర కుట్రలను భగ్నం చేయడంలో మాత్రం.. మన భద్రతా వ్యవస్థలు ఫెయిలవుతున్నాయ్. అసలు.. ఢిల్లీలో బ్లాస్ట్ ఎలా జరిగింది? ఉగ్ర కుట్రని ఎందుకు భగ్నం చేయలేకపోయారు?ఎర్రకోట రక్తం కళ్లజూసింది.. రెడ్ ఫోర్ట్ ముందు నెత్తురు పారింది.. కాళ్లు, చేతులు, తలలు ఎగిరిపడ్డాయ్.. కారులో బాంబ్ బ్లాస్టో ఒక్కసారిగా భయం.. ఎక్కడికక్కడ పరుగులు తీసిన జనం.. పేలుడు ధాటికి 22 వాహనాలు దెబ్బతిన్నాయ్. రెడ్ ఫోర్ట్ మెట్రో స్టేషన్ దగ్గర జనం వణికిపోయారు. ప్రశాంతంగా ఉన్న చాందినీ చౌక్లో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. చాలా ఏళ్ల తర్వాత.. ఢిల్లీని మళ్లీ ఓ బాంబ్ బ్లాస్ట్ భయపెట్టింది. సాక్షాత్తూ దేశ రాజధాని నడిబొడ్డున, రద్దీ ఏరియాలో అది కూడా ఎర్రకోట ముందే.. ఈ బ్లాస్ట్ జరిగింది.ఈ బాంబ్ బ్లాస్ట్ అంతా.. ఓ కారు చుట్టే తిరుగుతోంది. %ఐ%20 కారులో ఈ పేలుడు జరిగింది. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయ్. మొదట కారులో సిఎన్ జి ట్యాంక్ ఏదైనా బ్లాస్ట్ జరిగి ఉంటుందనుకున్నారు. కానీ అక్కడి పరిస్థితులు చూసిన వారికి అది బాంబ్ బ్లాస్ట్ అని తొందరగానే తెలిసిపోయింది. స్పాట్లోనే తొమ్మిది మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయ్. చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు.అయితే నవంబర్ పదో తేదీన రోజంతా ఉమర్ అనుమానాస్పదంగా కనిపించాడు. ఫరీదాబాద్లో అతడి సన్నిహితుల దగ్గర అదే రోజు 2900 కిలోల %×జుణ% మేకింగ్ మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అమ్మోనియం నైట్రేట్, డిటోనేటర్లు, వాకీ టాకీలు, ఓ ఏకే 47, పిస్తోల్, టైమర్స్ లాంటివన్నీ సీజ్ చేశారు. మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు. అందులో నలుగురు డాక్టర్లు ఉన్నారు. దీంతో తన ఉనికి తెలిసిపోతునుకున్నాడో లేదంటే ఎలాగైనా బ్లాస్టింగ్ ప్లాన్ వర్కవుట్ చేసి తీరాలనుకున్నాడో ఏమోగానీ.. ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డట్టుగా అనుమానిస్తున్నారు. పేలుడులో అమ్మోనియం నైట్రేట్ వాడినట్లు చెబుతున్నారు. అందుకే ఇంత తీవ్రత ఉందంటున్నారు ఫోరెన్సిక్ ఎక్స్ పర్ట్స్. డిఎన్ ఏ టెస్టుతో ఉమర్ చనిపోయాడా? లేదా? అనేది నిర్ధారించనున్నారు. ఇప్పటికే.. ఈ కేసుని ఎన్ఐఏకి అప్పగించింది కేంద్రం.ఢిల్లీ బ్లాస్ట్ గేమ్ అంతా ఈ ఐ20 కార్ చుట్టే తిరుగుతోంది. ఈ కారు చాంద్ నీ చౌక్ ఏరియాలో నవంబర్ 10న ఎక్కడెక్కడ తిరిగిందో సీసీ ఫుటేజ్ అంతా బయటికొస్తోంది. ఫరీదాబాద్, బర్దార్ పూర్ టూ చాందినీ చౌక్.. ఇలా బ్లాస్టు కొన్ని గంటల ముందు ఏం జరిగింది.? కారు ఎక్కడెక్కడి నుంచి వచ్చిందన్నది దూద్ కా దూద్.. పానీ కా పానీ మొత్తం తెలిసిపోయింది. పేలుడుకి వాడిన %ఐ%-20 కారు బర్దార్పూర్ నుంచి ఢిల్లీలోకి ఉదయం 8 గంటల 4 నిమిషాలకు ఎంటర్ అయింది. డే అంతా ఢిల్లీలో రకరకాల ఏరియాల్లో చక్కర్లు కొట్టింది.పేలుడు జరిగిన ఏరియాలో పార్కింగ్ ఏరియాలోకి ఐ20 కారు ఎంట్రీ అయింది. ఈ సీసీ ఫుటేజ్లో కారు నడిపే వ్యక్తిని డాక్టర్ ఉమర్గా ఐడెంటిఫై చేశారు. పార్కింగ్ ఏరియాలో సుమారు 3 గంటల పాటు కారు అక్కడే నిలిపి ఉంచారు.పార్కింగ్ ఏరియా నుంచి కారు బయటికి వచ్చింది. సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వైపు వెళ్లింది. అన్ని వాహనాలు ఫాస్ట్ గా వెళ్లినప్పటికీ ఈ కారు మాత్రం చాలా స్లోగా మూవ్ అయింది. బహుశా రెడ్ సిగ్నల్ పడేలా చూసుకుని ఉండొచ్చు. అనుకున్నట్లుగానే రెడ్ ఫోర్ట్ మెట్రో గేట్ నెంబర్ 1 దగ్గర రెడ్ సిగ్నల్ దగ్గర కారు ఆగింది.సిగ్నల్ దగ్గర ఆగిన కారులో ఒక్కసారిగా భారీ పేలుడు. హైడ్రోజన్ బాంబ్ పేలినప్పుడు ఎలాగైతే మష్రూమ్ షేప్ వస్తుందో అలాగే అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. వాహనాల శకలాలు ఎక్కడెక్కడో ఎగిరిపడ్డాయి. ఫైర్ సర్వీసెస్కు కాల్ వచ్చింది. ఏడు ఫైరింజన్లు, 15 అంబులెన్సులు స్పాట్కు చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని అంబులెన్సుల్లో ఎల్ ఎన్ జిపి హాస్పిటల్కు తరలించారు. అరగంట తర్వాత మంటలు అదుపులోకి వచ్చాయి. మొత్తం.. 9 మంది చనిపోయినట్లు ప్రకటించారు. ఎన్ ఎస్ జి, బాంబ్ స్క్వాడ్ ఘటనా స్థలానికి చేరుకున్నాయి. రెడ్ ఫోర్ట్ మెట్రో స్టేషన్ని నవంబర్ 13 వరకు మూసేస్తున్నట్లు ప్రకటించారు. ఇదీ ఓవరాల్ గా నవంబర్ 10న జరిగిన సీక్వెన్స్.ఢిల్లీలో 2011లో చివరిసారిగా బ్లాస్టింగ్ జరిగింది. 14 ఏళ్ల తర్వాత.. మళ్లీ ఇప్పుడు హార్ట్ ఆఫ్ ది సిటీలో.. అది కూడా టూరిస్టులు ఎక్కువగా ఉండే హిస్టారికల్ రెడ్ ఫోర్ట్ ముందు ఆత్మాహుతి దాడి అంటే మాటలు కాదు. తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం మామూలు విషయం కాదు. ఇప్పుడు ఆ రూట్లో సీసీ కెమెరాలన్నీ పరిశీలిస్తున్నారు. రాజధాని ఢిల్లీలో బ్లాస్ట్ తర్వాత.. దేశమంతా హైఅలర్ట్ ప్రకటించారు. నిజానికి కారులో సిఎన జికిట్ బ్లాస్ట్ అయితే మిగతా వాహనాలకు డ్యామేజ్ జరగదు. అంత తీవ్రత ఉండదు. కానీ ఇది అమ్మోనియం నైట్రేట్, డిటోనేటర్లతోనే తీవ్రత ఎక్కువ ఉందంటున్నారు. డాక్టర్ ఉమర్ మహ్మద్ పుల్వామాకు చెందిన వ్యక్తి. ఈ దాడి వెనుక జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ లింకులు ఉన్నాయని అనుమానిస్తున్నారు. కారు లాస్ట్ ఓనర్ పుల్వామాకు చెందిన తారిక్ను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. కారు ముగ్గురి చేతులు మారినా.. ఫస్ట్ ఓనర్ గురుగ్రామ్కు చెందిన సల్మాన్ పేరుపైనే రిజిస్ట్రేషన్ ఉంది. ఆ తర్వాత దేవేందర్ అనే వ్యక్తికి అమ్మాడు. అక్కడి నుంచి తారిఖ్కు చేరింది. దీంతో అందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదే కారులో ఉమర్ సహా మరో ముగ్గురి డెడ్ బాడీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు ఎవరు అన్నది కీలకంగా మారింది. ప్రయాణికులా.. లేదంటే ఇంకెవరు అన్న యాంగిల్ లో ఎంక్వైరీ నడుస్తోంది.ఢిల్లీ బ్లాస్ట్ తర్వాత జరుగుతున్న చర్చ ఒక్కటే. ఎందుకంటే.. ఓ చిన్న కారులో 30 నుంచి 50 కిలోల పేలుడు పదార్థాలు పెట్టుకుని ఢిల్లీ అంతా చక్కర్లు కొడుతుంటే.. ఒక్క చోట కూడా ఎందుకు పట్టుకోలేకపోయారు? కీలక ప్రాంతాల్లో ఎందుకు తనిఖీ చేయలేకపోయారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయ్. ఇది భారత్ని భయపెట్టే ఉగ్ర ప్రయత్నమనుకోవాలా? లేక.. ఉగ్ర కుట్రని పసిగట్టలేని నిఘా వైఫల్యమని ఊరుకోవాలా?ఎవరైనా నేరుగా దాడిచేస్తున్నారంటే.. ఎలాగోలా కష్టపడి దానిని అడ్డుకోవచ్చు. కానీ.. ఇలాంటి ఉగ్రదాడులు ఇంకా జరుగుతున్నాయంటే.. అది కచ్చితంగా నిఘా వైఫల్యమేననే వాదన గట్టిగా వినిపిస్తోంది. అయినా.. ఇండియాకు ఇదేమీ కొత్త కాదు. ఇలాంటి ఇంటలిజెన్స్ ఫెయిల్యూర్స్ గతంలో చాలానే ఉన్నాయ్. పుల్వామా అటాక్ దగ్గర్నుంచి పహల్గామ్ దాకా అన్నీ ఈ కోవలోకే వస్తాయ్. అక్కడక్కడ తనిఖీలు చేయడం, ఏమైనా దొరికితే సీజ్ చేయడం లాంటివి జరుగుతున్నా.. పక్కా నిఘా మాత్రం కొనసాగడం లేదన్నది.. ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన బ్లాస్ట్ చూశాక అర్థమైంది. ఈ పేలుడుతో.. ఉగ్రవాదులు ఎలాంటి సవాల్ విసిరారో అర్థం చేసుకోవచ్చు.మన దగ్గర ఎప్పుడు పేలుడు జరిగినా.. వెంటనే హై అలర్ట్ ప్రకటిస్తారు. అదే పెద్ద విచిత్రం. ఈ అప్రమత్తత.. పేలుడుకు ముందే ఉండి ఉంటే.. ఇలాంటి ఘోరం జరిగేది కాదు కదా. ఇదే అలర్ట్నెస్.. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలపై ఉండి ఉంటే.. చాలా ప్రాణాలు పోకుండా ఉండేవి కదా! నిజానికి.. డాక్టర్ ఉమర్ తప్పించుకు తిరుగుతున్న విషయంపై నిఘా అధికారులు ఢిల్లీ పోలీసులకు ముందే సమాచారం ఇచ్చారని చెబుతున్నారు. ఉమర్ని



పట్టుకోవడంలో ఢిల్లీ పోలీసుల వైఫల్యం ఉందన్న వాదన ఇప్పుడు చర్చకు వస్తోంది. సో.. పోలీసులు, నిఘా వ్యవస్థ మధ్య సమన్వయం లోపించిందనే విషయం అర్థమవుతోంది. ఈమధ్యకాలంలో టెర్రరిస్టుల మోడ్ ఆఫ్ ఆపరేషన్ మారుతోంది. స్లీపర్ సెల్స్ వయా ప్రొఫెషనల్స్ అన్నట్లుగా ఉంది. సమాజంలో డాక్టర్లు, ఇంజనీర్లు.. ఇతర కీలక వృత్తుల్లోనూ చలామణి అవుతూ కనిపిస్తారు. లోపల మాత్రం మరోలా ఉంటోంది. ఫరీదాబాద్లో 2900 కిలోల అమ్మోనియం నైట్రేట్తో దొరికిన నలుగురు డాక్టర్లే ఇందుకు నిదర్శనం. పరిస్థితులు చూస్తుంటే.. ఇంటెలిజెన్స్ ఇంకా అడ్వాన్స్ అవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇల్లీగల్గా రవాణా అయ్యే అమ్మోనియం నైట్రేట్ లాంటి పేలుడు పదార్థాలపై నిఘా మరింత కట్టుదిట్టం కావాల్సిందే. నిజానికి అమ్మోనియం నైట్రేట్ ఫర్టిలైజర్గా పంట మొక్కల పెరుగుదలకు వాడుతారు. దానికి ఫ్యూయెల్ కలిపితే యమ డేంజర్గా మారుతుంది. పవర్ఫుల్ బాంబ్ మెటీరియల్ అవుతుంది. ఒక్క చిన్న ట్రిగ్గర్తో షాక్ వేవ్ మాదిరి ఎక్స్ప్లోడ్ అవుతుంది. అందుకే.. అమ్మోనియం నైట్రేట్ %-% 2012 రూల్స్ని మరింత కఠినతరం చేయాలి. ఫేక్ ఫర్టిలైజర్ ఆర్డర్స్ని ఓ కంట కనిపెట్టాలి. ఎక్కడపడితే అక్కడ ఉండే నిల్వలను గుర్తించాలి.భారత్లో.. రా, ఐబీ, ఎన్ఐఏ, స్టేట్ ఇంటలిజెన్స్ లాంటి కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థలు ఉన్నప్పటికీ.. అప్పుడప్పుడు పేలుళ్లు సంభవిస్తూనే ఉన్నాయ్. ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయ్. కేంద్ర నిఘా ఏజెన్సీలు సేకరించిన సమాచారం, రాష్ట్ర పోలీసులు, స్థానిక భద్రతా దళాల మధ్య సమర్థవంతంగా త్వరితగతిన పంచుకోబడటం, దానిపై చర్యలు తీసుకోవడంలో లోపాలు ఉన్నాయని గతంలో అనేక దాడుల తర్వాత కమిటీలు తెలిపాయ్. కొన్ని ఉగ్రవాద సంస్థలు.. దేశంలోని యువతని ఆకర్షించి, వారిని ఉపయోగించుకోవడం.. నిఘా సంస్థలకు కొత్త సవాలుగా మారింది. దాంతో.. లోకల్ టెర్రర్ నెట్వర్క్ను పసిగట్టడం కష్టమవుతోందనే చర్చ ఉంది. ఇక.. ఉగ్రవాదులు ఎన్క్రిప్టెడ్ కమ్యూనికేషన్స్, డ్రోన్లు, ఐఈడిల తయారీకి సంబంధించిన.. సరికొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. వీటికి దీటుగా.. నిఘా వ్యవస్థ తన టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ చేసుకోవడం సవాలుగా మారుతోంది. ఇక.. నిఘా వ్యవస్థలో.. క్షేత్ర స్థాయిలో కీలక సమాచారాన్ని సేకరించే.. హ్యూమన్ ఇంటలిజెన్స్ సిబ్బంది కొరత, సరైన ట్రైనింగ్ లేకపోవడం లాంటి లోపాలు కూడా ఉన్నాయనే విమర్శలున్నాయ్.క్షేత్ర స్థాయిలో తనిఖీలు లేకపోవడం కూడా ఇలాంటి దాడులకు కారణంగా కనిపిస్తోంది. రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, బస్టాండ్ల లాంటి రద్దీ ప్రదేశాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తత, తనిఖీ పద్ధతుల్లో లోపాలు ఉండటం కూడా కారణమంటున్నారు. మరోవైపు భద్రత, నిఘా వ్యవస్థలకు అవసరమైన నిధులు, అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు సమయానికి అందట్లేదనే చర్చ ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. దేశంలో నిఘా వైఫల్యం అనేది.. వివిధ స్థాయిల్లో జరుగుతోంది. సమన్వయం లేకపోవడం ఆపరేషన్ ఫెయిల్యూర్ల కారణంగా.. ఇలాంటి ఉగ్రదాడులు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఢిల్లీలో పేలుడుకు సంబంధించి.. త్వరలోనే దర్యాప్తు సంస్థల నుంచి మరిన్ని వివరాలు వెల్లడయ్యాకే.. దీనికి అసలు కారణమేంటన్న దానిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## గోడి మీడియాను నమ్మొద్దు

### సర్వేలపై తేజస్వి యాదవ్ ధ్వజం



పట్నా: ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై మహాఘట్బంధన్ ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మండిపడ్డారు. 'గోడి మీడియా' చేస్తున్న తప్పుడు సర్వేలు అని ధ్వజమెత్తారు. బుధవారం తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడారు. మంగళవారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఒత్తిడితో ఈ సర్వేలు వచ్చాయన్నారు. 'సర్' సమయంలో గోడి మీడియా బీహార్లోకి ప్రవేశించి చేసిన సర్వేగా పేర్కొన్నారు.నవంబర్ 14న ఫలితాలు మహాఘట్బంధన్కు అనుకూలంగా ఫలితాలు వస్తాయని.. నవంబర్ 18న ప్రమాణస్వీకారం ఉంటుందని తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. రాత్రి 7 గంటలకు పోలింగ్ ముగిస్తే.. అంతక ముందే ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయని.. ఓటింగ్ ముగియకుండానే సర్వేలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మాకు అందుతున్న సమాచారం మేరకు ఫలితాలు మహాఘట్బంధన్కు .



"ప్రతీ వచనం మనసులో పుడుతుంది."
- జార్జ్ ఆర్వెల్



"సాహిత్యం చైతన్యాన్ని కలిగిస్తుంది."
- చింతామణి వీరేశలింగం



"కళ మనిషిని అమరుడిగా చేస్తుంది."
- లియోనార్డో డా విన్సీ

# తొందరపడి ధాన్యం ప్రైవేట్‌లో అమ్ముకోవద్దు

● కొనుగోలు కేంద్రాలలో అమ్మితే రైతులు బెనిఫిట్స్ పొందొచ్చు ● తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కాస్త ఆలస్యమైంది
● ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ● చర్లపల్లి వరి కొనుగోలు కేంద్రంను సందర్శించిన మంత్రి కోమటి రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోళ్లు కొంచెం ఆలస్యమైందని, అందువల్ల రైతులు తొందరపడి ప్రైవేట్ లో అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, హమాలీలతో ముఖాముఖి మాట్లాడారు.

అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గడచిన 20 రోజులు వర్షానికి తడవడం వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయని, దానివల్ల ధాన్యం కొనుగోలు ఆలస్యమైందని, అయితే ప్రస్తుతం పరిస్థితులు బాగున్నందున ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగానే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్, అధికారులతో సమీక్షించి ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. అయితే రైతులు తొందరపడి ప్రైవేట్ లో ధాన్యం అమ్మవద్దని, రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందడంతో పాటు, బోనస్ ని పొందాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలులను వేగవంతం చేసేందుకు రాత్రి, పగలు కష్టపడి పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

నల్గొండ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లెముల తో పాటు, కాలువలు పూర్తి అయితే చుట్టుపక్కల ఉన్న చర్లపల్లి, మర్రిగూడెం ,అన్నేపర్తి, కంచనపల్లి చెరువులను నింపుతామని, తద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, చుట్టుపక్కల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణకు 17 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా దీనిని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. తన హయాంలోనే తీసుకువచ్చిన ఎస్ఎల్బిసి టన్నెల్ దురదృష్టకర సంఘటన వల్ల కూలిపోవడంతో పనులు ఆగిపోయాయని, అయితే తిరిగి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా మాగ్నెటిక్ సర్వేను ప్రారంభించడం జరిగిందని, రెండు సంవత్సరాలలో ఎస్ఎల్ బి సి టన్నెల్ పూర్తయితే ప్రతి సంవత్సరం 2 పంటలకు సాగునీరు అందుతుందని, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డి.ఎస్.ఓ వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

# మియాపూర్ గురునాథ్ చెరువుకు కొత్త శోభ

● ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ● రాష్ట్ర వ్యాప్తంగా చెరువులను సంరక్షించుకోవాలని పిలుపు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలో అతిపెద్ద రిటైల్ రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫారమ్ నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ తన ప్రధాన ఈఎస్జీ కార్యక్రమం 'లేక్స్ ఆఫ్ హ్యాపినెస్' కింద 10వ చెరువు అయిన మియాపూర్ గురునాథ్ చెరువుకు కొత్త శోభను కలిగించారు. ఈ చెరువు పునరుద్ధరణను విజయవంతంగా పూర్తి చేసిన క్రమంలో బుధవారం నాడు శేరిలింగంపల్లి ఎంఎల్ఏ అరికెపూడి గాంధీ ఈ చెరువు లేక్‌ను లాంఛనంగా ప్రారంభించారు. తన నియోజక వర్గ పరిధిలోని చెరువులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా చెరువులను పునరుద్దరించేందుకు ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలన్నారు. మియాపూర్‌లోని 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురునాథ్ చెరువు పూర్తిగా పునరుద్ధరించబడిందన్నారు. వినోదం,సామాజిక కార్యక్రమాల కోసం అధికారికంగా అప్పగించామన్నారు. నీటి కొరత అనేది కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సమస్య కూడా అన్నారు. ఒక చెరువు పునరుజ్జీవం పొందినప్పుడు, అక్కడ జీవం పునరుద్ధరించబడుతుందని తెలిపారు. 'లేక్స్ ఆఫ్ హ్యాపినెస్' ద్వారా కేవలం నీటినే కాదు, ప్రజలకు, ప్రకృతికి, భవిష్యత్ తరాలకు సంతోషం, ఆరోగ్యం, శ్రేయస్సు తిరిగి తీసుకువస్తున్నామని తెలిపారు. 'లేక్స్ ఆఫ్ హ్యాపినెస్' ప్రత్యేకత ఏమిటంటే, ఇది నెక్సస్ వ్యాపార పరిధిని దాటి ఉన్నాయన్నారు.

పునరుద్ధరించిన అనేక చెరువులు నెక్సస్ మాల్స్ ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉన్నాయన్నారు. అవి స్థానికులకు జీవనాధారమైన నీటి వనరులుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. చాలీస్గావ్‌లోని వర్షాభావ ప్రాంతాల రైతు భూముల నుంచి చెన్నై ఆలయాలకు సంబంధించిన పర్యావరణ వ్యవస్థల వరకు, బెంగళూరులోని వన్యప్రాణి మార్గాల వరకు విస్తరించి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ సీఈఓ దలీప్ సేఘల్ మాట్లాడుతూ 2022 నుండి కూడా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న నీటి వనరులను సామూహిక భాగస్వామ్యంతో పునరుద్ధరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2026 ఆర్థిక సంవత్సరంలోపు 15 చెరువులను దత్తత తీసుకుని పునరుద్ధరించాలని చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ మొత్తం 10 చెరువులు పునరుద్ధరించామన్నారు. దీంతో చెరువుల సుందరీకరణ ద్వారా 100 కు పైగా గ్రామాలలో లక్ష మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. హైదరాబాద్ ఈ కార్యక్రమంలో ప్రధాన మైలురాయిగా నిలిచిందన్నారు. ప్రఖ్యాత నీటి సంరక్షణ కార్యకర్తలు ఆనంద్ మల్లిగవాడ్ (లేక్ మాన్ ఆఫ్ ఇండియా), గునవంత్ సోనవనే వంటి నిపుణులతో కలిసి, నెక్సస్ సంప్రదాయ పద్ధతుల ఆధారంగా ప్రకృతి-స్నేహపూర్వక పునరుద్ధరణ సాంకేతికాలు ఉపయోగిస్తోందన్నారు. ఇందులో సిమెంట్, స్టీల్ వాడకాన్ని నివారించడం, బదులుగా డీ-సిల్టింగ్ (చెరువు మట్టిని తొలగించడం), చెరువు లోతు పెంచడం, వృక్షాలు నాటడం, సహజ వర్షపు నీటి ప్రవాహ మార్గాలను పునర్నిర్మించడం వంటి పద్ధతులపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంతో జల్గావ్, చాలీస్గావ్ వంటి వర్షాభావ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు 1.5 రెట్లు పెరిగాయన్నారు. 20 ఎండిపోయిన బావులు తిరిగి నీటితో నిండాయన్నారు. వర్షాకాలం తరువాత వందల ఎకరాల వ్యవసాయ భూములు పునరుద్ధరించబడ్డాయని తెలిపారు. పునరుద్ధరించబడిన చెరువులలో జీవ వైవిధ్యం విస్తరిస్తూ, వలస పక్షులు తిరిగి రావడం, స్థానిక వృక్షజాలం పుష్పించడం జరిగిందన్నారు. ఇప్పుడు కుటుంబాలు సంవత్సరం పొడవునా తాగు నీటిని స్థానికంగానే పొందగలుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ జయేన్ నాయిక్ మాట్లాడుతూ పునరుద్ధరించిన ప్రతి చెరువు మళ్లీ తన సమాజానికి ఉపయోగకరంగా మారిందన్నారు. భూగర్భ జలాలను పునరుద్ధరించడం, పక్షులను ఆకర్షించడం, పంటల ఉత్పత్తిని మెరుగుపరచడం, ప్రజలను ప్రకృతితో మళ్లీ అనుసంధానం చేయడం వంటి అద్భుత ఫలితాలను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

# భారత తొలి కలినరీ ఎక్స్‌పీరియెన్షియల్ టూరిజం యాక్సిలరేటర్

● తెలంగాణలో ప్రారంభంచిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ ● గ్రామీణ మరియు మహిళా పారిశ్రామికవేత్తల వ్యాపార సౌలభ్యంపై దృష్టి

హైదరాబాద్, నవంబర్ 12, 2025: తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ కలినరీ ఎక్స్‌పీరియెన్షియల్ టూరిజం యాక్సిలరేటర్ దేశంలో తొలి ప్రయత్నం. ఇది సంప్రదాయాన్ని, ఆవిష్కరణను, వ్యాపారాన్ని కలిపి ఆహార పర్యాటకాన్ని ఆర్థిక అవకాశంగా మలచే దిశగా మైలురాయి.

ఈ కార్యక్రమానికి జయేష్ రంజన్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (యాటీ సీ), మాట్లాడుతూ "విక్సిత్ భారత్ 2047 దృష్టి ప్రకారం తెలంగాణ దేశ ఆర్థిక వృద్ధిలో 10% వాటా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కలినరీ యాక్సిలరేటర్ ఆ దిశగా పెద్ద అడుగు. ఇది గ్రామీణ ఉపాధి, మహిళా వ్యాపారాలు, కొత్త ఆహార అనుభవాలను ప్రోత్సహిస్తుంది. తెలంగాణ ఆహార సంపదను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం మా లక్ష్యం." అని తెలిపారు.

కలినరీ లౌంజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం, నెదర్లాండ్స్ ఎకోసిస్టమ్ తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, పెట్టుబడిదారులు, చెఫ్స్, గ్రామీణ ఆవిష్కరణ రంగం కలిసి తెలంగాణను ప్రపంచ కలినరీ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కలసి పని చేస్తున్నారన్నారు.

డాక్టర్ ఎడిత్ నార్డ్‌మాన్, ఛైర్‌పర్సన్, నెదర్లాండ్స్ ఇండియా చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రేడ్ మాట్లాడుతూ

ঌ "కలినరీ టూరిజం అనేది పర్యాటక అనుభవం మాత్రమే కాదు, ఇది వ్యవసాయం, ఆవిష్కరణ, వ్యాపారం, సంస్కృతి కలిపిన ఆర్థిక ఇంధనం. తెలంగాణ యొక్క దృష్టి, నెదర్లాండ్స్ యొక్క సస్టైయినబుల్ అగ్రి-ఇన్నోవేషన్ సామర్థ్యాలతో కలిపితే, రెండు దేశాలకు ప్రయోజనం కలిగించే కొత్త విలువ చైన్స్ ఏర్పడతాయి." అని అన్నారు.

"హైదరాబాద్ యునెస్కో సిటి ఆఫ్ గ్యాస్ట్రానమీగా గుర్తింపు పొందిన దేశంలో తొలి నగరం. టిపిఈటిఏ దేశంలో తొలి కలినరీ టూరిజం యాక్సిలరేటర్‌గా, మహిళా మరియు గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుంది. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తున్నాం - పెద్ద ఫారమ్‌లు లేదా ఇంగ్లీష్ డేటా అవసరం లేకుండా పాల్గొనవచ్చు. స్థానిక ఫుడ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కూడా ఈ యాక్సిలరేటర్‌లో పెట్టుబడి పెట్టి, తెలంగాణ కలినరీ వ్యవస్థకు తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వస్తున్నారు." అని చెప్పారు.



ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, పరిశ్రమ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు (క్రాంతి ఐఎఎస్ ఎండి , తెలంగాణ టూరిజం), శోభు యార్లగడ్డ (బాహుబలి నిర్మాత), బీరద్ రాజారాం (యెనెస్కో), హరి వడ్లమాని , సంజయ్ ఆనందరామ్ ), సీత (సిఈఓ ఉయ్ హబ్ ), మరియు ఇతరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో "టెలంగాణ కలినరీ బ్రాండ్ ఐడెంటిటీ టు ది వరల్డ్" అనే ప్యానల్ చర్చలు, ముఖ్య ప్రసంగాలు, మరియు తెలంగాణ ప్రత్యేక వంటకాలతో కూడిన టేస్టింగ్ సెషన్ జరిగాయి

# 25న క్యాన్సర్ అవగాహన ఉచిత ఆరోగ్య సదస్సు

● టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ ● గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పోస్టర్ ఆవిష్కరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహిళా ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ, సంపూర్ణ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ , హైదరాబాద్ జిల్లా కమిటీ యూనియన్ ప్రాంగణంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.

కాగా, తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 25 న మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన మరియు ఉచిత ఆరోగ్య సదస్సును నిర్వహించనున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరిలో ఈ అత్యంత కీలకమైన ఆరోగ్య సమస్యపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమానికి తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారమ్ జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ , కార్యదర్శి కూరాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులు మారమ్ జగదీశ్వర్ మరియు డా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) పోస్టర్ను విడుదల చేసి, జిల్లా కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు.

మారమ్ జగదీశ్వర్ మాట్లాడుతూ, "ఉద్యోగుల సంక్షేమం కోసం టీఎన్జీఓ యూనియన్ నిరంతరం కృషి చేస్తోంది. ముఖ్యంగా, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి నివారించదగిన వ్యాధులపై మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించడం అనేది ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తొలి మెట్టు. టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా కమిటీ కేవలం హక్కుల కోసమే కాకుండా, ఆరోగ్య భద్రత కోసం కూడా పాటుపడటం రాష్ట్రంలోని ఇతర యూనియన్లకు ఆదర్శప్రాయం. ఉద్యోగినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. డా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ, "మహిళా ఉద్యోగులు తమ పని ఒత్తిడిలో వ్యక్తిగత ఆరోగ్యాన్ని, ముఖ్యంగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్లక్ష్యం చేయవద్దు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు. సరైన సమయంలో అవగాహన మరియు స్క్రీనింగ్ ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు.

ఈ అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తూ, ఉద్యోగినులందరూ విధిగా ఈ క్యాంపుకు హాజరు కావాలని" కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ సెంట్రల్ యూనియన్ నుండి ముత్యాల సత్యనారాయణ గౌడ్ (కోశాధికారి), కొండల్ రెడ్డి, ఉమ, శైలజ (సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు) పాల్గొన్నారు. అలాగే, హైదరాబాద్ జిల్లా యూనియన్ నుండి కె. ఆర్. రాజ్ కుమార్ (జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్), ఖాలెద్ అహ్మద్, శంకర్, వైదిక్ శ్రేష్ఠ, శ్రీధర్, ముఖీమ్ ఖురేషీ (జిల్లా ప్రతినిధులు) పలు శాఖల యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సారీ ...తప్పు చేశాను

● ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిశోర్
● ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు
● నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు..
● చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు..
● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తాను చేసిన తప్పులకు సారీ చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిశోర్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. సర్వీసులో ఉండగా వారిపట్ల తాను అనుచితంగా ప్రవర్తించానని, అందుకు చింతిస్తున్నానని వీడియోలో పేర్కొన్నారు. ఆయన వీడియోలో మాట్లాడుతూ.. గతేడాది సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్‌కు గురయ్యాను. ఏం తప్పు చేశాననే అంశంపై తీవ్రంగా ఆలోచించా.. 30 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశా.. నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు.. చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు.. 2000-2004 వరకు గుంటూరు, విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశా.. గుంటూరు, విజయవాడకు చేసిన సేవలు నన్ను హీరోని చేశాయి, కానీ.. ఒక్క తప్పుతో హీరోగా ఉన్న నేను విలన్‌గా మారిపోయి.. సమాజం పెట్టిన టెస్టులో నేను ఫెయిల్ అయ్యాను. తప్పు చేశాననే భావనతోనే విఆర్ఎస్ కు అప్లయ్ చేశాను. 2020లో ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన సమయంలో.. ఏబీ వెంకటేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆఫీస్ నుంచి ఫైల్ వచ్చింది. నాకంటే ఏబీ వెంకటేశ్వరరావు ఐదేళ్ల సీనియర్ ఆఫీసర్.. డీజీపీ ఆఫీస్ ఫైల్ ప్రకారమే .. ఏబీవీపై చర్యలు తీసుకోవచ్చని చెప్పాను. ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో నేను చేసిన తప్పు అర్థమైంది.. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిశోర్ విషయంలోనూ తప్పు జరిగిందంటూ ఏబీ వెంకటేశ్వరరావు, కృష్ణకిశోర్‌కు క్షమాపణలు చెప్పారు.

# వెంకన్న భక్తుల మనోభావాలను మంటగలిపిన వైసీపీ

● కల్తీ నెయ్యిపై సిట్ దర్యాప్తులో వెలుగులోకి కీలక అంశాలు ● మోనో గ్లిసరైడ్ అనే ఎస్టర్
రసాయన పదార్థాలతో నెయ్యి తయారీ : మాజీ మంత్రి ఉమామహేశ్వరరావు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ప్రసాదంలో కల్తీ జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరుగుతున్న సిట్ దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయని ఐదేళ్లలో దాదాపు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని బోలేబాబా ఓర్గానిక్స్, ఏఆర్ శ్రీ వైష్ణవి, మాల్ గంగా డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ కల్తీ నెయ్యిలో పాలు, వెన్నకు బదులుగా మోనో గ్లిసరైడ్ అనే ఎస్టర్ వంటి రసాయనాలు, పామాయిల్ కలిపారని, వాసన, రంగు కోసం వివిధ నూనెలు, రసాయనాలు వాడారని పేర్కొన్నారు. మాజీ ఈవో ధర్మారెడ్డిని సుమారు 10 గంటల పాటు విచారించగా, హైకమాండ్ ఒత్తిడి మేరకే కల్తీ నెయ్యి కొనుగోలు చేశానని అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, అయితే ఆ 'హైకమాండ్' ఎవరనేది మాత్రం వెల్లడి కాలేదని తెలిపారు. ఈ విషయంలో నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, తాడేపల్లి ప్యాలెస్ (జగన్మోహన్ రెడ్డి) అందరూ సిట్ ముందు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ ఖాతాలో రూ.4.69 కోట్లు జమ అయినట్లు సిట్ దర్యాప్తులో తేలిందని, ఈ నిధులు దేనికి ఉపయోగించారో బయటపడాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరాకామణిలో (హుండీ లెక్కింపు) కోట్ల రూపాయల విదేశీ డాలర్ల చోరీ జరిగిందని, విజిలెన్స్ అధికారులు 100 డాలర్లు పట్టుకుంటే, రికార్డుల్లో దానిని 9 డాలర్లుగా చూపించారని ఆరోపించారు. ఈ కేసులో నిందితుడైన సూపర్ వైజర్ రవికుమార్కు రాచమర్యాదలు చేసి 409ఐపీసీ (నమ్మకద్రోహం) కేసు పెట్టకుండా, బెయిలబుల్ సెక్షన్లతో 41%ూ% సీఆర్పీసీ నోటీసు ఇచ్చి విడుదల చేశారని ఆరోపించారు. కోర్టులో నిందితుడు, ఫిర్యాది కలిసి రాజీ పడ్డామని జాయింట్ మెమో ఇచ్చారని, లోక్ అదాలత్లో రాజీ చేయించారని, నిందితుడి కుటుంబ సభ్యులతో స్వామి వారికి బహుమతులు ఇప్పించారని, ఈ దోపిడీ వెనుక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు.వైవీ సుబ్బారెడ్డి, వైఎస్ రాజశేఖర రెడ్డి తోడల్లుడు అని ఆయన హైదరాబాద్లో వందల కోట్ల విలువైన ప్రభుత్వ హౌసింగ్ బోర్డు స్థలాలను కొట్టేసిన కేసుల్లో సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయి అని పేర్కొన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో ఆయన 6ముద్దాయిగా ఉండి, ఈడీ కేసు తర్వాత 5కి ప్రమోషన్ వచ్చిందని విమర్శించారు. దోపిడీ చేసిన వారే స్వామి వారికి బహుమతులు ఇస్తారంటే నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రూల్ నెంబర్ 159 నిబంధనను పాటించకుండా పత్రికా ప్రకటన లేకుండా ఆ బహుమతిని ఆమోదించారని



ఆరోపించారు.నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) రూ. 5 వేలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా చంద్రబాబు నాయుడు పాలనలో భక్తుల విశ్వాసాలు, పవిత్రత కాపాడడానికి ఎన్నో చర్యలు తీసుకున్నారని తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మొదటి, రెండో దశల నిర్మాణం, సిమ్స్, బర్డ్స్ ఆసుపత్రులు, పద్మావతి విశ్వవిద్యాలయం, ఘాట్ రోడ్ల అభివృద్ధి, కాలినడక మార్గం ఆధునీకరణ, తిరుమలలో 24 గంటల విద్యుత్ సరఫరా, వృద్ధులు/దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వంటివి చేశారు. దాంతో పాటు కళ్యాణకట్టలో ఉచితంగా తలనీలాలు ఇచ్చే ఏర్పాట్లు చేశారు. ఆ రోజుల్లో అవినీతి లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. దోపిడీ చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి సహా అందరిని శిక్షించాలని, వారి ఆస్తులను రికవరీ ఆఫ్ రెవెన్యూ యాక్ట్ కింద స్వాధీనం చేసుకుని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తలలు నరుక్కుంటామన్న కరుణాకర్ రెడ్డి తలలు నరుక్కోకుండా స్వామి వారి భక్తులకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ద గ్లోరీ ఆఫ్ వరంగల్ పుస్తకావిష్కరణ

ఆవిష్కరించిన సీఎస్ రామకృష్ణా రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ రచించిన జెవెల్స్ ఆఫ్ అసఫ్ జాహీస్ - ద గ్లోరీ ఆఫ్ వరంగల్ అనే కాఫీ టేబుల్ బుక్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు బుధవారం నాడు ఆవిష్కరించారు. సచివాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక కూడా హాజరయ్యారు. వరంగల్ నగరంలో అస్ఫజాహీల హయాంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వరంగల్ కేంద్రంగా పాలనను చేసిన సుబేదారుల వివరాలు వారి చరిత్రతో కూడిన ఈ కాఫీ టేబుల్ బుక్ చరిత్ర పరిశోధకులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉపయోగపడుతుందని సి.ఎస్ అన్నారు. పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే చారిత్రక అంశాలతో కూడిన ఈ కాఫీ టేబుల్ బుక్ ను వెలువరించడం అభినందనీయమని సి.ఎస్ ప్రశంసించారు. వరంగల్ అంటే... కాకతీయుల పాలన, వేయిస్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే మదికి గుర్తుకు వస్తాయన్నారు. అయితే, వరంగల్ నగరంలో అడుగు పెట్టగానే కాజిపేట నుండి మామునూర్ వరకు నిజాం నవాబులు నిర్మించిన అద్భుతమైన భవనాలు, కాజిపేట రైల్వే స్టేషన్, ప్రస్తుత మిషన్ భగీరథ పథకమైన ఇంటింటికి తాగునీరందించే ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ఎన్నో ఉన్నాయి. వీటితోపాటు వరంగల్ కేంద్రంగా వరంగల్ సుబాహ్ గా అలాగే , ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని కొన్నిప్రాంతాలు ఉండేవని, ఈ వరంగల్ సుబేదారులుగా ఎవరెవరు ఉన్నారు. వారి ప్రత్యేకతలేమిటి, ఈ విషయమై కొన్ని అరుదైన, విశేషాలతోకూడిన సమాచారంతో పాటు నిజాం నిర్మిత హెరిటేజ్ కట్టడాల ఫోటోలతో కలిపి ఈ కాఫీ టేబుల్ బుక్ ఉంటుందన్నారు. ఈ పుస్తకం చరిత్ర అధ్యయన వేత్తలు, విద్యార్థులు, చరిత్రపై ఆసక్తి ఉన్న వారికి ఉపయోగపడుతుందన్నారు.

# 17న పెన్షనర్ల మహాధర్నా

పెన్షనర్ల బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : " ప్రభుత్వ పెన్షనర్లను చంపకండి బతకనీయండి ప్రభుత్వ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించండి పెన్షనర్ల ఆత్మహత్యలు ఆపండి" అని తెలంగాణ ప్రభుత్వ పెన్సన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో నవంబర్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో మహా ధర్నా నిర్వహించి ప్రభుత్వ తీరును ఎండగడతామని హెచ్చరించింది. ఈ మేరకు టీజీపీ జేఏసీ ఛైర్మన్ కే. లక్ష్మయ్య , సెక్రటరీ జనరల్ తులసీ సత్యనారాయణ తదితరులు బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సుమారుగా 9 వేల మంది ఉద్యోగులు రిటైరయి పెన్షనర్లుగా మారారని, వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ రాక పోవడం వల్ల అప్పుల పాలవుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం పెన్షనరీ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పెన్షనర్లకు సంబంధించిన అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా నగదు రహిత వైద్య చికిత్స పద్ధతి అమలు కావడం లేదన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి ఎన్నో సార్లు చెబుతూ వస్తున్నా పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. కనీసం మేము దాచుకున్న జీపీఎఫ్ ఇన్సూరెన్స్ డబ్బు కూడా మాకు ఇవ్వరా అని లక్ష్మయ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో ఛైర్మన్ కే లక్ష్మయ్య తో పాటు అడ్వైజర్ టి సుభాకర్ రావు , కో ఛైర్మన్ పుల్లయ్య, కో ఛైర్మన్ ఎం సూర్యనారాయణ , మోహన్ నారాయణ ,వైస్ ఛైర్మన్ ఎస్.జ్ఞానేశ్వర్ , ఎం నరసింహస్వామి , డిప్యూటీ సెక్రటరీ ఎం వి. నర్సింగరావు , ఫైనాన్స్ సెక్రటరీ బి. ఎన్. వి. వి. కృష్ణ ప్రసాద్ , అసిస్టెంట్ సెక్రటరీ వి .బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజ్యోతి కేంద్రాన్ని త్వరలో ప్రారంభించాలి

● సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తా
● రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
● అమరజ్యోతి కేంద్రాన్ని సందర్శించిన చిన్నారెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌లో రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని త్వరలో కలిసి విజ్ఞప్తి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. బుధవారం అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని చిన్నారెడ్డి సందర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన 1969 తొలి దశ, 2000 - 14 మలి దశ ఉద్యమకారుల స్మారకం కోసం నిర్మించిన అమర జ్యోతి కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని చిన్నారెడ్డి తెలిపారు. అమర జ్యోతి కేంద్రాన్ని ప్రజల సందర్శనం కోసం వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంగణంలో భారీ సమావేశ మందిరం, క్యాంటీన్, విశాలమైన ప్రదేశం, ఎస్కాలెటర్స్ ఉండటాన్ని చిన్నారెడ్డి గమనించారు. అమర వీరుల స్మారక కేంద్రం నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిన ప్రముఖ శిల్పి ఎం. వీ. రమణా రెడ్డి అమర జ్యోతి ప్రాంగణాన్ని దగ్గర ఉండి చిన్నారెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# టీటీడీ కల్తీ నెయ్యి కేసు...



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలెబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది.




# భాగస్వామ్య సదస్సుకు ముస్తాబైన సాగర తీరం

**14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు - ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**

**ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు - రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో 410 ఒప్పందాలు**

**7.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా - ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సిర్మా ఎస్జీఎస్**

**కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో 5వసారి 'భాగస్వామ్య సదస్సు'కు విశాఖ నగరం సిద్ధమవుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేవలం ఒకసారి సదస్సు నిర్వహించగా, క్షేత్రస్థాయిలో గ్రౌండింగ్ చేసి ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమలు 6-8 శాతం కూడా లేవు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గతంలోలా కాకుండా ప్రతి ఒప్పందం క్షేత్రస్థాయిలో కార్యాచరణకు వచ్చేలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. 'టెక్నాలజీ ట్రస్ట్ అండ్ ట్రేడ్ - నావిగేటింగ్ ది న్యూ జియో ఎకనామిక్ ఆర్డర్' అనే థీమ్తో ఈ నెల 14, 15 తేదీల్లో సదస్సు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**



విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో చర్చించే అంశాలను ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ సెషన్లు.. 5 కంట్రీ సెషన్లు నిర్వహించనుంది. వివిధ దేశాల ప్రతినిధులు, పలు ప్రముఖ కంపెనీల సీఎక్స్వోలు, ఆర్థిక నిపుణులు అందులో పాల్గొననున్నారు. వివిధ దేశాల్లో వాణిజ్యానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వివిధ విభాగాలకు సంబంధించి 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వాటి ద్వారా సుమారు రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని అంచనా.

### ప్రపంచ ప్రతినిధుల రాక..

రెండు రోజులపాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ సెషన్లు, ఐదు కంట్రీ సెషన్లు నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉండే ప్రముఖ కంపెనీల సి ఎక్స్ ఓలు, ఆర్థిక నిపుణులు సైతం హాజరు కానున్నారు. దాదాపు 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వీటి ద్వారా పది లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఒక అంచనా. ఇదే విషయంపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ పెట్టుబడుల ద్వారా ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ కార్యరూపం దాల్చుతుందని అభిప్రాయపడ్డారు నారా లోకేష్. ఏపీకి పరిశ్రమల ద్వారా పన్నుల ఆదాయం లభించనుంది. ఆపై పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరగనుంది.

### కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం..

ఈ పెట్టుబడుల సదస్సుకు కేంద్ర ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంది. విశాఖ వేదికగా రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, అశ్విని వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్ లు హాజరు కానున్నారు. 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన ఎనిమిది మంది స్పీకర్లు ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. 82 ప్రాజెక్టులకు సంబంధించి శంకుస్థాపనలు చేయనున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సు వేదికగా కీలక నిర్ణయాలు ఉండబోతున్నాయి.



### గత ఆరు నెలలుగా సన్నాహాలు..

వాస్తవానికి విశాఖలో పెట్టుబడుల సదస్సు పెట్టాలని ఆరు నెలల కిందట నిర్ణయించారు. గత ఏడాది దావోస్ పెట్టుబడుల సదస్సుకు వెళ్లారు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం లోకేష్ లతో కూడిన బృందం. అయితే అప్పట్లో ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదు. ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలిశారు. వారితో చాలా విషయాలను చర్చించారు. అప్పుడే విశాఖ పెట్టుబడుల సదస్సుకు ఆలోచన చేశారు. గత ఏడాదిగా దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా జరిగింది. ఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సుకు సైతం చంద్రబాబు హాజరయ్యారు. అయితే గత ఆరు నెలలుగా దేశీయ, విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలుస్తూ వచ్చారు. వారంతా ఈ సదస్సుకు రానున్నారు. అయితే ఇది ఏపీ అభివృద్ధికి గేమ్ చేంజర్ గా నిలుస్తుందని భావిస్తున్నారు.

### గతానికి, ఇప్పటికీ వ్యత్యాసం ఇదే:

గతంలో జరిగిన సదస్సులకు, తాజాగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సుకు ఓ వ్యత్యాసం ఉంది. సదస్సుకంటే ముందే పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఏం కావాలో అన్నింటినీ సమకూర్చేలాకసరత్తు జరిగింది. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి. ఏపీఐఐసీఆధ్వర్యంలో 'ల్యాండ్బ్యాంక్' ఏర్పాటు చేసి తక్కువ ధరకు భూములు కేటాయిస్తున్నారు. ఆర్సెలార్ మిత్తల్, ఎన్టీపీసీ, గూగుల్, సిఫీ, టీసీఎస్, కొన్ని ఐటీ కంపెనీలకు భూ కేటాయింపులు వేగంగా పూర్తిచేశారు. ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రకటించడంతోపాటు, జీఎస్టీపైనా ప్రభుత్వ వాటాను రాయితీగా ఇస్తున్నారు. కొత్త రహదారులు, పోర్టులు, ఎయిర్పోర్టులకు పచ్చజెండా ఊపారు.

### సమీపిస్తున్న సమయం, సిద్ధమవుతున్న సాగరతీరం:

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 14, 15న భారీస్థాయిలో తలపెట్టిన 'భాగస్వామ్య సదస్సు' నిర్వహణకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు వేగవంతం చేసింది. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ అనుకూలమైన రాష్ట్రమని పేర్కొంటూ నగరంలో పలు చోట్ల హోర్డింగులు ఏర్పాటు చేశారు. సదస్సు గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వాటిపై క్యూఆర్ కోడ్లు ముద్రించారు.

### 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' నినాదం

'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పుతీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్వేగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి.

**గొట్టిపాటి నాగేశ్వరరావు**
**ఏపి ప్రధాన బ్యూరో ప్రతినిధి - ఒంగోలు**



## చంద్రబాబు వరుస భేటీలు షురూ




బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**నవంబర్ 13, గురువారం :**

గురువారం విశాఖలోని నొవటెల్లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియా - యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టెనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

**నవంబర్ 14, శుక్రవారం :**

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిధులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రైడ్' సెషన్ జరగనుంది. మధ్యా హ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంట ిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్లో పాల్గొంటారు.

**నవంబర్ 15, శనివారం**

సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్బెర్గ్ మీడియా ఇంటరాక్షన్లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బ్రహెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటియిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు. లిరూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :లి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది

## పెట్టుబడులు ఎందుకు పెట్టాలంటే

ఈజ్ ఆఫ్ డూయింగ్', 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' బిజినెస్లలో రాష్ట్రం ముందంజలో ఉంది. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్కు సోలార్, విండ్, పంప్డ్స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీలో టాటా, నవయుగ వంటి పెద్ద కంపెనీలు ఇప్పటికే రూ.3.50 లక్షల కోట్లు పెట్టు బడులు పెట్టాయి. సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకునే పరిశ్రమలు గ్రౌండ్ అయ్యేలోగా 'పోలవరం' పూర్తిచేసి నీటిని అందించనున్నారు. లాజిస్టిక్స్ రంగంలో పోర్టులు, ఎయిర్పోర్టులు ప్రధానం.

**పోర్టులు అందుబాటులోకి తెచ్చేలా అడుగులు**

రాష్ట్రంలో ప్రస్తుతం విశాఖ, గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ మేజర్ పోర్టులు ఉన్నాయి. నూతన పెట్టుబడులతో పరిశ్రమలు పూర్తయ్యేనాటికి మూలపట్నం, రామాయపట్నం, మచిలీపట్నం,



కాకినాడ డీప్ వాటర్ యాంకరేజ్ పోర్టులు అందుబాటులోకి తెచ్చేలా అడుగులు వేస్తున్నారు. రూ.70,000 కోట్లతో రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. అందులో అమరావతి రింగ్రోడ్డు, అమరావతి-బెంగళూరు, అమరావతి-హైదరాబాద్ ఎక్స్ప్రెస్వే ఉన్నాయి. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్లకు ప్రధాని మోదీ ఇటీవల రూ.5000 కోట్లు ప్రకటించారుసదస్సు అయ్యాక మరిన్ని పెట్టుబడులు: సదస్సు కంటే ముందే పరిశ్రమలకు ఏం కావాలో ప్రభుత్వం సమకూర్చుతోందని రుషికొండ ఐటీ హిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ ఒ.నరేష్కుమార్ తెలిపారు. తక్కువ ధరలకు భూములు ఇచ్చి ఆహ్వానిస్తోందని అలానే ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ వస్తే చదరపు అడుగుకు రూ.2000 సబ్సిడీ ప్రకటించిందని తెలిపారు. ఈ సదస్సు అయ్యాక ప్రోత్సాహకాలు, రాయితీలు తెలుసుకుని మరిన్ని పెట్టుబడులొస్తాయని వివరించారు.



# పాక్‌లో లంక జట్టుకు కఠిన భద్రత



పాకిస్థాన్లో పర్యటిస్తున్న శ్రీలంక క్రికెట్ జట్టుకు భద్రతను భారీగా పెంచారు. దేశంలో ఇటీవల వరుసగా ఉగ్రవాద దాడులు జరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఆటగాళ్ల భద్రతను పర్యవేక్షించేందుకు పాకిస్థాన్ ఆర్మీ, పారామిలటరీ రేంజర్లను సైతం రంగంలోకి దించింది.పీసీబీ ఛైర్మన్గా, దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న మొహ్సిన్ నఖ్వీ.. శ్రీలంక జట్టు సభ్యులను స్వయంగా కలిసి వారికి పూర్తిస్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. “మీ భద్రతకు ఎలాంటి ఢోకా ఉండదు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం” అని ఆయన శ్రీలంక ఆటగాళ్లకు భరోసా ఇచ్చారు.నిన్న ఇస్లామాబాద్లోని ఓ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వెలుపల జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. అదే సమయంలో ఉత్తర పాకిస్థాన్లోని వానా ప్రాంతంలో ఉన్న కేడెట్ కాలేజీపై ఉగ్రవాదులు దాడికి యత్నించగా, భద్రతా దళాలు దానిని విఫలం చేసి 300 మంది విద్యార్థులను సురక్షితంగా తరలించాయి. భద్రతా దళాలు వేగంగా స్పందించకపోయి ఉంటే పెషావర్ పాఠశాలపై జరిగిన దాడి వంటి మరో ఘోర విషాదం జరిగి ఉండేదని సమాచార శాఖ మంత్రి అతా తరార్ అన్నారు. పాకిస్థాన్లో దాడులకు తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు ఆఫ్ఘనిస్థాన్ భూభాగాన్ని వాడుకుంటున్నారని పాక్ పరోక్షంగా ఆరోపించింది.

2009లో లంక జట్టు బస్సుపై దాడి : 2009 మార్చిలో లాహోర్లోని గడాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక జట్టు బస్సుపై టీటీపీ ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ భయానక ఘటన తర్వాత దాదాపు 10 ఏళ్ల పాటు పాకిస్థాన్లో అంతర్జాతీయ క్రికెట్ నిలిచిపోయింది. మళ్లీ ఇన్నాళ్లకు అంతర్జాతీయ జట్లు వస్తున్న తరుణంలో భద్రతా సమస్యలు తలెత్తకుండా పీసీబీ జాగ్రత్తలు తీసుకుంటోంది. అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం” అని ఆయన శ్రీలంక ఆటగాళ్లకు భరోసా ఇచ్చారు.నిన్న ఇస్లామాబాద్లోని ఓ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వెలుపల జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. అదే సమయంలో ఉత్తర పాకిస్థాన్లోని వానా ప్రాంతంలో ఉన్న కేడెట్ కాలేజీపై ఉగ్రవాదులు దాడికి యత్నించగా, భద్రతా దళాలు దానిని విఫలం చేసి 300 మంది విద్యార్థులను సురక్షితంగా మూడేళ్ల క్రితం కూడా ఉగ్రదాడి జరగవచ్చున్న నిఘా వర్గాల హెచ్చరికలతో న్యూజిలాండ్ జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే పర్యటనను రద్దు చేసుకుని స్వదేశానికి తిరిగి వెళ్లింది.ప్రస్తుత పర్యటనలో భాగంగా శ్రీలంక జట్టు రావల్పిండిలో మూడు వన్డేలు ఆడనుంది. అనంతరం నవంబర్ 17 నుంచి 29 వరకు జింబాబ్వేతో కలిసి టీ20 ట్రై సిరీస్లో పాల్గొంటుంది.

# రషీద్ ఖాన్ రెండో వివాహం వెల్లడింపు

“ఖాన్ ఛారిటీ ఫౌండేషన్” ప్రారంభోత్సవానికి హాజరైన ఒక మహిళతో కలిసి ఉన్న ఫోటోలు వైరల్ కావడంతో స్టార్ ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ ఇటీవల చర్చనీయాంశంగా మారాడు. ఈ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అయిన తర్వాత, చాలా మంది క్రికెట్ అభిమానులు ఆ మహిళల గుర్తింపు గురించి ఆసక్తిగా ఆలోచించారు.ఊహాగానాలు పెరుగుతున్నాయి మరియు రషీద్ ఖాన్ తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో మొత్తం విషయం చుట్టూ ఉన్న గాలిని క్లియర్ చేశారు. తన పోస్ట్‌లో, ఇది తన రెండవ వివాహం అని ధృవీకరించాడు. “ఆగస్టు 2, 2025న, నేను నా జీవితంలో ఒక కొత్త మరియు అర్థవంతమైన అధ్యాయాన్ని ప్రారంభించాను. నేను నా నిక్కాను పూర్తి చేసుకున్నాను మరియు నేను ఎల్లప్పుడూ ఆశించే ప్రేమ, శాంతి మరియు భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే స్త్రీని వివాహం చేసుకున్నాను. నేను ఇటీవల నా భార్యను ఒక ఛారిటీ కార్యక్రమానికి తీసుకెళ్లాను మరియు చాలా సరళమైన దాని నుండి ఊహలు చేయడాన్ని చూడటం దురదృష్టకరం. నిజం సూటిగా ఉంటుంది, ఆమె నా భార్య, మరియు మేము దాచడానికి ఏమీ లేకుండా కలిసి ఉన్నాము. దయ, మద్దతు మరియు అవగాహన చూపిన ప్రతి ఒక్కరికీ, ధన్యవాదాలు, ”అని రషీద్ ఖాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఆఫ్ఘన్ స్పిన్నర్ ఈ సంవత్సరం ఆగస్టు 2న రెండవసారి వివాహం చేసుకున్నాడు. అతని మొదటి వివాహం గత సంవత్సరం అక్టోబర్‌లో జరిగింది. రషీద్ ముగ్గురు సోదరులు అమీర్ ఖలీల్, జకీవుల్లా మరియు రజా ఖాన్ కూడా అదే రోజున వివాహం చేసుకున్నారు. ఈ వేడుక కాబూల్‌లోని ఇంపీరియల్ కాంటినెంటల్ హోటల్‌లో జరిగింది, మరియు మాజీ కెప్టెన్ మొహమ్మద్ నబీ వంటి అనేక మంది స్టార్ ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్ళు, అజ్మతుల్లా ఒమర్జాయ్, నజీబుల్లా జద్రాన్, రహమత్ షా మరియు ముజీబ్ ఉర్ రెహ్మాన్‌లతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జనవరి 2026లో జరిగే %20×% సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ వెస్టిండీస్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉంది. 2026 %%20 ప్రపంచ కప్ కోసం రెండు జట్లు



మూడు మ్యాచ్‌లలో తలపడతాయి. ఈ సిరీస్ జనవరి 19న ప్రారంభమవుతుంది, ఫిబ్రవరిలో జరగనున్న మరియు భారతదేశం మరియు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న 20 ప్రపంచ కప్‌కు కొన్ని రోజుల ముందు.

# 2026 ప్రపంచ కప్ అర్హత దశ చివరికి



స్పెయిన్ మరియు లామిన్ యమల్, ఫ్రాన్స్ మరియు కైలియన్ మ్బాప్పేతో పాటు పోర్చుగల్ మరియు క్రిస్టియానో రొనాల్డో 2026 ప్రపంచ కప్లో తమ స్థానాలను నిర్ధారించుకోవడానికి దగ్గరగా ఉన్నారు. ఎర్లింగ్ హాలండ్ ఇప్పటివరకు చేసిన 12 గోల్స్ నార్వే అతను పుట్టకముందే జట్టు యొక్క మొదటి ప్రపంచ కప్ అర్హతను ముగించడానికి మరింత దగ్గరగా ఉన్నాయి మరియు గత రెండు ఎడిషన్లలో నాలుగుసార్లు ఛాంపియన్గా ఉన్న ఈ ఆటగాడు ఆశ్చర్యకరంగా నిష్క్రమించిన ప్లేఆఫ్ల వైపు ఇటలీని ఓడించాడు. జర్మనీ కూడా యూరోపియన్ గ్రూప్ విజేతగా నేరుగా ముందుకు సాగకపోయే ప్రమాదం ఉంది. లీప్జిగ్లో స్లోవేకియాతో సోమవారం జర్మన్లు ఘర్షణకు దిగే అవకాశం ఉంది. యూరప్లో ప్రపంచ కప్ అర్హత గురువారం తిరిగి ప్రారంభమవుతుంది మరియు ఆరు రోజుల తర్వాత, యునైటెడ్ స్టేట్స్, కెనడా మరియు మెక్సికో కలిసి నిర్వహించే మొదటి 48 జట్ల ఫైనల్స్ టోర్నమెంట్లో ఇంగ్లాండ్తో పాటు మరో 11 గ్రూప్-విజేత జట్లు చేరుకుంటాయి.విస్తరించిన ప్రపంచ కప్లో యూరప్ 16 స్థానాలను కలిగి ఉంది - 2022లో ఖతార్లో జరిగే చివరి 32 జట్ల ప్రపంచ కప్లో 13 ఉన్నాయి - మరియు చివరి నాలుగు ఎంట్రీలు మార్చిలో ప్లేఆఫ్ బ్రాకెట్ల ద్వారా నిర్ణయించబడతాయి.క్రొయేషియా, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్ మరియు బెల్జియం జట్లు ప్రపంచ కప్కు తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాయి.డెన్మార్క్ మరియు ఆస్ట్రియా తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచేందుకు అనుకూలమైన చివరి వారంలోకి అడుగుపెడుతున్నాయి, అయితే వరుసగా స్కాట్లాండ్ మరియు బోస్నియా-హెర్జెగోవినాతో జరిగిన చివరి ఆటలలో వాటిని అధిగమించవచ్చు.స్పెయిన్ నాలుగు విజయాలు, 15 గోల్స్ సాధించి, ఏదీ గోల్స్ చేయని ఖచ్చితమైన రికార్డును కలిగి ఉంది, శనివారం జార్జియాలో మరియు మూడు రోజుల తర్వాత టర్కీకి ఆతిథ్యం ఇస్తున్న రెండు క్లిష్టమైన ఆటలు ఇంకా ఉన్నాయి. 2023 సెప్టెంబర్లో 16 సంవత్సరాల రెండు నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న స్పెయిన్లో అతి పిన్న వయస్కుడిగా యమల్ అంతర్జాతీయ కెరీర్ టిబిలిసిలో ప్రారంభమైంది. ఆ తర్వాత, యూరో 2024 అర్హత పోటీలో జార్జియాపై 7-1 తేడాతో విజయం సాధించిన మ్యాచ్లో అతను ప్రత్యామ్నాయంగా గోల్ చేశాడు.స్పెయిన్ తరఫున యమల్ ఆడిన 23 ఆటల్లో మూడు జార్జియాతో జరిగాయి, వాటిలో అతను యూరో 2024లో చివరి ఛాంపియన్గా నిలిచిన 4-1 రౌండ్-ఆఫ్-16 విజయంలో గోల్ చేయడం కూడా ఉంది.యూరో 2024 క్వార్టర్ ఫైనలిస్ట్ అయిన టర్కీ, ముందుగా బల్గేరియాను ఓడించి, వచ్చే వారం మంగళవారం సెవిల్లెలో జరిగే చివరి ఆటలో తలపడే ముందు స్పెయిన్పై కొంత ఒత్తిడి తీసుకురావచ్చు.గోల్ తేడా మొదటి టైబ్రేకర్ కావడంతో, టర్కీ జార్జియాలో స్పెయిన్ పాయింట్లు కోల్పోవాలి లేదా సెవిల్లెలో పెద్ద విజయం సాధించాలి. సెప్టెంబర్లో టర్కీలో స్పెయిన్ 6-0 తేడాతో గెలిచిన తర్వాత అది అసంభవం.2018లో ప్రపంచ కప్ ఛాంపియన్గా నిలిచి, నాలుగు సంవత్సరాల తర్వాత అర్జెంటీనాపై ఫైనలిస్ట్ను ఓడించిన ఫ్రాన్స్, పార్క్ డెస్ ప్రిన్సెస్లో గురువారం ఉక్రెయిన్ను ఓడించి ఒక రౌండ్ మిగిలి ఉండగానే ముందుకు సాగుతుంది.పారిస్లో, బటాక్లాన్ కచేరీ వేదికలో మరియు ఫ్రాన్స్ జర్మనీతో ఆడుతున్న స్టేడ్ డి ఫ్రాన్స్లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడుల నుండి ఈ ఆటకు 10 సంవత్సరాలు. వార్షికోత్సవాన్ని గురువారం గౌరవించనున్నారు.ఆదివారం అజర్బైజాన్తో ముగిసిన నాలుగు జట్ల గ్రూప్లో ఫ్రాన్స్ అగ్రస్థానంలో నిలిచేందుకు రెండు డ్రాలు సరిపోతాయి.గురువారం ఐర్లాండ్లో జరిగిన మ్యాచ్లు మరియు ఆదివారం చివరి స్థానంలో ఉన్న అర్మేనియాకు ఆతిథ్యం ఇచ్చిన మ్యాచ్ల నుండి పోర్చుగల్కు కేవలం రెండు పాయింట్లు మాత్రమే అవసరం.అది ఫిబ్రవరిలో 41 ఏళ్లు నిండుతున్న రొనాల్డోను తన ఆరవ ప్రపంచ కప్కు పంపుతుంది. 1982-98లో పశ్చిమ జర్మనీ తరపున మూడు మ్యాచ్లు మరియు తిరిగి ఐక్యమైన జర్మనీతో రెండు మ్యాచ్లు ఆడిన లోథర్ మాథ్యూస్తో టైను బద్దలు కొట్టడానికి రొనాల్డో మరియు లియోనెల్ మెస్సీ తమ రికార్డు ఆరవ టోర్నమెంట్లకు వెళుతున్నారు.నార్వే చివరిసారిగా 1998లో పురుషుల ప్రపంచ కప్లో ఆడింది మరియు రెండు సంవత్సరాల తర్వాత హాలండ్ పుట్టింది.గ్రూప్ %×% ద్వారా హాలండ్ నార్వే యొక్క యూరోపియన్-బెస్ట్ 29లో 12 స్కోర్ చేసింది, దీనిని గురువారం ఓస్లోలో ఎస్టోనియాను ఓడించడం ద్వారా సమర్థవంతంగా గెలవాలి.ఆదివారం శాన్ సిరోలో జరిగే రిటర్న్ గేమ్ ఆడే ముందు నార్వే గోల్ తేడా ఇప్పటికే ఇటలీ కంటే 16 పాయింట్లు ఎక్కువగా ఉంది - జూన్లో 3-0తో ఓడించింది. ఇటలీ మొదట మోల్డోవాతో తలపడుతుంది.సెప్టెంబర్లో స్లోవేకియాతో 2-0 తేడాతో ప్రారంభమైన జర్మనీ తన గ్రూప్లో తిరిగి అగ్రస్థానంలో ఉంది. గత నెలలో ఉత్తర ఐర్లాండ్ చేతిలో ఓడిపోయిన స్లోవేకియా జట్టు పాయింట్లతో జర్మనీతో సమంగా ఉంది, ఇది శుక్రవారం లక్సెంబర్గ్లో జరిగిన మ్యాచ్లో తన గోల్ తేడాను మరింత పెంచుతుంది.డిసెంబర్ 5న వాషింగ్టన్, డి.సి.లో జరిగే టోర్నమెంట్ డ్రాలో ఫిఫా టాప్ 10 ర్యాంకింగ్స్లో కొనసాగడానికి మరియు టాప్-సీడ్ హోదాను పొందాలంటే జర్మనీ తన రెండు ఆటలను గెలవాలని కోరుకుంటుంది.శుక్రవారం పోలాండ్లో జరిగే మ్యాచ్ డ్రాతో నెదర్లాండ్స్ దాదాపు అర్హత సాధిస్తుంది మరియు శనివారం జెనీవాలో స్వీడన్ను ఓడించి స్విట్జర్లాండ్ తన స్థానాన్ని దాదాపుగా నిర్ధారించుకోవచ్చు.ఇంగ్లీష్ ఆటగాడు గ్రాహం పాటర్లో కొత్త కోచ్ ఉన్న స్వీడన్, గత సంవత్సరం నేషన్స్ లీగ్ గ్రూప్ను గెలుచుకున్న తర్వాత 16 జట్ల ప్లేఆఫ్లకు హామీ ఇస్తుంది.ప్లేఆఫ్ జట్లు 12 క్వాలిఫైయింగ్ గ్రూప్ రన్నరప్లతో పాటు ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ గ్రూపులలో మూడవ లేదా అంతకంటే దారుణంగా నిలిచిన నాలుగు ఉత్తమ ర్యాంక్ పొందిన నేషన్స్ లీగ్ గ్రూప్ విజేతలుగా ఉంటాయి.మార్చి 26-31 వరకు సింగిల్-గేమ్ సెమీఫైనల్స్ మరియు ఫైనల్స్ ఆడటానికి నాలుగు జట్లు నాలుగు బ్రాకెట్లలో డ్రా చేయబడతాయి. ఫిఫా మంగళవారం జరిగే మ్యాచ్ల తర్వాత ప్లేఆఫ్ల లైనప్ నిర్ధారించబడుతుంది. నవంబర్ 20న జ్యూరిచ్లోని ప్రధాన కార్యాలయంలో జరిగే డ్రా కోసం మరుసటి రోజు ఉదయం ఫిఫా నవీకరించబడిన ర్యాంకింగ్లు జట్లను నిర్ణయిస్తాయి.



# భారత్‌కు రెండు రజత పతకాలు



ఏకాగ్రత కోల్పోకుండా లక్ష్యంపైనే గురి పెడుతూ... ప్రపంచ రైఫిల్, పిస్టల్ షూటింగ్ చాంపియన్షిప్లో భారత షూటర్లు తమ పతకాల వేట కొనసాగిస్తున్నారు. పోటీల నాలుగో రోజు భారత్ ఖాతాలో రెండు రజత పతకాలు చేరాయి. పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్లో మధ్యప్రదేశ్కు చెందిన 24 ఏళ్ల ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ రజతం నెగ్గగా... 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీమ్ ఈవెంట్లో ఇషా సింగ్-సామ్రాట్ రాణా జోడీ రజతం సొంతం చేసుకుంది. 62 జోడీలు పోటీపడ్డ ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీమ్ క్వాలిఫయింగ్లో ఇషా సింగ్ (తెలంగాణ)-సామ్రాట్ రాణా (హరియాణా) ద్వయం 586 పాయింట్లు... కియాన్జున్ యావో-హు కాయ్ (చైనా) జంట 583 పాయింట్లు స్కోరు చేసి టాప్-2లో నిలిచి ఫైనల్లోకి చేరుకున్నాయి. ఫైనల్లో ఇషా-సామ్రాట్ జోడీ 10-16 స్కోరుతో కియాన్ జున్-హు కాయ్ ద్వయం చేతిలో ఓడిపోయి రజత పతకంతో సంతృప్తి పడింది. ఈ మెగా ఈవెంట్లో సామ్రాట్కిది మూడో పతకం కావడం విశేషం. సోమవారం సామ్రాట్ టీమ్, వ్యక్తిగత విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించాడు.

**చివరి షాట్లో తడబడి :** గతేడాది పారిస్ ఒలింపిక్స్లో నిరాశపరిచిన ఐశ్వర్య ప్రతాప్ ప్రపంచ చాంపియన్షిప్లో మాత్రం మెరిశాడు. 66 మంది పోటీపడ్డ క్వాలిఫయింగ్లో ప్రతాప్ 600 పాయింట్లకుగాను 597 పాయింట్లు సాధించి ప్రపంచ రికార్డును సమం చేశాడు. అగ్రస్థానంలో నిలిచి ఫైనల్కు అర్హత పొందాడు. భారత్కే చెందిన మరో షూటర్ నీరజ్ కుమార్ 592 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి ఫైనల్ బెర్త్ దక్కించుకున్నాడు.ఫైనల్లో ప్రతాప్ 466.9 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని గెల్చుకున్నాడు. చివరి షాట్ వరకు ఐశ్వర్య ప్రతాప్ 457.1 పాయింట్లతో తొలి స్థానంలో, లియు యుకున్ (చైనా) 457 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు. ఆఖరి షాట్లో ప్రతాప్ 9.8 పాయింట్లు సాధించగా ... లియు యుకున్ 10.1 పాయింట్లు స్కోరు చేసి ఓవరాల్గా 467.1 స్కోరుతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. నీరజ్ కుమార్ 432.6 పాయింట్లతో ఐదో స్థానంలో నిలువగా... రొమైన్ (ఫ్రాన్స్‌బీ 454.8 పాయింట్లు) కాంస్యాన్ని సాధించాడు. నాలుగో రోజు పోటీలు ముగిశాక భారత్ 3 స్వర్ణాలు, 5 రజతాలు, 3 కాంస్యాలతో కలిపి 11 పతకాలతో రెండో స్థానంలో ఉంది. చైనా 15 స్వర్ణాలు, 4 రజతాలు, 2 కాంస్యాలతో కలిపి 15 పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# ఆర్సీబీకి పూణేలో కొత్త హోం గ్రౌండ్?



2025, జూన్ 3.. ఆర్సీబీ అభిమానుల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఆ రోజు ఆర్సీబీ తమ తొలి ఐపీఎల్ టైటిల్ను కైవసం చేసుకుంది. అయితే ఆర్సీబీ ఆటగాళ్లకు, ముఖ్యంగా అభిమానులకు ఆ ఆనందం ఎంతో సేపు మిగల్లేదు. మరుసటి రోజు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరెందరో గాయపడ్డారు. అభిమానుల ఉత్సాహం, అధికారుల నిర్లక్ష్యం కలిసినప్పుడు ఎంతటి విషాదం చోటు చేసుకుంటుందో ఈ ఘటన రుజువు చేసింది.

**సురక్షితం కాదు :** ఈ ఘోర విషాదంపై కర్ణాటక ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. రిటైర్డ్ జడ్జి జాన్ మైఖేల్ డికున్హా నేతృత్వంలో ఓ కమిషన్ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ చిన్నస్వామి స్టేడియం మ్యాచ్ల నిర్వహణకు సురక్షితం కాదని తేల్చింది. ఈ స్టేడియం భారీ జనసమూహాలు గుమి కూడటానికి అనర్హంగా ప్రకటించింది. కమిషన్ నిర్ణయం వల్ల ఆర్సీబీ 2026 ఐపీఎల్ సీజన్లో తమ హోం మ్యాచ్లను చిన్నస్వామి స్టేడియంలో ఆడే అవకాశం కోల్పోయింది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ సమాచారం తెలిసింది. వచ్చే ఐపీఎల్ సీజన్ కోసం ఆర్సీబీ తమ తాత్కాలిక హోం గ్రౌండ్గా పూణేలోని గహుంజే స్టేడియాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.ఓ ప్రముఖ దినపత్రిక కథనం ప్రకారం.. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ పుణేలోని గహుంజే స్టేడియాన్ని ఆర్సీబీకి తాత్కాలిక హోం గ్రౌండ్గా ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఈ అంశంపై చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. కొన్ని సాంకేతిక అంశాలు పరిష్కారమైతే, ఆర్సీబీకి పుణే వేదికగా మారే అవకాశం ఉంది.

ఆర్సీబీ అభిమానులకు చేదు వార్త : ఈ వార్త ఆర్సీబీ అభిమానులకు తీరని శోకాన్ని కలిగిస్తుంది. 17 ఏళ్ల తర్వాత తొలి టైటిల్ సాధిస్తే.. ఆ సంతోషాన్ని హోం గ్రౌండ్లో ఆస్వాదించలేమా అని వారు వాపోతున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో తాము హోం గ్రౌండ్లో మ్యాచ్లు ఆడలేమని తెలిసి తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అన్నీ కుదిరి హోం గ్రౌండ్ పూణేకి మారితే ఆర్సీబీకి సొంత అభిమానులు దూరమయ్యే ప్రమాదం ఉంది. కొత్త వాతావరణంలో ఆర్సీబీ ఫ్యాన్స్ పూర్తి స్థాయిలో ఇమడటానికి చాలా సమయం పడుతుంది. ఈ విషయంపై బీసీసీఐ నుంచి కాని ఐపీఎల్ నుంచి కాని ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఉత్కంఠభరితంగా ఎస్‌యు టిపిజిఎల్ క్వార్టర్ ఫైనల్స్



హైదరాబాద్, నవంబర్ 12, 2025: హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ లో జరిగిన ఎస్ యు టిపిజిఎల్ 2025 క్వార్టర్ ఫైనల్స్ నైపుణ్యం, వ్యూహం మరియు దృఢ సంకల్పం యొక్క విద్యుత్ ప్రదర్శనతో పచ్చదనాన్ని వెలిగించాయి. ఆటగాళ్ళు షాట్-ఫర్-షాట్ పోరాడుతుండగా వాతావరణం శక్తితో నిండిపోయింది, ప్రేక్షకులను స్వచ్ఛమైన ఉత్కంఠ మరియు క్రీడా ప్రతిభ యొక్క క్షణాల్లో ఆకట్టుకుంది. శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, ఖచ్చితత్వం మరియు జట్టుకృషిని మిళితం చేసి తదుపరి రౌండ్లోకి ప్రవేశించింది. ఛాంపియన్షిప్ కోసం రేసులో వారితో పాటు గన్నర్స్, వ్యాలీ వారియర్స్ మరియు మీనాక్షి మావెరిక్స్ ఉన్నారు - ఒత్తిడిలో స్థిరత్వం మరియు ప్రశాంతత క్వార్టర్ ఫైనల్ దశను నిర్వచించిన నాలుగు పవర్హౌస్ జట్లు.ఎస్ యు టిపిజిఎల్ హెచ్జిఏ కోసం చారిత్రాత్మక మలుపులో, మూడు జట్లు టై స్కోరుతో ముందుకు సాగాయి, ఇది కోర్సును ఉద్రిక్తత మరియు ఉత్సాహం యొక్క జ్యోతిగా మార్చిన అరుదైన ఫీట్.

suryachitramagazine@gmail.com

సూర్య
హైదరాబాద్
గురువారం
13 నవంబర్ 2025

10

# సూర్య సినిమా

## సంతాన లేమి అనే సమస్యను ఎంటర్ టైనింగ్ గా, ఎమోషన్‌గా చెప్పడం క్లిష్టమైన పని

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాలో జాక్ రెడ్డి అనే వైవిధ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు డైరెక్టర్, యాక్టర్ తరుణ్ భాస్కర్. ఫ్యునెరల్ సర్వీసెస్ నడిపే జాక్ రెడ్డికి కుల పట్టింపు ఎక్కువే. ఆయన ఈ పాత్రలో ఎంటర్ టైన్ చేయబోతున్నారు. రీసెంట్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ ప్రివ్యూ చూసిన తరుణ్ భాస్కర్..సినిమా చాలా బాగుందంటూ ప్రశంసించారు. సొసైటీలో ప్రస్తుతం ఉన్న ఇన్ ఫెర్టిలిటీ ఎలిమెంట్ తో ఫన్, ఎమోషన్ కలిపి ఇలాంటి సినిమా చేయడం చాలా కష్టమని, "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీమ్ ఆ విషయంలో సక్సెస్ అయ్యారని తరుణ్ భాస్కర్ అన్నారు.




తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ – "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాలో నటిస్తున్నప్పుడు నాకు కొన్ని సందేహాలు ఉండేవి. కానీ మూవీ చూశాక నా అనుమానాలు అన్నీ ఎగిరిపోయాయి. ఇదొక డీసెంట్ మూవీ. సరదాగా అలా మూవీ అంతా వెళ్లిపోయింది. మనం బాలీవుడ్ లో ఆయుశ్మాన్ ఖురానా మూవీస్ చూస్తుంటాం. అలాంటి ఫీల్ కలిగింది. సొసైటీలో ఇప్పుడున్న సంతాన లేమి అనే సమస్యను ఎంటర్ టైనింగ్ గా, ఎమోషన్ గా చెప్పడం క్లిష్టమైన పని. "సంతాన ప్రాప్తిరస్తు" టీమ్ ఆ విషయంలో సక్సెస్ అయ్యారు. ఇంట్లో చేసిన మంచి తెలుగు మీల్స్ తిన్నప్పుడు ఎలాంటి తృప్తి ఉంటుందో, అలాంటి ఫీల్ ఈ సినిమా చూస్తున్నప్పుడు కలిగింది. సినిమా ఎక్కడా హెవీగా అనిపించలేదు, ఓవర్ డ్రామా లేదు, సరదాగా చూస్తూ వెళ్లాను. నేను చేసిన జాక్ రెడ్డి క్యారెక్టర్ లాంటి వాళ్లు బయట కనిపిస్తుంటారు. పైకి టఫ్‌గా కనిపిస్తున్నారుగానీ వాళ్ల లోపల సాఫ్ట్ నెస్ ఉంటుంది. ఈ క్యారెక్టర్‌కు స్పిన్నాఫ్ కూడా చేసుకోవచ్చు. డైరెక్టర్ సంజీవ్ రెడ్డి చాలా క్లారిటీతో ఈ సినిమాను రూపొందించాడు. చైతన్య క్యారెక్టర్‌లో విక్రాంత్ పర్ఫెక్ట్‌గా కుదిరాడు. కాస్టింగ్ అందరి నుంచి మంచి పర్ ఫార్మెన్స్ చూస్తారు. అలాగే టీమ్ అంతా హానెస్ట్‌గా చేసిన వర్క్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. ఈ నెల 14న "సంతాన ప్రాప్తిరస్తు" తప్పకుండా చూడండి అన్నారు.

## రెబల్ స్టార్ డమ్ 'రాజాసాబ్'



**భారతీయ సినిమా కీర్తిని కొత్త శిఖరాలకు చేరుస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ నట ప్రస్థానం నేటికి 23 ఏళ్లకు చేరుకుంది. ఈశ్వర్ సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్ ఫుల్‌గా కొనసాగుతోంది. ఈశ్వర్ తర్వాత వరుసగా 'రాఘవేంద్ర', 'వర్షం', 'అడవిరాముడు', 'చక్రం', 'ఛత్రపతి', 'పౌర్ణమి', 'యోగి', 'మున్నా' 'బుజ్జిగాడు' 'బిల్లా', 'ఏక్‌నిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'రెబల్', 'మిర్చి' వరకు ప్రభాస్ జర్నీ ఒక ఫేజ్ అయితే బాహుబలితో ఆయన పాన్ ఇండియా జర్నీ బిగిన్ అయ్యింది. బాహుబలి రెండు చిత్రాల తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకుంటున్నాడు. ప్రభాస్ రెండు సార్లు (బాహుబలి2, కల్కి 2898 ఎడి) వెయ్యి కోట్ల రూపాయల గ్రాస్ సినిమాలను ఖాతాలో వేసుకోవడం ఒక రేర్ రికార్డ్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియ న్లకుపైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా ప్రభాస్ నిలిచారు.**

ప్రభాస్ తొలి సినిమా "ఈశ్వర్" 2022, నవంబర్ 11న ప్రేక్షకుల ముందుకొచ్చింది. రెబల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు స్పెషల్ డేగా గుర్తుంచుకుంటారు. రెబల్ స్టార్ నట ప్రస్థానం 23 ఏళ్లకు చేరుకున్న సందర్భాన్ని సెలబ్రేట్ చేస్తూ ఆయన కొత్త సినిమా "రాజా సాబ్" నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో అల్ట్రా స్టైలిష్ లుక్ లో సరికొత్త మేకోవర్ లో ప్రభాస్ ఆకట్టుకుంటున్నారు. ప్రభాస్ కెరీర్‌లో మరో ప్రెస్టీజియస్ మూవీగా తెరకెక్కుతున్న "రాజా సాబ్" సినిమా వచ్చే సంక్రాంతి పండుగకు జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

మరోవైపు రెబల్ స్టార్ ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు లైనప్ చేసుకున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టీ సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఫౌజీ ప్రభాస్ చేస్తున్న హ్యూజ్ ప్రాజెక్ట్స్. వీటితో పాటు వైజయంతీ మూవీస్ నిర్మాణంలో దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందించనున్న కల్కి 2 కూడా ప్రభాస్ లైనప్ లో ఉంది. ప్రభాస్ చేస్తున్న ఈ సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సరికొత్త సంచలనాలు సృష్టించబోతున్నాయి.

## 21న 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్'

వరల్డ్ వైడ్‌గా సిల్వర్ స్క్రీన్ పై సెన్సేషనల్ క్రియేట్ చేసి, 2024 ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయిన 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్' (he Face of the Faceless) మూవీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ట్రై లైట్ క్రియేషన్స్ నిర్మించిన ఈ మూవీని దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ మద్దతుతో ఈ మూవీ నవంబర్ 21న తెలుగు వెర్షన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలింఛాంబర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఒకప్పటి హీరో రాజా మాట్లాడుతూ.. ఒకప్పుడు నటుడుగా ఈ ఫిలిమ్ ఛాంబర్ కు వచ్చాను. ఇప్పుడు ఒక పాస్టర్‌గా వచ్చాను. క్షమాపణ అనేది అందరి వల్ల అయ్యేది కాదు. క్షమాపణ అనేది గొప్పది. రాణి మారియా త్యాగం గురించి సినిమా ఉంటుంది. ఈ సినిమాను ప్రతీ ఒక్కరూ ప్రమోట్ చేయాలి. 123 అవార్డులు పొందిన సినిమా ఇది. ఆస్కార్‌కు కూడా ఎంట్రీ వచ్చిన సినిమా. నవంబర్ 21న విడుదలయ్యే ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరుకుంటున్నాను." అని అన్నారు. దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ సీఈఓ డాక్టర్ ఐ. లూర్ధూ రాజ్ మాట్లాడుతూ.. "క్షమాపణ అనేది గొప్పది. ఒకరిని క్షమిస్తేనే శాంతి ఉంటుంది. చాగంటి ప్రొడక్షన్స్ సపోర్ట్ చేస్తుంది. ప్రపంచాన్ని కదిలించిన ఈ సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుంది. అందరు ఆదరించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.



## సీత ప్రయాణం కృష్ణతో



ఖుషి టాకీస్ పై నిర్మించిన సీత ప్రయాణం కృష్ణతో నవంబర్ 14 న గ్రాండ్‌గా రిలీజ్ అవబోతుంది. ఈ సినిమాలో రోజా భారతి, దినేష్, సుమంత్, అనుపమ నటించారు. ఈ చిత్రానికి దర్శకుడిగా దేవేందర్. ఈస్ట్ వెస్ట్ ఎంటర్టైన్మెంట్స్ ప్రెజెంటర్‌గా డా. రాజీవ్, డా. రోజా భారతి ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. శరవణ వాసుదేవన్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం ప్రెస్ మీట్ గ్రాండ్‌గా హైదరాబాద్‌లో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో.. డైరెక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. సీత ప్రయాణం కృష్ణ సినిమాలో పని చేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి టెక్నీషియన్‌కి థాంక్ యూ. మా సినిమాని అన్ని తానై మోసిన రోజా భారతిగారికి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. నవంబర్ 14 న రిలీజ్ అవుతున్న మా సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటునాను.

## 'పిఠాపురంలో' 'అలా మొదలైంది'

'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పిఠాపురంలో'. దీనికి ఉపశీర్షిక 'అలా మొదలైంది'. డా. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్,మణిచందన, సన్నీ అఖిల్, విరాట్, సాయిప్రణీత్ , శ్రీలు, ప్రత్యూష తదితరులు ఈ చిత్ర ప్రధాన తారాగణం. మహేష్‌చంద్ర సినిమా టీమ్ పతాకంపై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్‌ఎం మురళి (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ "ఈ సినిమా కాన్సెప్ట్ గురించి దర్శకులు చెప్పారు. మంచి సందేశాత్మక చిత్రంగా అనిపిస్తోంది. యువతరం కుటుంబ సమేతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఎలా ఎదగాలనే సందేశం ఈ సినిమాలో ఉంది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలి" అని చెప్పారు. డా. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఇవాళ సమాజంలో ఏం జరుగుతుందనే పాయింట్‌ని దర్శకుడు మహేష్‌చంద్ర అద్భుతంగా డీల్ చేశాడు. స్టోరీ నచ్చి నేను కూడా ఇష్టంగా ఈ సినిమా చేశాను. 'ఆ నలుగురు', 'మీ శ్రేయోభిలాషి', 'ఓనమాలు' తరహాలోనే సందేశాన్ని అందిస్తూనే యువతరాన్ని ఆకట్టుకునే అంశాలున్న సినిమా ఇది" అని తెలిపారు. నటుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ "ఇది మూడు కుటుంబాల కథ. ఈ ఇంటర్‌నెట్ యుగంలో తల్లిదండ్రులంటే గౌరవం కనబరచని యువతకు కను విప్పు కలిగించే చిత్రం ఇది" అని పేర్కొన్నారు.




## సమ్మర్ ఫైట్ మధ్య ఆ ఇద్దరు స్టార్స్

**సంక్రాంతి, దసరా, దీపావళి, క్రిస్మస్ తో పాటు సినిమాలకు సమ్మర్ కూడా ఒక మంచి అడ్వాంటేజ్ అవుతుంది. సమ్మర్ లో సినిమా వచ్చింది అంటే కచ్చితంగా స్కూల్స్, కాలేజెస్ హాలీడేస్ కాబట్టి కచ్చితంగా ఎంగేజ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. ఐతే నెక్స్ట్ సమ్మర్ స్టార్ సినిమాలతో పాటు యువ హీరోల సినిమాలు కూడా పోటీలో దిగుతున్నాయి. అవి కూడా ఒకటి రెండు కాదు ఏకంగా 11 సినిమాలు సమ్మర్ రేసులో రిలీజ్ కు పోటీ పడుతున్నాయి. మార్చి 27న చరణ్ పెద్ది.. మార్చి ఎండింగ్ లో ఆల్రెడీ చరణ్ పెద్ది వస్తుంది. మార్చి 27న ఈ సినిమా రిలీజ్ ప్లాన్ చేశారు. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రమోషనల్ కంటెంట్ కూడా అదిరిపోతుంది.**






ఐతే దానికన్నా ముందు కె.జి.ఎఫ్ యష్ హీరోగా టాక్సిక్ సినిమా వస్తుంది. ఆ సినిమా ప్రమోషన్స్ ఇంకా మొదలు పెట్టలేదు. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్ లో నేషనల్ వైడ్ గా మరోసారి తన సత్తా చాటాలని చూస్తున్నాడు యష్. ఇక ఈ రెండు సినిమా లతో పాటు నాగ చైతన్య కార్తీక్ వర్మ సినిమా కూడా సమ్మర్ రేసులో రిలీజ్‌కు రెడీ అవు తుంది. విరూపాక్ష తర్వాత కార్తీ దండు చేస్తున్న ఈ సినిమా కూడా థ్రిల్లర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్ అవుతుందని అంటు న్నారు. ఈ సినిమాతో పాటు సాయి ధరం తేజ్ సంబరాల యేటిగట్టు కూడా సమ్మర్ రిలీజ్ కు ఫిక్స్ అయ్యింది. అసలైతే ఈ ఇయర్ సెప్టెంబర్‌లోనే రిలీజ్ అవ్వాల్సిన ఎస్.వై.జి సినిమా నెక్స్ట్ సమ్మర్ షిఫ్ట్ అయ్యింది. కొరియన్ కనకరాజుగా వరుణ్ తేజ్.. ఇక 2026 వేసవి టార్గెట్ తో వస్తున్నాడు వరుణ్ తేజ్. మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో కొరియన్ కనకరాజుగా వరుణ్ తేజ్ రాబోతున్నాడు. ఈ సినిమా కొరియన్, తెలుగు భాషల్లో రిలీజ్ ఉంటుందని టాక్.



ఈ మూవీని కూడా సమ్మర్ లోనే రిలీజ్ డేట్ ఉండేలా చూస్తున్నారు. వీరితో పాటు శర్వానంద్ భోగి కూడా సమ్మర్ కే రిలీజ్ అంటున్నారు. సంపత్ నంది డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా పీరియాడికల్ మాస్ మూవీగా రాబోతుంది. ఇక అడివి శేష్ డెకాయిట్ సినిమా మార్చి 19న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా టాక్సిక్ రిలీజ్ రోజే వస్తుంది. ఐతే ప్రాజెక్ట్ విషయంలో అడివి శేష్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఇక నిఖిల్ స్వయంభు సినిమా కూడా నెక్స్ట్ సమ్మర్ లోనే రిలీజ్ అంటున్నారు. ఈ సినిమా గురించి ఎలాంటి అప్డేట్స్ బయటకు రావట్లేదు కానీ సైలెంట్ గా షూటింగ్ చేస్తున్నారని తెలుస్తుంది. సూపర్ ఎంటర్‌టైనర్ గా విశ్వక్ సేన్ ఫంకీ.. నెక్స్ట్ సమ్మర్ కి సూపర్ ఎంటర్టైనర్ గా రాబోతుంది విశ్వక్ సేన్ ఫంకీ. అనుదీప్ కెవి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ హీరోయిన్ గా చేసింది. ఫంకీ టీజర్ తోనే తన మార్క్ చూపించాడు అందీప్. ఐతే ఈ సినిమా ఏప్రిల్ 14 లో రిలీజ్ లాక్ చేశారు. నెక్స్ట్ సమ్మర్ కి అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వస్తుందని ఆక్. ఐతే ఆ సినిమా రిలీజ్ డేట్ ఇంకా అనౌన్స్ చేయ లేదు. దాదాపు సమ్మర్ కే రిలీజ్ ఉండొచ్చని చెప్పుకుంటున్నారు. ఇక సమ్మర్ లోనే తన నెక్స్ట్ రిలీజ్ ను ప్లాన్ చేస్తున్నాడు బెల్లంకొండ శ్రీనివాస్. కిష్కింధపురి సిని మాతో సక్సెస్ అందుకున్న బెల్లం కొండ శ్రీనివాస్ నెక్స్ట్ జైంధవతో రాబో తున్నాడు. ఈ సినిమా సమ్మర్ కే రిలీజ్ టార్గెట్ అని తెలుస్తుంది. ఇక కె ర్యాంప్ తర్వాత కిరణ్ అబ్బవరం మళ్లీ 2026 సమ్మర్ కి తను చేస్తున్న చెన్నై లవ్ స్టోరీ రిలీజ్ ప్లానింగ్ చేస్తున్నాడు. ఆల్రెడీ చెన్నై లవ్ స్టోరీ టీజర్ రిలీజై ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇక ఆనంద్ దేవరకొండ ఆదిత్య హాసన్‌తో కలిసి చేస్తున్న సినిమా కూడా సమ్మర్‌లోనే రిలీజ్ అని చెబుతున్నారు. బేబీతో హిట్ కొట్టిన ఆనంద్ ఈసారి ఒక సూపర్ ఎంటర్ టైనర్ సినిమాతో రాబోతు న్నాడని తెలుస్తుంది. సో ఇలా ఒక సినిమా కాదు ఏకంగా 11 యువ హీరోల సినిమాలు సమ్మర్ రిలీజ్ కు పోటీ పడుతున్నాయి. ఐతే వీటిలో ఏ సినిమా మళ్లీ వాయిదా పడుతుంది. ఏది సమ్మర్ లో రిలీజ్ కు ఫిక్స్ అవుతుంది అన్నది మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది.

## "ఆయుధం" టీమ్‌కు థ్యాంక్స్ చెప్పిన ప్రొడ్యూసర్స్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన దీపావళి బ్లాక్ బస్టర్ మూవీ "కె–ర్యాంప్"లో రాజశేఖర్ హీరోగా నటించిన ఆయుధం సిని మాలోని ఇదేటమ్మా మాయా మాయా మైకం కమ్మిందా పాటను ఉపయోగించారు. హీరో ఇంట్రడక్షన్ సమ యంలో ఉపయోగించిన ఈ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎంతోమంది ఈ పాట బిట్‌కు రీల్స్, షార్ట్స్ చేశారు. ఇలా 'K–ర్యాంప్' సక్సెస్‌లో ఈ పాట కూడా ఒక భాగమైంది. ఈ నేప థ్యంలో ఆయుధం సినిమా హీరో రాజశేఖర్, నిర్మాతలు వజ్జా శ్రీనివాసరావు, ఎన్. అంజన్‌బాబు, దర్శకుడు ఎన్ శంకర్, సంగీత దర్శ కుడు వందేమా తరం శ్రీనివాస్‌లకు థ్యాంక్స్ చెప్పారు "K–ర్యాంప్" నిర్మాతలు రాజేశ్ దండ, శివ బొమ్మకు నిర్మాతలు రాజేశ్ దండ, శివ బొమ్మకు మాట్లాడుతూ – ఈ దీపావళికి మా "K–ర్యాంప్" సినిమాకు బ్లాక్ బస్టర్ విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మా సినిమాలో డాక్టర్ రాజశేఖర్ హీరోగా నటించిన ఆయుధం సినిమాలోని ఇదేటమ్మా మాయా మాయా పాటను పిక్ చేసుకున్నాం. ఇంతమంచి బ్లాక్ బస్టర్ సాంగ్ అందించారు వందేమాతరం శ్రీనివాస్. నిర్మాతలు వజ్జా శ్రీనివాసరావు, ఎన్.అంజన్‌బాబుకి, ఇలాంటి బ్లాక్ బస్టర్ సాంగ్ అప్పట్లోనే సెలెక్ట్ చేసుకున్న మా డైరెక్టర్ ఎన్ శంకర్‌కి థ్యాంక్స్. ఈ పాట మా సినిమాలో కూడా బాగా వైరల్ అయ్యి, ఎన్నో రీల్స్ వచ్చి మాకు ప్రమోషన్ పరంగా హెల్ప్ అయ్యింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044